GENERAL STUDIES

INTERNATIONAL RELATIONS
T/M

UPSC CSE MAINS

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజయం సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్**‌లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

"International Relations" పల్లవి

పేజీ

12.7.04

Indo-Israel Relation

Q1. గత దశాబ్దకాలంలో ఇండియా ఇజ్రాయెల్‌ల సంబంధాలు మెరుగుపడటానికి కారణాలేమిటి?

జ: ఇండియాకు మిలిటరీ, టెక్నాలజీ ప్రసారాలకు పరికరాలు అత్యధికంగా సరఫరా చేసే సోవియట్ యూనియన్ పతనానంతరం, ప్రపంచ వ్యాప్తంగా మారిన పరిస్థితులు గ్లోబలైజేషన్ - ఆర్థిక మార్పుల దృష్ట్యా ఇండియా, ఇజ్రాయెల్‌ల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి.

Q2. 1990 దశకం వరకు, నాలుగు దశాబ్దాలుగా ఇండియా ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు పెట్టుకోకపోవడానికి కారణాలేమిటి?

జ: 1) పశ్చిమ ఆసియా ప్రపంచ అవసరాలకు ప్రాముఖ్యత కలిగిన ప్రాంతం. అరబ్ ప్రపంచం ఆధిపత్యం ముస్లిం ప్రాంతాల వస్తున్న ఇండియాకు ఆయిల్, విదేశీ దేశాల ఉద్యోగాలు వంటివి అవసరం. కాని

ఈ దేశాలతో ఇండియాకు చారిత్రక సన్నిహిత సంబంధాలున్నాయి.

2. ఒకప్పటి వలసరాజ్యంగా ఉన్న ఇండియా పాలస్తీనా ప్రజల స్వేచ్ఛను, స్వయం నిర్ణయాధికారానికి దృఢంగా కట్టుబడివుంది. ఇస్లామిక్ ప్రపంచానికి ఈ అంశంలో భావోద్వేగం కలిగించేది అని మరవరాదు.

3. సోవియట్ యూనియన్‌తో ఇండియాకున్న ~~సన్నిహిత~~ సంబంధాల కారణంగా కూడ యు.ఎస్.ఎ. - ఇజ్రాయెల్ కూటమికి ఇండియా దూరంగా ఉండిపోయింది

4. కాశ్మీర్ సమస్య దృష్ట్యా పాకిస్తాన్‌ను ఎదుర్కొనేందుకు ఇండియాకు ముస్లిం ప్రపంచ మద్దతు అవసరం

5. ప్రపంచంలో ముస్లిముల జనాభా అత్యధికంగా ~~ఉన్న~~ గల రెండో దేశమైన ఇండియాలో, ముస్లింల ఓటు బ్యాంక్ (vote bank) దృష్ట్యా కూడా కాని ఇజ్రాయెల్, ~~అమెరికా~~

సంబంధాలను అంటూ కొనసాగించ వీలు.

6. ఇండియా ఆర్థిక పరంగా పశ్చిమ ఆసియా, అరబ్ ప్రపంచంపై బాగా ఆధారపడి వుంది. చమురును ఎక్కువగా అరబ్ దేశాలనుంచే ఇండియా దిగుమతి చేసుకుంటున్నది. మధ్యప్రాచ్య దేశాలకు వలస వెళ్లిన భారతీయుల వల్ల విదేశీ మారక ద్రవ్యం కూడా పెద్దమొత్తంలో సంపాదించే వీలు ఏర్పడింది. ఇండియా ఉత్పత్తులకు పశ్చిమ ఆసియా మంచి పెద్ద-పెద్ద మార్కెట్‌గా ఉంది.

అయినప్పటికీ ఇండియా ఇజ్రాయిల్‌తో ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాలలో బలమైన స్నేహంతో సంబంధాలు కొనసాగించింది. 1962 లో సంభవించిన చైనా యుద్ధంలోను, 1965, 1971 లలో పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినప్పుడు, ఇటీవల కార్గిల్ సందర్భంలోను ఇజ్రాయిల్ మనకు రక్షణ పరికరాలు సరఫరా చేసి ఆదుకున్నదనే విషయం మరువరాదు.

Q3. 1992 తర్వాత ఇండియా ఇజ్రాయెల్‌లో ఉన్నత స్థాయి సంబంధాలు విస్తృతం చెందటానికి కారణాలేవి?

A: చూ. పే. 10 of 2003 Nov. Chronicle

— o —

1) 1993లో ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి షిమన్ పెరెస్ భారత్‌ను సందర్శించటంతో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ప్రారంభమయ్యాయి.

2) 1996లో ఇజ్రాయెల్ ప్రెసిడెంట్ ఎజెర్ వీజ్‌మాన్ (Ezer Weizman) భారత సందర్శన చేశారు. అలా ఇప్పటి [illegible] ప్రధాని, మంత్రుల సందర్శన, 2003 సెప్టెంబర్‌లో ఇజ్రాయెల్ ప్రధాని ఏరియల్ షరాన్ భారత పర్యటన జరిపే వరకు కొనసాగింది.

మన దేశానికి చెందిన రక్షణ, హోం, [illegible] విదేశాంగ శాఖల మంత్రులు ఇజ్రాయెల్‌లో పర్యటించారు.

— o —

Q. ఇండియా, ఇజ్రాయెల్ ల మధ్య వర్తకం ఏ ఏ రంగాలలో జరుగుతుంది?

A: ఈ రెండు దేశాల మధ్య వర్తకంలో 60 శాతం వజ్రాలలో జరుగుతుంది. వ్యవసాయం, టెలికాం, రక్షణ, భద్రత, బయోటెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలు కూడా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

నగలు, రసాయనిక ఉత్పత్తులు, ఆయుధాలు, టెక్స్‌టైల్స్ వ్యాపారంలో ముఖ్యమైన సరకులు, తీవ్రవాద వ్యతిరేక పోరు సహకారం, సంబంధాలను పటిష్టం చేస్తాయి అంశం, సాంకేతిక రంగం, వాణిజ్యం.

Q: పాలస్తీనా అంశంపై ఇండియా-ఇజ్రాయెల్‌ల వైఖరి ఏమిటి?

జ: పాలస్తీనా అంశంపై ఇండియా-ఇజ్రాయెల్ దేశాలు విభేదాలు కలిగి ఉన్నాయి. ఇండియా పాలస్తీనాకు మద్దతు ప్రకటించింది. పాలస్తీనా జాతీయవాదానికి యాసర్ అరాఫత్‌ను ఇండియా ప్రతీకగా భావిస్తుంది. అయితే పెద్ద అవినీతి, ద్వేషిని యాసర్ అరాఫత్ కేసు ప్రకృతిపెట్టి యూదు మని చెబుతున్నది. కాని ఇండియా మాత్రం ఆ విషయంలో రాజీ ధోరణిలో లేదు. అయితే పాలస్తీనా అంశం ఇండియా-ఇజ్రాయెల్ మధ్య సంబంధాలకు అవరోధం కాకూడదు అనేది రెండు దేశాల నిశ్చితాభిప్రాయం. ఇజ్రాయెల్‌తో ఇండియా సంబంధాలు పాలస్తీనా స్వాతంత్ర్యానికి వ్యతిరేకం కాదు. పాలస్తీనా ఉద్యమానికి తన మద్దతు యథాపూర్వంగానే కొనసాగుతుందని భారత ప్రభుత్వం అంకంగా పునరుద్ఘాటించింది.

Q: ఇండియా - ఇజ్రాయెల్ ల సంబంధాలను పేర్కొనండి.
(150 words)

1993 కు ముందు దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఇండియా, ఇజ్రాయెల్ లు అంతగా సంబంధాలు పెట్టుకోకపోయినా, ఆ తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు విస్తృతమయినాయి. 1993 లో ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి షిమాన్ పెరెజ్, 1996 లో ఆ దేశ అధ్యక్షుడు ఎజెర్ విజ్‌మెన్ భారత్‌లో పర్యటించగా 2000 లో భారత విదేశాంగ మంత్రి జస్వంత్ సింగ్, అదే ఏడాది హోం మంత్రి ఎల్.కె. అద్వానీ ఇజ్రాయెల్‌ను సందర్శించారు. 2003 సెప్టెంబర్‌లో మొట్టమొదటి సారిగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి ఏరియల్ షరాన్ భారత్‌లో పర్యటించారు. రక్షణ-భద్రత, ఆర్థిక, సాంకేతిక రంగాలలో సహాయ సహకారాలు పెంపొందించి సంబంధాలు భారీగా వృద్ధి చెందుతున్నాయి.

ఇజ్రాయెల్, భారత్‌కు ఏడు "బారక్" క్షిపణి విధ్వంసక రక్షణ వ్యవస్థలను ఇప్పటికే అందజేసింది. వీటిని భారత యుద్ధ నౌకలలో ఉపయోగిస్తున్నారు. (ఒక వ్యవస్థను మొదటి భారత్ విమాన వాహక నౌక అయిన INS-విరాట్ కు అమర్చారు). రూ 5000 కోట్లకు పైగా విలువ చేసే "ఫాల్కన్" వైమానిక హెచ్చరికల, నియంత్రణల వ్యవస్థను భారత్‌కు

అమెరికాను ప్రధాన మిత్రునిగా అంగీకరించింది. గగనతల గస్తీ కోసం భారత్ వైమానిక దళంలో ఫాల్కన్ రాడార్లను వినియోగిస్తారు. యుద్ధవిమానాలు, యూరో ఫైటర్ బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థను సమకూర్చు-కోవాలని కూడా భారత్ అభిలషిస్తున్నది. రెండు దేశాలు క్షేత్ర రక్షణను విస్తృతపరచటంలోను, భద్రత సహకారాలను పటిష్టం చేసే అంశాలపై పరస్పరం సహకరించుకోవాలని అభిలషిస్తున్నాయి.

ఐ.టి. రంగంలో వర్తకం 1993లో $200 మిలియన్ల నుండి 2000-01లో $1084 మిలియన్లకు విస్తరించింది. వర్తకంలో ముఖ్యమైన సరకులు వజ్రాలు, నగలు, రసాయనిక ఉత్పత్తులు యంత్రాలు, తోళ్ళ ఉత్పత్తులు. వ్యవసాయం, టెలికాం రంగాలు కూడా ముఖ్యమైనవి.

సాంకేతిక రంగంలో ముఖ్యంగా వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ హార్డ్‌వేర్ సాంకేతిక పరిజ్ఞానం మనకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. సాంస్కృతిక, సాంకేతికాభివృద్ధికి, పరిశోధనలకు ఇరు దేశాల మధ్య 2003లో ఒక ఒప్పందం కుదిరింది.


సాంస్కృతిక పరంగా రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలు బలపడ్డాయి. పర్యాటకుల

రాకపోకలు ప్రాముఖ్యతను సత్రించాయి.

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి షరాన్ 2003 సెప్టెంబర్‌లో జరిపిన మొట్టమొదటి చారిత్రాత్మక పర్యటనలో ఆరు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అవి (1) వ్యవసాయ పరిశోధన, (2) ఆరోగ్యం, (3) మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం, (4) వీసా అధికార సేవా పర్యటనలకు వీసాలను ఎత్తి వేయటం, (5) విద్య, (6) సాంస్కృతిక విద్యా మార్పిడి కార్యక్రమం రంగాలకు వర్తిస్తాయి.

శత్రు కదలికలపై గగనతల గస్తీ

"భారత్, ఇజ్రాయెల్ రెండూ పురాతన సంస్కృతీ సంప్రదాయాలకు, సామాజిక జీవనానికి ఆనవాళ్లు. మానవ నాగరకత, చరిత్రలపై ఉభయ దేశాలూ చెరగని ముద్ర వేశాయి. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలపై, ప్రజాస్వామిక విలువలపై రెండింటికీ అపార గౌరవ, విశ్వాసాలు ఉన్నాయి. తమ ప్రాంతంలో శాంతి, భద్రత, సుస్థిరత పరిఢవిల్లాలని, ప్రపంచమంతా ప్రజాస్వామ్యం పరిమళించాలని భారత్, ఇజ్రాయెల్ కోరుకుంటున్నాయి. వాటి ఉమ్మడి లక్ష్యం ఇదే. ఉగ్రవాదంపై అంతర్జాతీయ పోరాటంలో రెండు దేశాలూ కలిసి నడుస్తున్నాయి. సీమాంతర ఉగ్రవాదానికి ఊతమిస్తున్నవారిపై, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నవారిపై, వారికి ఆర్థిక సహాయం, శిక్షణ, రక్షణ అందజేస్తున్నవారిపై కఠిన చర్య తీసుకోవాలని అంతర్జాతీయ సమాజాన్ని రెండు దేశాలూ కోరుతున్నాయి"- గత సెప్టెంబరులో భారత్‌లో పర్యటించిన సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి ఏరియల్ షరాన్ చేసిన ఈ వ్యాఖ్యలు- రెండు దేశాల మధ్య మొగ్గతొడిగిన కొత్త మైత్రికి భాష్యాలు.



వైమానిక ముందస్తు హెచ్చరికల వ్యవస్థదే ఆధునిక యుద్ధతంత్రంలో కీలకపాత్ర. ఇజ్రాయెల్ రూపొందించిన ఫాల్కన్లు ప్రపంచంలోనే అత్యుత్తమ రాడార్లు. గగనతలంలో అతితక్కువ ఎత్తులో వెళ్తున్న వస్తువులను సైతం ఈ రాడార్ కొన్ని వందల కిలో మీటర్ల దూరం నుంచే పసిగట్టగలుగుతుంది. పగలైనా, రాత్రయినా, ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా అది చక్కగా పనిచేస్తుంది. కొన్ని సెకన్లలోనే కచ్చితమైన సమాచారం అందించి, అపాయాలను గురించి హెచ్చరిస్తుంది. ఈ అధునాతన వైమానిక ముందస్తు హెచ్చరికల వ్యవస్థ (అవాక్స్)ను భారత్‌కు అందజేయాలని ఇజ్రాయెల్ నిర్ణయించడంతో ద్వైపాక్షిక సంబంధాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం జరిగింది. (ఒక విమానానికి ముందు భాగంలో అమర్చిన ఫాల్కన్ రాడార్‌ను ఫొటోలో చూడవచ్చు).

రక్షణబంధం పటిష్ఠం

వాస్తవంలో భారత్-ఇజ్రాయెల్ మధ్య స్నేహసంబంధాలు ఈనాటివి కావు. కానీ పాలస్తీనా విమోచనోద్యమానికి తిరుగులేని మద్దతు ప్రకటించిన భారత్- అరబ్ ప్రపంచాన్ని నొప్పించరాదన్న ఉద్దేశంతో ఇన్నాళ్లుగా ఇజ్రాయెల్‌తో మైత్రి విషయంలో గుంభనంగా ఉంటూ వచ్చింది. ఇప్పుడు ఇనుప తెర కరిగిపోయింది. ఒకవైపు పాలస్తీనాకు మద్దతు కొనసాగిస్తూనే ఇజ్రాయెల్‌తో స్నేహం నెరపడం ప్రయోజనదాయకమని గుర్తించిన భారత్, ఎంతో క్లిష్టతరమైన ఈ దౌత్యక్రీడలో చాకచక్యంగా నెగ్గుకు రాగలుగుతోంది. 110 కోట్ల డాలర్ల (రూ. 5000 కోట్లకు పైగా) విలువ చేసే ఫాల్కన్ వైమానిక హెచ్చరికల, నియంత్రణల వ్యవస్థ (అవాక్స్)ను భారత్‌కు అమ్మాలన్న ప్రతిపాదనను ఇజ్రాయెల్ క్యాబినెట్ ఆమోదించడమే ఇందుకు నిదర్శనం. ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ అమోస్ యరాన్ గత డిసెంబరులో ఢిల్లీలో భారత అధికారులతో జరిపిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందానికి సంబంధించిన విధి విధానాలపై అంగీకారం కుదిరింది. గగనతల గస్తీ కోసం భారత వైమానిక దళం (ఐ.ఎ.ఎఫ్.)లో ఫాల్కన్ రాడార్లను ఉపయోగిస్తారు. రష్యా నుంచి ఐ.ఎ.ఎఫ్. కొనుగోలు చేస్తున్న ఐ.ఎల్.-76 సైనిక రవాణా విమానాల్లో వీటిని అమరుస్తారు. ఈ మేరకు భారత్, ఇజ్రాయెల్, రష్యాల మధ్య గత అక్టోబరులోనే కీలక ఒప్పందం కుదిరింది. ఇప్పుడు ఇజ్రాయెల్ భారత్‌కు అందజేయనున్న ఈ రాడార్లు గగనతలంలో దాదాపు 800 నుంచి 2000 కిలోమీటర్ల దూరంలో పొంచి ఉన్న ముప్పుపై అప్రమత్తం చేస్తాయి. శత్రుదేశాల రేడియో ట్రాన్స్‌మిషన్ ప్రసారాలను పసిగట్టి విశ్లేషించే పరికరాలు కూడా ఫాల్కన్‌లలో ఉంటాయి. పొరుగు దేశాలైన పాకిస్థాన్, చైనాల నుంచి ఎదురయ్యే ప్రమాదాలను పసిగట్టే సామర్థ్యం దీంతో భారత్ సొంతమవుతుంది. గగనతల గస్తీని అత్యంత పటిష్ఠం చేసే ఈ రాడార్లు భారత సైనిక దళాలకు అదనపు బలాలు. ఇవి తమ రహస్యాలు ఎక్కడ బట్టబయలు చేస్తాయోనని భయపడే పాకిస్థాన్ వంటి దేశాలు, భారత్ - ఇజ్రాయెల్ ఒప్పందాన్ని విమర్శించడంలో ఆశ్చర్యం లేదు.

భారతదేశం వద్ద ఉన్న ఆయుధాలు, రక్షణ వ్యవస్థల్లో 70 శాతం వరకు రష్యా, ఒకప్పటి సోవియట్ యూనియన్ సమకూర్చినవే. అవి పాతబడిపోతుండటంతో భారత్‌కు సరికొత్త రక్షణ ఉత్పత్తుల సరఫరాదారు అవసరం ఏర్పడింది. వెంటనే దృష్టి ఇజ్రాయెల్‌పై మళ్ళింది. కొన్ని దేశాలు పక్కా వ్యాపార పద్ధతిలో భారత్, పాకిస్థాన్ రెండింటికీ ఒకే రకం ఆయుధాలను అమ్మి సొమ్ము చేసుకొంటున్నాయి. ఇజ్రాయెల్ అలా చేయదన్న నమ్మకం భారత్‌కు ఏర్పడింది. అంతే కాకుండా, ఇజ్రాయెల్ ప్రతిపాదించిన ధర, ప్యాకేజీ భారత రక్షణ అవసరాలకు తగిన విధంగా ఉండటంతో భారత్ ఇజ్రాయెల్ వైపు మొగ్గు చూపింది. భారత్‌కు రక్షణ ఉత్పత్తుల సరఫరాలో రష్యా తరవాత రెండో స్థానం ఇజ్రాయెల్‌దే. ఇజ్రాయెల్ తరవాత ఫాల్కన్ అవాక్స్ వ్యవస్థ కలిగిన తొలి దేశం ఇండియాయే. భారత్ అనేక రకాల ఆయుధ సామగ్రిని ఇజ్రాయెల్ నుంచి సమకూర్చుకుంటోంది. ఆ దేశం అందజేసిన ఏడు బారక్ క్షిపణి విధ్వంసక రక్షణ వ్యవస్థలను ఇప్పటికే భారత యుద్ధనౌకల్లో ఉపయోగిస్తున్నారు. ఇప్పుడు మరో పది బారక్ వ్యవస్థలను సమకూర్చుకోబోతున్నారు. సున్నితమైన పాకిస్థాన్ సరిహద్దులో గస్తీ కోసం వినియోగిస్తున్న పైలట్‌రహిత విమానాల్లో చాలాభాగం ఇజ్రాయెల్ సమకూర్చినవే. భారత యుద్ధ నౌకల్లో ఉపయోగించడానికి 10.5 కోట్ల డాలర్ల (దాదాపు రూ. 480 కోట్ల) ఎలక్ట్రానిక్ యుద్ధతంత్ర వ్యవస్థలను కూడా ఇజ్రాయెల్ అందజేస్తోంది. మూడు కోట్ల డాలర్ల (సుమారు రూ. 138 కోట్లు) విలువచేసే 3,400 టావోర్ అసాల్ట్ రైఫిళ్ళను, 300 స్నైపర్ రైఫిళ్లను, నైట్‌విజన్ పరికరాలను కూడా ఇజ్రాయెల్ సరఫరా చేస్తోంది. ప్రత్యేక భద్రతా దళానికి చెందిన 3000 మంది సైనికులకు వీటిని అందజేస్తున్నారు. కాశ్మీర్‌లోని ఉగ్రవాదులతో పోరాడే మెలకువలపై ఈ సైనికులకు ఇజ్రాయెలీ నిపుణులు శిక్షణ కూడా ఇస్తున్నారు. భారత వైమానిక దళానికి చెందిన మిగ్-27, బ్రిటిష్ తయారీ జాగ్వార్‌లతోపాటు సీ హారియర్ల ఆధునికీకరణ విషయంలో కూడా రెండు దేశాలు సహకరించుకొనే సూచనలున్నాయి. ఇజ్రాయెల్ నుంచి యారో యాంటీ బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థను సమకూర్చుకోవాలని కూడా భారత్ అభిలషిస్తోంది. భారత్-ఇజ్రాయెల్ మధ్య రక్షణ బంధం నానాటికీ పటిష్ఠమవుతోందనడానికి ఇవన్నీ నిలువెత్తు నిదర్శనలు.

విస్తరిస్తున్న స్నేహం

1950లో ఇజ్రాయెల్‌కు గుర్తింపునిచ్చిన భారత్, ఆ తరవాత కొన్ని దశాబ్దాలపాటు ఆ దేశంతో దాదాపు అంటరానితనాన్నే పాటించింది. అయినప్పటికీ- 1962లో చైనా దురాక్రమణ సందర్భంగాను; 1965, 1971లలో పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలోను, ఇటీవల కార్గిల్ సంఘర్షణ జరిగినప్పుడూ భారత్‌కు ఇజ్రాయెల్ సైనిక సహాయం అందచేయడం గమనార్హం. భారత్ చమురు అవసరాలను, అరబ్ దేశాలతో వాణిజ్య సంబంధాల ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని నెహ్రూ హయాంలో పశ్చిమాసియా విధానాన్ని రూపొందించారు. చాలాకాలం అదే కొనసాగింది. ఒకవైపు అరబ్బులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ఇజ్రాయెల్‌తో చెలిమిచేయడం సాధ్యంకాదని భారత్ భావించింది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తరవాత పరిస్థితులు సాంతం మారిపోయాయి. అంతర్జాతీయ బలాబలాలు తారుమారయ్యాయి. చమురు కోసం భారత్ అరబ్బు దేశాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి తప్పింది. కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కు ఇస్లామిక్ దేశాల సమాఖ్య (ఒ.ఐ.సి.) పదేపదే వంతపాడటం చిర్రెత్తించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మత ఉగ్రవాదం పెచ్చుమీరింది. ఇజ్రాయెల్‌తో చర్చలకు స్వయంగా పాలస్తీనా విమోచన సంస్థే సిద్ధపడింది. ఇలాంటి కారణాలతో పాటు స్వీయరక్షణ అవసరాల దృష్ట్యా కూడా ఇజ్రాయెల్‌తో సత్సంబంధాల పునరుద్ధరణకు భారత్ మొగ్గు చూపింది. 1992లో రెండు దేశాలూ మామూలు స్థాయిలో దౌత్య సంబంధాలను ఏర్పరచుకొన్నాక- ఆర్థిక, సాంస్కృతిక, వ్యవసాయ, శాస్త్ర-సాంకేతిక, రక్షణ, ఇంటెలిజెన్స్ సహా అనేక రంగాల్లో ఉభయ దేశాల మధ్య సహాయ సహకారాలు పటిష్ఠమయ్యాయి. రెండు దేశాల మధ్య రక్షణ ఒప్పందాలతో నిమిత్తం లేకుండా ఇప్పటికే 130 కోట్ల డాలర్ల (రూ. 6000 కోట్లు) మేరకు వార్షిక వాణిజ్యం జరుగుతోంది. ఇంజినీరింగ్, భూగర్భ జలాల నిర్వహణ, వ్యవసాయాధార పరిశ్రమలు, ఎడారీకరణ నివారణ వంటి రంగాల్లో 200కు పైగా ఉమ్మడి సంస్థలు పనిచేస్తున్నాయి. భారత్‌లో ఇజ్రాయెల్ పెట్టుబడులు 100 కోట్ల డాలర్లు (దాదాపు రూ. 4600 కోట్లు) దాటాయి. 1993లో ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి షిమాన్ పెరెజ్, 1997లో ఆ దేశ అధ్యక్షుడు ఎజెర్ విజ్‌మెన్ భారత్‌లో పర్యటించగా, 2000లో భారత విదేశాంగ మంత్రి జస్వంత్‌సింగ్, అదే ఏడాది హోంమంత్రి ఎల్.కె.అద్వానీ ఇజ్రాయెల్‌ను సందర్శించారు. ఫలితంగా రెండు దేశాల మధ్య గట్టి రాజకీయ బాంధవ్యం ఏర్పడింది. మొట్టమొదటిసారిగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి ఏరియల్ షరాన్ భారత్‌లో చరిత్రాత్మక పర్యటన జరిపి ఆరు ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఇప్పుడు ఇజ్రాయెల్ భారత్‌కు ఫాల్కన్ రాడార్ వ్యవస్థను సమకూరుస్తుండటం- స్నేహసౌధం పునాదిని మరింత పటిష్ఠం చేసే పరిణామాలే. మారిన పరిస్థితుల్లో భారత్, ఇజ్రాయెల్‌ల మైత్రి ఉభయతారకమైనదనడంలో సందేహంలేదు.

– పి.దత్తారాం ఖత్రీ

14.7.04

ఇండో - ఆసియన్ సంబంధాలు

ఆగ్నేయాసియా దేశాలతో ఇండియాకు ప్రాచీన కాలం నుంచి వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలున్నాయి, కాని కొన్ని కారణాల వల్ల క్రమంగా వలస పాలన ప్రభావంతో సంబంధాలు కొరవడ్డాయి. ప్రచ్ఛన్న యుద్ధం రాజకీయాల నేపథ్యంలో ఇరు పక్షాల మధ్య సంబంధాలు మెరుగుపడలేదు. ఇండియా అలీన విధానాన్ని పాటిస్తూనే USSR, సోషలిస్టు విధానాల వైపు మొగ్గు చూపితే, ఆగ్నేయాసియా దేశాలు అభివృద్ధికై పశ్చిమ దేశాల వైపు మొగ్గు చూపాయి. కమ్యూనిస్టు దేశమైన వియత్నాంపై యు.ఎస్.ఎ. దాడిని ఆగ్నేయాసియా దేశాలు సమర్థించడాన్ని ఇండియా వ్యతిరేకించింది.

1960 దశాబ్దంలో ASEAN గ్రూప్‌లోకి ప్రవేశానికి సభ్యత్వానికి తొందరగా ఆహ్వానం వచ్చినా ఇండియా దాన్ని తిరస్కరించింది.

1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత ఇండియా USA వైపు దృష్టి సారించింది. అందుకే ఆగ్నేయాసియా దేశాలు ఆర్థికంగా పటిష్టమై ప్రపంచ ప్రముఖ స్థాయికి చేరాయి. 1992 నాటికి ఇండియా సెక్టోరల్ డైలాగ్ భాగస్వామి, సంప్రదింపుల

బ్రూనైలో 2001లో జరిగిన ASEAN 7వ శిఖరాగ్ర సమావేశంలో, మిలా ఇండియా-ఏషియన్ శిఖరాగ్ర సమావేశం (చైనా-ASEAN సమావేశంలాగా) జరపాలని నిర్ణయించారు. ఈ ప్రాంతానికి సంబంధించిన ఆర్థిక, భద్రతా వ్యవహారాల్లో శాశ్వతంగా చర్చించే అవకాశానికి ఇండియా ఆమోదం సంపాదించింది. 2001లో భారత్ ప్రధాని వాజ్‌పేయి ఇండోనేషియాలో జరిపిన పర్యటనలో సుహృద్భావ వాతావరణం నెలకొంది. 1997లో ఇండోనేషియా దేశం ఆర్థిక స్థితి కుంటి పడినా, భారత్ ఆర్థిక వ్యవస్థ ఘనశక్తిని నిరూపించుకున్న విధానం ఇండోనేషియా దేశం గుర్తించారు.

2002 నవంబర్‌లో ఇండియా-ఏషియాన్ మొట్టమొదటి శిఖరాగ్ర సమావేశం కంబోడియా లోని ఫ్నాం పెన్హ్ (phnom penh)లో జరిగింది. లోతైన ఆర్థిక, వర్తక సంబంధాలు నెలకొల్పే ప్రయత్నం జరిగింది. ఉగ్రవాదం, అంతర రాష్ట్ర నేరాలు, మాదక ద్రవ్యాల దొంగ రవాణా, సముద్ర దొంగతనాలు, ఆయుధాల స్మగ్లింగ్ మొదలైన అంశాలపై నిర్దుష్టమైన చర్యలకై సంసహకారం పెంపొందించడానికి అంగీకారం కుదిరింది.

చేపట్టి ఆర్థిక రంగాన్ని తెరిచింది. P.V. నరసింహారావు (11)
హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం "~~Look East~~" ~~ఈస్ట్~~
~~ఈస్ట్~~ (తూర్పు చూడు) పాలసీ 'లుక్ ఈస్ట్' విధానానికి
నాంది పలికింది. 1993 లో నరసింహారావు
ఆగ్నేయాసియా ప్రాంతంలో చేసిన పర్యటన ఇరుపక్షాల
సంబంధాలకు పట్టిన మబ్బు తెరలు తొలగించ
[illegible] కోసం ఆరంభం ప్రయత్నాలు చేసింది.
ఆగ్నేయాసియా దేశాలు భారతదేశంగల విస్తృత మార్కెట్
వల్ల లభించే తగిన ఆర్థిక ~~ఆర్థిక~~ ప్రయోజనాలను
గుర్తించాయి. ఈ సరికి ఇండియా - చైనాల
మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి ~~అ~~ కూడా ASEAN
దేశాలు గమనించాయి. 1990 దశకం ప్రారంభ
సంవత్సరాల్లోనే చైనా, ఆగ్నేయాసియా దేశాలు
సత్సంబంధాలు ఏర్పరుచుకున్నాయి. 1992 లో
ఇండియా ~~అ~~ ASEAN యొక్క పాక్షిక-చర్చల
భాగస్వామిగా (sectoral dialogue partner)
చేయబడింది. ఇది ఈ ఇరుపక్షాల మధ్య
సహకారానికి తోడ్పడింది. 1995 లో
పూర్తిస్థాయి చర్చల సభ్యురాలిగా ఇండియాను
ASEAN దేశాలు ప్రకటించాయి. 1996 లో
ASEAN Regional Forum (ARF) యొక్క
ASEAN భద్రతా వేదికలో ఇండియా సభ్యదేశం
అయింది. 8

గత సంవత్సరంలో ఇండియా ప్రధాని వాజ్‌పేయి
లావోస్, కంబోడియా దేశాలతో రక్షణ ముఖ్యమైన
అగ్రిమెంట్ సంతకం చేయడం, ఈ దేశాలకు
$ 10 మిలియన్ల ఆర్థిక సహాయాన్ని అందించటం,
ఈ సంవత్సరం థాయిలాండ్, సింగపూర్‌లతో
స్వేచ్ఛా వర్తక అగ్రిమెంట్స్ సంతకం చేయడం
ఆసియన్ దేశాలతో మన ద్వైపాక్షిక సంబంధాలు
మెరుగవుతున్నాయని సూచిస్తున్నాయి.

2003 అక్టోబర్‌లో ఇండొనేషియా
బాలిలో జరిగిన ఇండో-ఆసియన్ శిఖరాగ్ర
సమావేశం పరస్పర సంబంధాలలో గొప్ప
మలుపుగా నిలిచింది. ఈ సమావేశంలోనే
మొదటి ఆసియన్ బిజినెస్,
పెట్టుబడుల శిఖరాగ్ర సమావేశం కూడా జరిగింది.
భారత ప్రధాని వాజ్‌పేయి ఇండియా-ఆసియన్
ఆర్థిక సహకారానికి అవకాశమున్న ఐదు
ముఖ్య రంగాలను పేర్కొన్నారు. అవి

1) ఐ.టి - ఆధారిత సేవలు
2) ఆసియన్ దేశాలు ఎక్కువగా ఐ.టి. ఉత్పత్తులను
పాశ్చాత్య దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి.
కాని పాశ్చాత్య దేశాలలో వీటి ఇండియన్ సబ్-
కాంట్రాక్టర్లచే సృష్టించబడినవే. అందువల్ల

ప్రత్యేక వర్గానికి చక్కని అవకాశం ఉంది.

2. ఫైనాన్షియల్ సేవా రంగం

3. ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ

4. మౌలిక సదుపాయాల రంగం

5. (విహారం రంగాల్లో ఇ-రెస్టారెంట్ నిర్వహణం, హోటళ్ళ రవాణాలు, ~~మెరుగు పరచడం~~, వంటశాలలు, సౌకర్యాలు, విమానాశ్రయాలు కన్వెన్షన్ కేంద్రాలను మెరుగు పరచడం మొదలైనవి)

5. ఇండియాలో జనాభా విస్ఫోటనం వీటన్నిటికి మంచి మార్కెట్ అవకాశాలను కల్పిస్తుంది.

(ఇండియాలో 64 శాతం జనాభా 25 సం।। లోపు వయసున్నవారే)

నిబంధనలతో కూడిన, ఖచ్చితమైన చక్కని వర్తక విధానం ~~మన~~ ధ్యేయమైతే, ప్రాంతీయ వర్తక ఒప్పందాలు చక్కని ప్రయోజనాన్ని అందిస్తాయని, ఇవి క్రమంగా అంతర్గతంగా సంక్లిష్ట స్వభావం ప్రపంచ వ్యాప్త స్వేచ్ఛా వర్తకానికి ఏర్పడడానికి ~~చక్కని~~ మెరుగైన

తగ్గుతున్న వాదం చేస్తున్న వాళ్ళల్లో అగ్ర దేశాలు ఉన్నాయి. ఆసియాన్ బాండ్ ఫండ్ అభివృద్ధికి ఇండియా $ 1 బిలియన్ అందజేస్తానని వాగ్దానం చేసింది. ఈ ఫండ్ భవిష్యత్తులో IMF కు ప్రత్యామ్నాయంగా ఉంటుందని భావిస్తున్నారు.

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII), ఆసియాన్ బిజినెస్ అడ్వైజరీ కౌన్సిల్ (ASEAN ABAC) కలిసి ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు రెండు దశల ఒప్పందాలు చేశారు.

బాలి శిఖరాగ్ర సమావేశంలో సమస్యలపై ద్వైపాక్షిక సంబంధాలకు మరియు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

1) 2011 నాటికి స్వేచ్ఛా వర్తకానికి ప్రాంతం ఏర్పాటు
2) ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఉమ్మడి ప్రకటన
3) ASEAN Treaty of Amity and Cooperation లో ఇండియా భాగస్వామి కావడం

ఇరుపక్షాలమధ్య సంబంధాల రూపురేఖలు,
అంతర్గతంగా చర్చలు 2006 నుంచి ప్రారంభమై
2016 వరకు ద్వైపాక్షిక స్వేచ్ఛా వర్తకం
ఖరారు చేసుకోనే వరకు కొనసాగుతాయి.
కొందరి చర్చలు ~~2004 నుంచి~~ 2006 వరకు
కొనసాగుతాయి.

ప్రస్తుతం $ 12.5 బిలియన్ల విలువ
చేస్తున్న ఈ ఇండియా- ఆసియాన్ ద్వైపాక్షిక
వర్తకం 2007 నాటికి $ 30 బిలియన్ల
స్థాయికి చేరాలన్నది ఇండియా ఆకాంక్ష
రక్షణ భద్రతల రంగాలలో కూడా పరస్పర
సహకారానికి చర్చలు ~~కొ~~ కొనసాగిస్తున్నారు.

ఇండో-భూటాన్ సంబంధాలు

టిబెటన్ శరణార్థుల సమస్య
అనుభవంలో ~~భూటాన్~~ చైనాతో సన్నిహిత
సంబంధాలు నెరపేటట్లు చేసిన భూటాన్,
ఇండియాతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొంది.
ఇండియాకు స్వాతంత్ర్యం రాకముందు భూటాన్
సంబంధాలు సించులా ఒప్పందం (1865), పునాఖా
ఒప్పందం (1910) లను అనుసరించి ఉండేవి.
ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భూటాన్
సంబంధాలు 1949 ఒప్పందాన్ని అనుసరించి
కొనసాగుతున్నాయి. ఈ ఒప్పందంలో ఉన్న పది
ఆర్టికల్స్ లో మొదటిదాని ప్రకారం ఇండియా,
భూటాన్ ప్రభుత్వాల మధ్య ఎల్లకాలం శాంతియుత,
స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని ఉంది.
ప్రాముఖ్యత సంతరించుకున్న రెండవ ఆర్టికల్
ప్రకారం భూటాన్ అంతరంగిక వ్యవహారాల్లో ఇండియా
జోక్యం చేసుకోదు కాని భూటాన్ విదేశీ సంబంధాలు
ఇండియా యొక్క సలహాలననుసరించి ఉంటాయి.
ఈ ఒప్పందాన్ని అనుసరించే ఇరు దేశాల మధ్య

స్వేచ్ఛా వర్తకం కొనసాగుతున్నది. 6వ ఆర్టికల్ ప్రకారం భూటాన్ దేశం తన బలంకోసం, శ్రేయస్సు కోసం ఆయుధాలు, మందుగుండు సామాగ్రి మొదలైనవి, ఇండియా సహాయంతోను, అంగీకారం తోను దిగుమతి చేసుకోవాలి.

1984 కు ముందు భూటాన్ విదేశీ వ్యవహారాలలో ఇండియా అభిమతాన్ని అనుసరించి ఉండేవి. కాని 1984 తర్వాత చైనా, భూటాన్ ల ఉత్తర సరిహద్దుకు సంబంధించిన ద్వైపాక్షిక చర్చలలోను, నేపాల్ శరణార్థులకు సంబంధించి నేపాల్ - భూటాన్ల ద్వైపాక్షిక వ్యవహారాలలోను ఇండియా జోక్యం చేసుకోలేదు. క్రమంగా అంతర్జాతీయ వేదికలపై భూటాన్ తన స్వతంత్ర identity ని ఏర్పరచు--కొనేందుకు ఇండియా సహకరించింది. 1963లో కొలంబో ప్లాన్ సభ్యురాలు అయ్యింది. 1969లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ లో చేరేందుకు భూటాన్ ను ఇండియా స్పాన్సర్ చేసింది. మరీ ముఖ్యంగా 1971లో ఇండియా చొరవ వల్ల ఐక్యరాజ్య సమితిలో చేర్చుకోబడింది. 1985లో SAARC సభ్యురాలయింది.

ఆర్థిక రంగంలో కూడా ఇండియా భూటాన్ కు
అనేక రకాలు సహాయ సహకారాలను అందించింది.
భూటాన్ యొక్క మొదటి రెండు పంచవర్ష
ప్రణాళికలకు పూర్తి ద్రవ్య సహాయాన్ని అందించింది.
జల విద్యుత్ కేంద్రాలు, సిమెంట్ ఫ్యాక్టరీలు,
రోడ్ల నిర్మాణం మొదలైన వాటిలో ఇండియా
సహకరిస్తుంది. 336 MW శక్తిగల చుఖా జల
విద్యుత్ ప్రాజెక్టు నుండి పశ్చిమ బెంగాల్, అస్సాం
లోని కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అవుతుంది.

అయితే మన దేశం గత కొంత కాలంనుంచి ఈశాన్య
ప్రాంతంలోని తిరుగుబాటుదారులు భూటాన్ సరిహద్దు
ప్రాంతాలలో శిబిరాలు ఏర్పాటు చేసుకున్నారు.
భూటాన్ వారికి రహస్య సహాయాన్ని అందిస్తోంది.
అయితే వారు తమపైన తిరగబడతారేమోనని
భూటాన్ వారిపై నిర్ణయాత్మకమైన
చర్యలు తీసుకోవటానికి వెనకాడింది. కాని 2003 లో
భూటాన్ రాజు ఉల్ఫా, NDFB, KLO నాయకులను
జూన్ 2003 లోగా తమ శిబిరాలను (భూటాన్ లోని)
తొలగించవలసిందని లేనిచో మిలటరీ చర్య
తీసుకోబడుతుందని హెచ్చరించాడు. భూటాన్
రాజు ఆగష్టు 2003 లో భారత్ ను సందర్శించాడు.

2003 సెప్టెంబర్‌లో మిలిటెంట్లు తమ శిబిరాలను మూసివేయని కారణంగా వారిపై తన సేనలతో విరుచుకుపడి 100 పైగా మిలిటెంట్లను చంపారు. మిలిటెంట్ల ముఖ్యనాయకులను అందరిని పట్టి భారత్‌కు అప్పగించారు.

భూటాన్ యొక్క ఈ చర్య ప్రాంతీయ సహకారానికి ఒక చక్కని ఉదాహరణ. ఇది గుర్తించదగినది, ఇంకా పెంపొందించేట్లు చేయదగినది. రెండు దేశాల సంబంధాల ~~వెలు~~ మధ్య ఉన్న ఉగ్రవాదాన్ని, ~~నేరా~~ జరుగుతున్న నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు 1996లో నేరస్తులను ~~ఒప్ప~~ అప్పగించేందుకు ఒప్పందాలను కుదుర్చుకున్నాయి.

18.7.04

Indo - Pak Relations

ఆగస్టు 15, 1947 నాటికి స్వతంత్ర దేశాలుగా ఏర్పడిన పాకిస్తాన్, ఇండియాలలో విలీనంకాకుండా జమ్ము-కాశ్మీర్ స్వతంత్ర రాజ్యంగా ఉండిపోయింది. ముస్లిములు జనాభా అధికంగా గల దీనికి హిందూ రాజు పాలకుడిగా ఉన్నాడు. 1947 అక్టోబరులో పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్ తెగలను ~~ఇండియాపై~~ వారు కాశ్మీర్‌పై దాడికి ఉసిగొల్పారు. కాశ్మీర్ మహారాజు, కాశ్మీరు ప్రజల నాయకుడైన షేక్ అబ్దుల్లా ఇద్దరూ ఇండియా సహాయాన్ని అర్థించారు. వారి అభ్యర్థన ప్రకారం ఇండియా కాశ్మీరును తనలో విలీనం చేసుకొనుటకు అంగీకరించింది. ~~దాంతో~~ ఫలితంగా కాశ్మీరు ఇండియాలో అంతర్భాగమైనది. అయితే యూనియన్ ప్రభుత్వం రక్షణ, విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్స్ విషయాలలో కాశ్మీర్‌పై అధికారం ~~కేం~~ చెలాయిస్తుంది. ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్‌ను అనుసరించి ఈ విధానం ఏర్పాటు చేయబడింది. ఇంతలో పాకిస్తాన్ సేనలు ఆఫ్ఘనిస్తాన్ సేనలను మద్దతుగా కాశ్మీర్‌లోనికి చొచ్చుకు రావడంతో ఇండియా సేనలు ప్రతిఘటించాయి. ఈ విధంగా ~~ప్రారంభమైన~~ యుద్ధం ప్రారంభమై దాని U.N. జోక్యంతో కాల్పుల విరమణ అమలుజరిగింది. 1949 జనవరి 1న ఈ యుద్ధం ముగిసింది. *

* ఈ యుద్ధం ముగిసినప్పుడు సైన్యాలు ఉన్న రేఖ కాల్పుల విరమణ రేఖగా నిర్ణయించబడింది.

అయితే కాశ్మీర్ లో పెద్ద మొత్తంలో భూభాగాలను
పాకిస్తాన్ ఆక్రమించింది. ఐక్యరాజ్యసమితి
కాల్పుల విరమణ తీర్మానం, కాశ్మీరు ఆక్రమిత
ప్రాంతాలనుండి పాకిస్తాన్ సైన్యాలను
కాశ్మీర్ లో ప్రజాభిప్రాయ సేకరణ జరిపి
తదనంతరంగా కాశ్మీరును ఇండియాలోనా
పాకిస్తాన్ లో గాని కలిపివేయవచ్చని పేర్కొంది.
అప్పటి భారత ప్రధాని నవంబర్ 1947 లో
అందుకు అంగీకరించారు. కానీ పాకిస్తాన్ ఆక్రమిత
భూభాగాలనుండి సైన్యాలగాని కారణంగా ప్రజాభిప్రాయ
సేకరణ జరుగలేదు.

1950 జనవరి 26 నుండి అమలులోకి
వచ్చిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 370(1)
ప్రకారం కాశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించబడింది.
కాశ్మీర్ యొక్క చారిత్రక న్యాయ (legal), సాంస్కృతిక
ప్రాంతీయ, జనాభా యొక్క ప్రత్యేకతలను
పరిరక్షించటానికి ఈ ఏర్పాటు చేయబడినది.

ఇందులో కాశ్మీర మహారాజు విడిగా
కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీని ఏర్పాటు చేశారు.
1952 లో భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ,
షేక్ అబ్దుల్లాల మధ్య కుదిరిన ఢిల్లీ ఒప్పందం

ప్రకారం రాజ్యాంగంలోని 370 ఆర్టికల్ ను అనుసరించి జమ్ము కాశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి కల్పించబడింది. జమ్ము కాశ్మీర్ రాజ్యాంగ అసెంబ్లీ ఆ రాష్ట్రాన్ని ఇండియాలో కలిపివేయడాన్ని ఆమోదిస్తూ, ఆర్టికల్ 370 provisions ను జమ్ము కాశ్మీర్ రాజ్యాంగంలో పొందుపరచింది.

పాకిస్తాన్ కాశ్మీర్ లో ఆక్రమించిన భూభాగాలనుండి వైదొలగాలనే షరతును అమలుచేయని కారణంగాను, 1954లో అ.సం.రా. పాకిస్తాన్ కు ఆయుధాలు సరఫరా చేయటం వల్ల పరిస్థితులలో వచ్చిన మార్పుల కారణంగాను ఇండియన్ కాశ్మీర్లో ప్రజాభిప్రాయ సేకరణ జరపాలనే ఆలోచన కాలం చెల్లిందని ప్రకటించింది. ఆ తర్వాత UNO 1950, 1960 దశకాల్లో కాశ్మీర్లో ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని తీర్మానాలపై తీర్మానాలు చేసింది కాని ఇండియా వాటిని పట్టించుకోనందున, జమ్ము కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని చెప్పుకొస్తూ వస్తుంది.

తర్వాతి కాలంలో పాకిస్తాన చర్యలు

పలుదేశాల మధ్య ప్రాధాన్యం పెంచాయి. పాకిస్తాన్ అ.సం.రా. నేస్తాలతో ఉన్న మిలిటరీ ఒప్పందాల్లో చేరడం, 1959 లో US-పాక్ రక్షణ ఒప్పందం కూ సంపూర్ణంగా బలపరిచాయి. 1963లో పాకిస్తాన్ 2700 చ.కి.మీ. ఇండియా ఆక్రమిత భూభాగాన్ని చైనాకు ఇవ్వడానికి అంగీకరించడం భారతీయుల లలో కలవరపరిచింది.

~~1965 లో కాశ్మీర్ లోనికి సాయుధ దళాల చొరబాట్లు -రావడంతో, ఇండియా ఎదురుకాల్పులు జరపడంతో యుద్ధం జరిగింది. (x) ఎవరిది పైచేయి అన్నది నిర్ణయాత్మకంగా తెలియకముందే UN జోక్యంతో కాల్పుల విరమణ జరిగింది. ఇండియా కొన్ని ఆక్రమిత ప్రాంతాలను వదులుకుంది.~~

1965లో కచ్ లో యుద్ధం మొదలైంది. కాల్పుల విరమణ రేఖ దాటుతూ పాకిస్తాన్ రహస్యంగా యుద్ధానికి దిగింది. జమ్మూ కాశ్మీర్ లోనికి పాక్ దళాలు ప్రవేశించాయి. భారత్ ఈ దాడిని తిప్పికొట్టింది. లాహోర్ దగ్గర అంతర్జాతీయ సరిహద్దులు దాటి మరీ భారత బలగాలు వారిని తరిమికొట్టాయి. ~~1971లో~~ U.N. జోక్యంతో కాల్పుల విరమణ జరిగింది.

1971లో యుద్ధం తలెత్తినాక ఆ కాల్పుల విరమణ రేఖ అలాగే కొనసాగింది.

తాష్కెంట్ ఒప్పందం:

"...మీ నుంచి నేను తీసుకోలేను. ఆ విషయం మాకూ తెలుసు. మీరు కాశ్మీర్‌ను మాకు ఇవ్వజాలరు. ఆ విషయమూ మాకు తెలుసు. అయినా చర్చలు జరుపుదాం. ఓ నూతనాధ్యాయం ప్రారంభిద్దాం"- ఇవీ కొన్నేళ్ల క్రితం పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ భారత ప్రధాని గుజ్రాల్‌తో అన్న మాటలు. భారత్-పాకిస్థాన్‌లు 56 ఏళ్లుగా చీటికి మాటికి ఘర్షణ పడుతున్నా, నాలుగైదు యుద్ధాలు... ప్రచ్ఛన్న యుద్ధాలు చేసినా ఎటూ తేలని అంశం కాశ్మీర్. ఉభయదేశాల మధ్య తాజాగా మరో విడత సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తున్న నేపథ్యంలో అపరిష్కృత అంశాల పరిష్కారానికి ఓ "రోడ్ మ్యాప్" (మార్గదర్శిని) అవసరమని, దానిని భారత్-పాక్‌లే స్వయంగా రూపొందించుకోవాల్సి ఉందనీ పాక్ ప్రస్తుత అధినాయకులు జనరల్ పర్వేజ్ ముషారఫ్, జఫరుల్లాఖాన్ జమాలీలు అడపాదడపా ప్రవచిస్తున్నారు. ఈ 'మార్గదర్శిని' పశ్చిమాసియా శాంతి సూత్రం తరహాలో ఉండకూడదని, మరో రకంగా ఉండాలని పాక్ ప్రధాని జమాలీ మరో అడుగు ముందుకేసి వివరించారు. అర్ధశతాబ్దికి పైగా చరిత్ర ఉన్న భారత్-పాక్ వివాదాల పరిష్కారానికి కొత్త 'మార్గదర్శిని' గీసేందుకు ప్రయత్నిస్తున్న పాక్ ప్రభువులు ఫైళ్లలో దుమ్ముకొట్టుకుపోతున్న పాత మార్గదర్శినుల గురించి పట్టించుకోవడంలేదు. అనాదిగా పాకిస్థాన్‌ను ఏలిన నేతల పరంగా చిత్తశుద్ధి, విశ్వసనీయత, మాటనిలకడ లేకపోబట్టే మునుపటి మార్గదర్శినులలోని మార్గదర్శకాలు అమలుకు నోచుకోలేదు. 1966 జనవరి 10 నాటి తాష్కెంట్ ఒప్పందం, 1972 జులై 2 నాటి సిమ్లా ఒప్పందం, 1999 ఫిబ్రవరి 21 నాటి లాహోర్ ప్రకటనలలో లేనిది మరేదో చెప్పించాలని పాక్ తాజాగా ప్రయత్నిస్తోంది.

తాష్కెంట్ నుంచి లాహోర్ దాకా...

భారత్-పాక్ పాలకుల మధ్య సమస్యల పరిష్కారానికి అలనాటి సోవియట్ యూనియన్ ఆధ్వర్యంలో తొలి సమావేశం తాష్కెంట్‌లో 1966లో జరిగింది. 1965 యుద్ధం నేపథ్యంలో సామరస్య సాధనకు సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్- భారత ప్రధాని లాల్ బహదుర్‌శాస్త్రి, పాక్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్‌లను సోవియట్ యూనియన్‌లోని తాష్కెంట్‌కు రప్పించి ఓ 'మార్గదర్శక రేఖాచిత్రం'పై సంతకాలు చేయించారు. అదే తాష్కెంట్ డిక్లరేషన్. పరిస్థితులన్నీ సవ్యంగా ఉంటే- ఆ తొమ్మిది సూత్రాల, 800 పదాల ప్రకటన ఉభయదేశాల సంబంధాలకు వేదంగా భాసిల్లాల్సింది. భారత ప్రధానిగా శాస్త్రి గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించి, ఈ ప్రకటనపై సంతకం చేశారని చైనా మినహా మిగిలిన ప్రపంచ దేశాలు వేనోళ్ల కొనియాడాయి. "భారత్-పాక్‌లు సాధారణ, శాంతియుత సంబంధాలు పునరుద్ధరించుకోవాలని, ఉభయదేశాల ప్రజలు అవగాహనతో, స్నేహపూర్వక సంబంధాలు ప్రోది చేసుకోవాలని" ఈ డిక్లరేషన్‌లో ఆకాంక్షించారు. "ఐక్యరాజ్యసమితి ఆశయాల మేరకు మంచి ఇరుగు పొరుగు దేశాలుగా మనుగడ సాగించేందుకు ఉభయ దేశాలు అన్ని విధాలుగా కృషి చేయాలి. బలప్రయోగానికి పాల్పడకుండా, వివాదాలను శాంతియుత మార్గాల్లో పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలు కొనసాగుతూ ఉంటే, ఉభయదేశాల ప్రజల ప్రయోజనాలు నెరవేరవు. పరస్పరం దుష్ప్రచారం చేయకూడదు. ఆర్థిక వాణిజ్య సంబంధాలు పునరుద్ధరించుకోవాలి". ఇలాంటి ఉదాత్త లక్ష్యాలతో సాగిన తాష్కెంట్ డిక్లరేషన్ నిజంగా సత్సంబంధాలకు అత్యంత ఆదరణీయమైన మార్గదర్శిని కావాల్సింది. కానీ 1971 బంగ్లాదేశ్ యుద్ధం కారణంగా, ఉభయదేశాల మధ్య విద్వేషం తారస్థాయికి చేరడంతో తాష్కెంట్

తూర్పు పాకిస్తాన్‌లో బంగ్లా విమోచనోద్యమం, ప్రజాస్వామ్య ఉద్యమాల కారణంగా వచ్చిన బంగ్లా యుద్ధంలో ఇండియాకు బంగ్లా శరణార్థులు వెల్లువెత్తారు. ఇండియా పాశ్చాత్య దేశాలను పాకిస్తాన్‌కు సమస్య గురించి ఎరుకపర్చి కాపాడుకునేలా ఒప్పించాలని ప్రయత్నం చేసింది కాని ఫలితం లేక పోవడంతో

1971 లో ఇండియా పాకిస్తాన్ లు యుద్ధంలోకి లాగబడింది. సైనికపరంగా పాకిస్తాన్‌ను ఈ యుద్ధం చాల దెబ్బ తీసింది. ఫలితంగా తూర్పు-పాకిస్తాన్ బంగ్లాదేశ్ అనే నూతన స్వతంత్ర దేశంగా అవతరించింది. యుద్ధానంతరం పశ్చిమ పాకిస్తాన్ దౌత్యపరంగా బాగానే నిర్వహించింది.

సిమ్లా ఒప్పందం:

డిక్లరేషన్ ఎవరికీ పట్టని బిడ్డే అయింది. ఆ యుద్ధంలో 93 వేలమంది పాకిస్థానీ సైనికులను యుద్ధ ఖైదీలుగా పట్టుకున్న భారత్ 1972 సిమ్లా ఒప్పందం దరిమిలా విడుదల చేసింది. 1972 జులై 2న సిమ్లాలో భారత ప్రధాని ఇందిరాగాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేసిన పత్రమే సిమ్లా ఒప్పందం. "ఇప్పటిదాకా ఉభయదేశాల మధ్య సంబంధాలను దెబ్బ తీస్తూ వస్తున్న ఘర్షణ పథానికి స్వస్తి చెబుదాం. మన వనరులను, శక్తియుక్తులను ప్రజల సంక్షేమానికి వినియోగిద్దాం. విభేదాలను శాంతియుత పథంలో ద్వైపాక్షిక చర్చల ద్వారా లేదా ఉభయులకు అంగీకార యోగ్యమైన మరో పద్ధతిన పరిష్కరించుకుందాం. బలప్రయోగానికి పాల్పడకుండా, ప్రాదేశిక సమగ్రతను, రాజకీయ స్వతంత్రతను గౌరవించుకుందాం. వ్యాపార, వాణిజ్య, శాస్త్ర, సాంకేతిక, పర్యాటక, సాంస్కృతిక రంగాల్లో సహకరించుకుందాం. ఉభయుల వాదనలెలా ఉన్నా కాశ్మీర్‌లో 1971 డిసెంబర్ 17 నాటి కాల్పుల విరమణ సందర్భంగా ఏర్పరచుకున్న నియంత్రణరేఖ (ఎల్.ఒ.సి.)ను గౌరవిద్దాం. ఏకపక్షంగా దాన్ని మార్చే పనులకు పాల్పడం. ఈ రేఖను ఉల్లంఘించి బలప్రయోగానికి పాల్పడం. జమ్ముకాశ్మీర్ తుది పరిష్కారంతో సహా అన్ని అంశాల పరిశీలనకు ఉభయపక్షాల ప్రతినిధులు, ఉభయ దేశాల అధినేతలు భవిష్యత్తులో సమావేశం కావాలి" అంటూ సాగిన సిమ్లా ఒప్పందం నేటికీ అజరామరంగానే ఉంది. నిన్నగాక మొన్న భారత్ వచ్చిన పాక్ జాతీయ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్ కూడా సిమ్లా ఒప్పందం ఇప్పటికీ అనుసరణీయమే అంటుండగా, పాక్ ప్రధాని మాత్రం మరేదో కావాలంటున్నారు.

దీర్ఘకాలం ప్రయత్నాలు చేసిన మీదట
1976లో దౌత్య సంబంధాలు పునః ప్రారంభించ
బడినాయి. కాని అవి అంతగా మెరుగు పడలేదు.
ఆఫ్ఘనిస్థాన్ సంక్షోభాన్ని ఆసరా చేసుకొని
పాకిస్తాన్ ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంగల
ఆధునాతన ఆయుధాలను భారీగా సంపాదించు
కుంది. అయినప్పటికి, పాశ్చిమ దేశాలకు అదొక
నేస్తంలా ఉంది. ఈ దశలో జనరల్ జియా
~~no war~~ నిర్యుద్ధ సంధిని ప్రతిపాదించాడు కాని-
ఇండియా అంగీకరించలేదు. ఇతర దేశాలకు
స్థావరాలను ఇండియాగాని, పాకిస్తాన్‌గాని
కల్పించకుండా ఉండేందుకు హామీని, వివాదాలను
ద్వైపాక్షికంగా పరిష్కరించుకునేందుకు సమ్మతమును
ఇండియా కోరింది. అయితే పాకిస్తాన్
సిమ్లా ఒప్పందానికి విరుద్ధంగా కాశ్మీర్
సమస్యను అంతర్జాతీయ వేదికలపై
లేవనెత్తుతూనే ఉంది.

1980 దశకంలో ~~[illegible]~~ సియాచిన్
గ్లేసియర్, పంజాబ్ వేర్పాటు వాదులకు పాకిస్తాన్

చర్చలు, దాని తాలూకు కార్యక్రమం పెద్దదైన
పెద్ద అంశాల కారణంగా ఇరు పక్షాల మధ్య
సంబంధాలు ఒడిదుడుకులకు లోనవుతాయి.
ఆఫ్ఘనిస్థాన్ నుండి సోవియట్ దళాలు
వైదొలగిన తర్వాత కాశ్మీర్ లో ప్రశాంతత
నెలకొంటుందని భావించారు కాని అది
అవాస్తవికమే అయింది. ఉగ్రవాదుల
శిబిరాలకు పాకిస్తాన్ అవకాశం కల్పించి
భారత్ పై ఉగ్రవాదాన్ని రెచ్చగొట్టి, కాశ్మీర్ లోయ
లోయలో పెద్ద ~~[illegible]~~ ముజాహిదీన్లకు
అవకాశం కల్పించింది.

1990 దశకం లోనే పాకిస్తాన్
ఒకవైపు చర్చలు సాగిస్తూనే మరోవైపు
తీవ్రవాదానికి ఊతమిచ్చే విధానాన్ని కొనసాగించింది.
ఇరువురి ప్రధానుల మధ్య సిమ్లా లో 1992
ఒప్పందం కుదిరింది కాని తిరిగి పాకిస్తాన్
అయోధ్య అంశంపై ఉద్రిక్తతలు సృష్టించింది.
తనదైన శైలిలో నానా కల్లోలాలు సృష్టించాలని ప్రయత్నించి
ఏర్పడిన తర్వాత పరిస్థితులు మెరుగుపడతాయని
ఆశించబడింది కాని అది అడియాసే అయింది.

పాకిస్తాన్ కాశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘన
జరుగుతోందని ఐక్యరాజ్య సమితి మానవ
హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేసింది.

నవాజ్ షరీఫ్ పాకిస్తాన్ (ప్రధాన మంత్రి)
అయిన తర్వాత యిరు దేశాల విదేశాంగ శాఖ
సెక్రటరీల మధ్య 1997 మార్చిలో చర్చలు
జరిగాయి కాని పెద్ద ప్రయోజనం కన్పించలేదు.
పాకిస్తాన్ రాజకీయ పరంగా సాధారణ స్థితి
నెలకొనాలని భావించింది. అయితే ఇండియా కేవలం
ఆర్థిక రంగంలో నైనా సాధారణ స్థితి నెలకొనాలని
ఆశించింది. అయితే యిరు పక్షాలు చర్చలు
కొనసాగించటానికి అంగీకరించాయి. ఇండియా
పాకిస్తానీ జాతీయులకు వీసా నిబంధనలు
సరళీకృతం చేయటం వంటి కొన్ని
ఏకపక్ష నిర్ణయాలను, పరిస్థితి మెరుగు
పడేందుకు తీసుకున్నది. యిరు దేశాలమధ్య
సాంస్కృతిక సంబంధాలు విస్తృత పరచాలని
నిర్ణయించారు.

1997లో ఇస్లామాబాద్‌లో జరిగిన
సమావేశంలో యిరు పక్షాల విదేశాంగ కార్యదర్శుల

ఏ ఏ అంశాలపై దృష్టి సారించాలో, ఏ విధమైన చర్చలు ప్రారంభించాలో నిర్ణయించారు.

ఆ అంశాలు:

శాంతి - భద్రతలు, ~~[illegible]~~ విశ్వాస ప్రకల్పనాత్మక చర్యలు (CBMs), జమ్ము - కాశ్మీర్, సియాచిన్, వులర్ బ్యారేజ్ ప్రాజెక్టు / తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టు, సర్ క్రీక్, ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆర్థిక వాణిజ్య సహకారం, వివిధ రంగాల్లో స్నేహపూర్వక సహకారం.

కానీ పెద్ద పురోగతి కన్పించలేదు. కాశ్మీర్ సమస్య, ~~[illegible]~~ ఇప్పటివలె మళ్ళీ ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది.

నవాజ్ షరీఫ్, ఐ.కె. గుజ్రాల్ ల మధ్య సమావేశాలు పరిస్థితిని కొంత మెరుగు పరిచాయి.

అయితే 1998లో ఇండియా, పాకిస్తాన్‌లు అణు పరీక్షలు జరపడంతో పరిస్థితి బాగా క్షీణించింది. అయితే ~~ఒక్కసారిగా~~ వాజ్‌పేయి 'బస్ దౌత్యం' ఒక్కసారిగా కొంత ఊరట

శ్రీకారం చుట్టింది. వాజ్‌పేయి బస్‌లో లాహోర్ చేరుకుని (1999) పాకిస్తాన్ ప్రధానమంత్రితో చర్చలు జరపటం లాహోర్ డిక్లరేషన్‌కు దారితీసింది.

1999 ఫిబ్రవరి 21న ప్రధాని వాజపేయి స్వయంగా రోడ్డు మార్గంగుండా లాహోర్ వెళ్ళి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్‌తో కలిసి సంతకాలు చేసిన మరో అనుబంధ 'రోడ్డు మ్యాప్' లాహోర్ డిక్లరేషన్. "ఉభయదేశాల ప్రజల అభ్యుదయానికి, అభివృద్ధికి- శాంతి, సుస్థిరత చాలా అవసరమని భావిస్తున్నాం. మెరుగైన భవితకోసమే శక్తియుక్తులు కేటాయిస్తాం. అణుకోణం దృష్ట్యా ఉభయదేశాల మధ్య యుద్ధం నివారించాలన్న మా బాధ్యతను గుర్తెరిగి వ్యవహరిస్తాం. ఐక్యరాజ్యసమితి ఆశయాలు, సూత్రాల కనుగుణంగా రెండు దేశాలూ సహజీవనం సాగిస్తాయి. పరస్పర విశ్వాసం ప్రోదిచేసే చర్యలు తీసుకుంటాం. జమ్ముకాశ్మీర్‌తో సహా అన్ని అపరిష్కృత అంశాల పరిష్కారంపైనే ఉభయ దేశాల ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి. ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకళ్లం తలదూర్చం. టెర్రరిజం ఏ రూపంలో ఉన్నా ఖండిస్తున్నాం. దానిపై పోరు సాగిస్తాం. అన్ని రకాల మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛలను పరిరక్షిస్తాం" అని లాహోర్‌లో నవాజ్, వాజపేయిలు ప్రతిన చేశారు. ఈ మూడు ఒప్పందాల్లోనూ జమ్ముకాశ్మీర్ ప్రస్తావన, దాని పరిష్కారం పట్ల తాపత్రయం ఉన్నాయి.

ఆగ్రాలో ఆశోపహతులు

1999 ఫిబ్రవరిలో లాహోర్ డిక్లరేషన్‌పై ఓవైపు లాహోర్‌లో సంతకాలు జరుగుతున్న తరుణంలోనే కార్గిల్ కొండల్లో కందకాలు తవ్వించిన జనరల్ ముషారఫ్ అదే ఏడాది అక్టోబర్ 12న నవాజ్ షరీఫ్‌ను కూలదోసి పాక్ సింహాసనాన్ని అధిష్ఠించారు. గతం గతః అని భావించి భారత్ ముషారఫ్‌ను ఆగ్రా శిఖరాగ్ర సభకు ఆహ్వానించగా, ఆయన కాశ్మీర్‌పై, టెర్రరిజంపై సరికొత్త రాగాలు మొదలు పెట్టడంతో ఎలాంటి

కార్గిల్ సంక్షోభం: జమ్ము-కాశ్మీర్‌లో ~~[illegible]~~ కార్గిల్ ~~[illegible]~~ నియంత్రణ రేఖ వద్ద పాకిస్తాన్ 1999 May లో అనవసరంగా ఆక్రమించడంతో, లాహోర్ డిక్లరేషన్ ~~[illegible]~~ ప్రక్రియకు తీవ్ర విఘాతం కలిగింది. అంతర్జాతీయంగా ఇండియాకు మద్దతు లభించింది. ఇండియా మిలిటరీ చర్యలతో పాక్‌ను కార్గిల్ నుండి వెనుతిరిగేలా చేసింది.

డిసెంబర్ 2000లో ప్రధాని వాజ్‌పేయి
భారత సేనలు, రంజాన్ మాసంలో ఏకపక్షంగా
సరిహద్దు వెంబడి కాల్పుల విరమణను ప్రకటించారు.
ఇది జనవరి 26, 2001 వరకు పొడిగించబడింది.

ఆగ్రా శిఖరాగ్ర సమావేశం: 2001 జూలైలో ఆగ్రాలో
ఇరుదేశాల ప్రధానులు (వాజ్‌పేయి, ముషారఫ్) మధ్య
జరిగిన శిఖరాగ్ర సమావేశంలో సంయుక్త ప్రకటనపై
ఏకాభిప్రాయం కుదరక విఫలం అయింది. ఇరు
దేశాలు క్రింది అంశాలపై ఏకాభిప్రాయానికి రాలేక
పోయాయి.

(1) ఇండో-పాక్ సంబంధాల్లో కాశ్మీర్ అంశం ప్రధాన
అంశం మేరకు పాకిస్తాన్ వాదన

(2) చర్చలలో కాశ్మీర్ ప్రజల భావాలను పరిగణించటం

(3) సీమాంతర ఉగ్రవాద ప్రభావాలు

అక్టోబర్, 2003

ఈనాడు హైదరాబాద్ 5

స్నేహహస్తం వెనుక పక్కా వ్యూహం

శాంతి ప్రతిపాదనల్తో చక్రం తిప్పిన భారత్ ★ ఇరకాటంలో పాక్

25.10.03

న్యూఢిల్లీ, అక్టోబరు 24: పాకిస్థాన్‌కు శాంతి ప్రతిపాదనలు చేయడంలో భారత దేశం అత్యంత చాకచక్యంగా పావులు కదిపింది. ఇవి బేషైన నిర్ణయాలని ప్రపంచం యావత్తూ కొనియాడేలా చేస్తూనే... వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌ను ఇరకాటంలోకి నెట్టింది. వీటిపై ఎలా ముందుకు వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో పాకిస్థాన్‌ను పడేసింది. బంతిని పాకిస్థాన్ కోర్టులోకి నెట్టి తాను శాంతికి కట్టుబడి ఉన్నానని మరోసారి పునరుద్ఘాటించింది. వాజ్‌పేయి సర్కారు చేసిన డజను ప్రతిపాదనలూ భారత్‌కు లాభించేవేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒక్కో ప్రతిపాదన వెనుక హేతుబద్ధత, ప్రయోజనాన్ని వారు ఇలా విశ్లేషిస్తున్నారు.

(1) విమానిక సంబంధాలు: ఈ అంశంపై రెండోమారు చర్చల పేరుతో పాకిస్థాన్‌ను రెండిందాలా దెబ్బకొట్టింది. ఈ ప్రతిపాదనను పాకిస్థాన్ తిరస్కరిస్తే అంతర్జాతీయంగా దాని పరువుపోతుంది. అంగీకరిస్తే... అఫ్ఘానిస్థాన్‌కు పాక్ గగనతలం గుండా నేరుగా విమానాలు నడపడానికి భారత్‌కు వీలు కలుగుతుంది. ఇది ఒకరకంగా పాకిస్థాన్‌కు రుచించని అంశం.

(2) ఆక్రమిత కాశ్మీర్‌కు బస్సు సర్వీసు: దీనర్థం కాశ్మీర్ లోయలోని సరిహద్దు పోస్టుల గుండా పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)కు బస్సు సర్వీసును నడపడం. నిజానికి పీఓకే కూడా తనదేనంటున్న భారత్... లోలోపల మాత్రం కనీసం నియంత్రణ రేఖ(ఎల్ఓసీ)నైనా అంతర్జాతీయ సరిహద్దుగా గుర్తిస్తే మేలని అనుకుంటోంది. ఇలా బస్సు సర్వీసును నడపడం ద్వారా నియంత్రణ రేఖను అంతర్జాతీయ సరిహద్దుగా గుర్తింపచేలా చేయాలన్న వ్యూహం ఈ ప్రతిపాదన వెనుక దాగి ఉంది.

(3) రైలు సంబంధాలు: వైమానిక సంబంధాల పునరుద్ధరణ చర్చలు విజయవంతమయ్యేలా చూడడం కోసమే రైల్వే సంబంధాల విస్తృతి అంటూ భారత్ సరికొత్త ప్రతిపాదన చేసింది. రాజస్థాన్‌లోని ఖోక్రపార్ నుంచి సింధ్(పాక్) రాష్ట్రంలోని మునబావ్ వరకు బస్సు లేదా రైలు నడపడం, సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ ఈ ప్రతిపాదనలోని ముఖ్యాంశాలు.

(4) పాక్ బాలలకు ఉచిత వైద్య సదుపాయం: ఈ ప్రతిపాదన భారత్‌కు ఎక్కడ లేని ప్రచారాన్ని తెచ్చిపెడుతుంది. పాకిస్థాన్‌లో బాలలకు సరైన వైద్యచికిత్స అందడం లేదని దీని ద్వారా ఒకరకంగా ఎత్తిచూపడమే. చికిత్స పొంది వెళ్లిన వారు లౌకికదేశం భారత్‌లో తీసుకుంటున్న సంరక్షణ గురించి పాకిస్థాన్‌లో విస్తృత ప్రచారం చేయడం ఖాయం. బెంగుళూరులో తమ కూతురు నూర్‌కు లభించిన చికిత్స, ఆదరణ చూసి ముగ్ధులైన బాలిక తల్లిదండ్రులు పాకిస్థాన్‌లో ఇలాంటి ప్రచారమే చేశారు. ఇదంతా పాకిస్థాన్‌కు మింగుడుపడని వ్యవహారం.

(5) దౌత్య సిబ్బంది పెంపు: ఇతర ప్రతిపాదనలకు పాకిస్థాన్ అంగీకరిస్తేనే... దౌత్య సిబ్బందిని పెంచడానికి విదేశాంగ కార్యదర్శి స్థాయిలో నిర్ణయం జరుగుతుంది. ఇక అప్పుడు ముషారఫ్-వాజ్‌పేయిల మధ్య శిఖరాగ్ర సదస్సులాంటివి ఇప్పటికిప్పుడు ఉండవు. ఇలాంటి చర్చలేవీ ఇప్పటికిప్పుడు అక్కర్లేదన్నది భారతదేశం కోరుకుంటోంది. రెండు దేశాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరగాలన్న ముషారఫ్ కోరిక కలగానే మిగలకతప్పదు.

(6) క్రీడలు: రెండుదేశాల మధ్య క్రికెట్ సంబంధాలు మెరుగుపడాలని క్రికెట్ ప్రపంచం ఎప్పటి నుంచో అభిలషిస్తోంది. పాక్ అధ్యక్షుడు ముషారఫ్‌కు ఇష్టంలేకపోయినా భారత్‌తో క్రికెట్ ఆడటానికి పాకిస్థాన్ క్రీడాకారులు ఇష్టపడుతున్నారు. రెండు దేశాల క్రికెట్ బోర్డులు ఈ దిశగా ఇప్పటికే ప్రయత్నాలు కూడా ప్రారంభించాయి. ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ సిరీస్ ప్రసారాలతో టీవీ నెట్‌వర్క్‌లకు లాభాలపంటే.

(7) లాహోర్ బస్సు: ఇప్పటికే రెండు దేశాల మధ్య బస్సు సర్వీసు నడుస్తోంది. దీనికి మరికొన్ని సర్వీసులు మాత్రం జతచేస్తారు. దీనివల్ల భారత్ కొత్తగా నష్టపోయేదేమీ ఉండదు. రెండుదేశాల వారికీ ఈ బస్సు సర్వీసు సౌలభ్యంగా ఉంటుంది.

(8) వీసా కేంద్రాలు: దౌత్య సిబ్బందిని పెంచడానికి భారతదేశం విధించిన ముందస్తు షరతుల్లో ఇదొకటి. ఢిల్లీ, ఇస్లామాబాద్‌లోనే కాకుండా ఇతర నగరాల్లోనూ వీసా కేంద్రాలు ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన ఒకరకంగా పాకిస్థాన్‌కు చిక్కుసమస్యే. చాలామంది పాకిస్థానీలు భారత్‌కు రావడానికి ఇష్టపడుతున్నారు. మరి దీనికి పాకిస్థాన్ ప్రభుత్వం ఎలా స్పందిస్తున్నది వేచిచూడాల్సిందే.

(9) వాఘా సరిహద్దు గుండా వృద్ధుల నడక: ఈ ప్రతిపాదనను తిరస్కరించడం పాకిస్థాన్‌కు కత్తిమీద సామే. అలా తిరస్కరిస్తే శాంతి కాముకులు తీవ్రంగా వ్యతిరేకించడం ఖాయం.

(10) జాలర్ల అరెస్టులు నిలిపివేత: భారత జాలర్లను పాకిస్థాన్ తరచూ అరెస్టు చేసి వేధిస్తూ ఉంటుంది. దీంతో పోలిస్తే పాక్ జాలర్లను భారత్ అరెస్టుచేస్తున్నది తక్కువే. ఈ ప్రతిపాదనకు ఆమోదం పొందితే భారత్ లాభపడుతుంది.

(11) తీరగస్తీదళం మధ్య సహకారం: భారీ సముద్ర తీరం కలిగిన భారత్‌కు తన ప్రాదేశిక జల సంపదను పరిరక్షించుకోవడం ఎంతైనా అవసరం. ఇందుకోసం పొరుగుదేశం సహకారం ముఖ్యం.

(12) కరాచీకి నౌకాయానం: ఈ ప్రతిపాదన ఆమోదం పొందితే భారత్‌కే ప్రయోజనం ఎక్కువ. ఎందుకంటే పాకిస్థాన్ నుంచి ఎంత ఎక్కువమంది భారత్‌కు వస్తే అంత ఎక్కువగా ఇక్కడి వాస్తవ పరిస్థితి ఏమిటో వారికి తెలుస్తుంది. భారత్‌లోని లౌకిక తత్వ వాస్తవ స్వరూపమేమిటో వారికి బోధపడుతుంది.

ఈనాడు


స్పందనలో నిజాయతీ వట్టిమాట!

18.11.03

నెలకొన్న ప్రతిష్టంభనను తొలగిం
ఌత నెలలో ఓ డజను చర్యలను
బంధాలను మెరుగుపరచుకోవడా
చేయాలన్న విధానానికి అనుగు
దనలు చేసింది. ఉభయ దేశాల
ండు ముక్కలైన కాశ్మీర్‌కు ఇరువై
సంబంధాలను పటిష్ఠపరచడానికి
ష్ట చర్యలూ ఈ ప్రతిపాదనల్లో
ధ్య కోసం ఏప్రిల్‌లో ప్రధాన
జపేయి కనబరచిన చొరవకు
కూర్చేవే. ఉభయ దేశాల మధ్య
ధాలను తిరిగి నెలకొల్పుకోవడం,
ధ్య గతంలో ఉన్న రైల్వే లైను
-కరాచీల నడుమ నౌకా సర్వీ
ర చర్యలు ఈ ప్రతిపాదనల్లో
మధ్య సంబంధాలను పటిష్ఠం
య, సిద్ధంగా ఉభయదేశాల
న్న యుద్ధం ఊబినుంచి వారిని
వెనుకనున్న ఉద్దేశం. శ్రీనగర్,
ు సర్వీసులను ప్రారంభించాల
ఖ్యమైన ప్రతిపాదన. మొట్టమొ
ఆక్రమిత కాశ్మీర్- ఈ రెండు
ంబంధ బాంధవ్యాలు నెలకొనేం
. భారత్ - పాక్‌లకు చెందిన
ేన్' సౌకర్యం కల్పించాలన్న
మత్స్యకారులకు ఎంతో ఊరట
చిత్తశుద్ధితో అమలు చేస్తే అది-
ల మెరుగుదలకు ముందు
! అనువైన వాతావరణాన్ని నెల
భారత్ చేసిన ఈ తాజా ప్రతి
విషయాన్నీ తేటతెల్లం చేస్తు
ధాల పరిధిని విస్తృతపరచడం
మధ్య అవగాహనను పెంపొం
వ్యవహరించడం- ఈ రెండూ
న్ని కేంద్రం గుర్తించిందన్నదే
.

యత్నం

ట్ల పాకిస్థాన్ ప్రతిస్పందించిన
యదేశాల మధ్య చాలా సమ
ు. వాటి పరిష్కారం కోసం
ానికి అనువైన వాతావరణం
ణం నెలకొనే దిశలో మరింత
డటం కంటే తనదే పైచేయి
లాష అని, భారత్ ప్రతిపాద
ే చెబుతోంది. పాక్‌కు స్నేహ
తిపాదించిన చర్యలు మానసి
కలిగించే ప్రభావం ఎలా
షమే కాదు... ఆ పరిణామం
ూడా సుస్పష్టమే. అందువల్ల-
యా కనబరుస్తున్న చొరవను
ంతుగా కొన్ని 'ఎదురు' ప్రతి
లేదు... భారత్‌ను దెబ్బతీసి,
నసాగేలా చేయడమే పాక్
్‌ల మధ్య బస్సు సర్వీసును
ేసిన ప్రతిపాదనను వమ్ము
చేయడానికి పాక్- అది 'వివాదాస్పద ప్రాంతమ'ని సాకు చూపింది. ఐక్యరాజ్య సమితిని తిరిగి రంగం మీదకు తీసుకు రావడానికి (కాశ్మీర్ వ్యవహారంలో అంతర్జాతీయ జోక్యాన్ని మరోసారి అనవాయితీగా కూడా మార్చడానికి) ఆ అవకాశాన్ని పాక్ వినియోగించుకుంది. మధ్యవర్తిత్వ పాత్ర పోషించేలా ఐక్యరాజ్య సమితిని తిరిగి రంగప్రవేశం చేయించడంలో ఒక వేళ తాను విఫలమైనా అక్కడ ఏదోవిధంగా అంతర్జాతీయ జోక్యం ఉండాలని పాక్ ఆశిస్తోంది. ఈ వైఖరి అమెరికాలోని కొన్నివర్గాల ఆలోచనాసరళికి ఊతమిచ్చేదే. పాకిస్థాన్‌లో ఇప్ప టికే తన సైనిక బలగాలనుంచిన అమెరికా, భారత ఉపఖం డంలో ఏదోవిధంగా పట్టు సాధించాలని ఆ వర్గాలు అంటు న్నాయి. భారత్- పాకిస్థాన్‌ల మధ్య కొనసాగుతున్న సంఘర్ష ణను తనకు అనుకూలంగా మలుచుకుని స్వీయ ప్రయోజనా లను కాపాడుకోవడం పైనే తప్ప, ఆ రెండు దేశాల మధ్య సంబంధాల మెరుగుదలపై అమెరికాకు ఏమాత్రం ఆసక్తి లేదని అంతకంతకూ స్పష్టమవుతూనే ఉంది.



గతానుభవాలు వెంటాడుతున్నా తరగని స్ఫూర్తి...

పాకిస్థాన్‌కు చెందిన చిన్న పిల్లలకు వైద్య సహాయం అందించగలమని ఇండియా ముందుకురాగా, అందుక ప్రతిగా పాక్-కాశ్మీర్ హింసాకాండ బాధితులకు విద్యాపరంగా చేయూ తనివ్వగలమని, వారికి ఆర్థికసాయం అందించగలమని ప్రతి పాదించింది. ఇండియా మానవహక్కుల ఉల్లంఘనకు పాల్ప డిందని పాక్ ఆరోపిస్తోంది. ఆ 'మానవ హక్కుల ఉల్లంఘ న'తో కాశ్మీర్ హింసాకాండ బాధితులను అది ముడిపెడు తోంది. కాశ్మీర్‌లోని 'ఆసియా వాచ్', 'అమ్నెస్టీ ఇంటర్నేషనల్' వంటి అంతర్జాతీయ సంస్థలకు ప్రవేశార్హత కల్పించేలా భార త్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఈ చర్య ఉపకరించగలదని పాకి స్థాన్ ఆశిస్తోంది. పాక్ అంతరార్థమేమిటో సుస్పష్టమే. భారత దళాలు జమ్మూ-కాశ్మీర్‌లో మానవహక్కులను ఉల్లంఘిస్తున్నా యని పాక్ పదే పదే ఆరోపణలు గుప్పిస్తోంది. కాశ్మీర్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై ఓ కన్నేసి ఉంచడానికి అంతర్జాతీయ సంస్థలు అక్కడ రంగ ప్రవేశం చేయాలన్నదే పాక్ కోరిక. పాక్ వైఖరిని చూసి ఎవరూ ఆశ్చర్యపోనక్కర లేదు. ఎందుకంటే- దాదాపు ఇరవై ఏళ్లుగా, ప్రత్యేకించి పంజా బ్‌లో ఉగ్రవాదం తలెత్తినప్పటినుంచి- ఇండియాను దోషిగా నిలబెట్టాలన్న ఉద్దేశంతో పాకిస్థాన్ వివిధ వేదికలపై- ముఖ్యంగా ఐక్యరాజ్యసమితిలో- ఈ సమస్యను లేవనెత్తుతూనే వస్తోంది. సమితిలో ఇటీవల జరిగిన సమావేశంలోనూ పాక్ అధ్యక్షుడు ముషారఫ్ ఈ సమస్యపై పాతపాటే పాడారు. మలేసియాలో ఆ మధ్య జరిగిన ఇస్లామిక్ రాజ్యాల కూటమి (ఒ.ఐ.సి.) సమావేశాన్ని కూడా ఆయన ఇందుకు ఉపయోగిం చుకున్నారు. కాశ్మీర్‌లో ఇండియా మానవహక్కుల ఉల్లంఘ నకు పాల్పడుతోందన్న అంశాన్ని ఒ.ఐ.సి. సమావేశ తుది ప్రకటనలో చేర్చేలా చేయడంలో ముషారఫ్ కృతకృత్యుల య్యారు. ఒకవైపు- జమ్మూ-కాశ్మీర్‌లో మహిళలు, పిల్లలతో సహా అమాయక ప్రజలను నిర్దాక్షిణ్యంగా పాక్ వధిస్తూనే ఉంది. మరోవైపు- ఉభయదేశాలకు మధ్య పరస్పర విశ్వా సాన్ని పాదుగొల్పడానికి భారత్ కొన్ని చర్యలను ప్రతిపాదిం చగా, వాటితో వివాదాస్పద అంశాలకు లంకె పెడుతోంది. దీన్ని బట్టే పాక్ మరోసారి మొసలి కన్నీరు కారుస్తోందని కచ్చితంగా చెప్పవచ్చు ఈ నేపథ్యంలో- ఇండియాతో సంబం ధాలను మెరుగు పరచుకునే విషయంలో పాకిస్థాన్ నిజాయి తీగా ప్రతిస్పందిస్తుందనుకోవటం భ్రమే అవుతుంది. భారత్ ప్రకటించిన చర్యలకు ప్రతిగా పాక్ చేసిన ప్రతిపాదనలు- ఇండియాతో సంబంధాలను మెరుగు పరుచుకోవడం పట్ల ఆ దేశానికి ఆసక్తి లేదన్న విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. పాక్ ప్రతిపాదించిన చర్యలు ఈ ప్రాంతం మొత్తానికి ప్రమా దకరంగా పరిణమించే అవకాశమెంతైనా ఉంది. ఓ రొట్టెము క్కను తమ మధ్య పంపిణీ చేయవలసిందిగా ఓ కోతిని కోరిన రెండు పిల్లుల కథను పాకిస్థాన్ మర్చిపోయినట్లే ఉంది. ఆ కథలో ఆ రొట్టెముక్కను స్వాహా చేసి పూర్తిగా లాభపడింది కోతికాగా రెండు పిల్లులకూ మిగిలింది శూన్యమే. అప్పటికే సమయం మించిపోవడంతో అవి చేయగలిగిందీ ఏదీ లేదు. తాను ప్రతిపాదించిన 'కుటిల' చర్యలవల్ల ఒనగూడేదీ ఇలాగే ఉంటుందనీ పాక్ గ్రహించడం మంచిది. పాకిస్థాన్‌కు పాశ్చాత్య దేశాలు, ప్రత్యేకించి అమెరికా అండదండలు పుష్క లంగా ఉన్నాయి. అందువల్లనే పాక్ ఎన్ని తప్పులు చేసినా తప్పించుకోగలుగుతోంది.

భారత్ కృషి కొనసాగాలి

కాశ్మీర్ సమస్యను పరిష్కరించడం పట్ల కానీ, ఇండియా- పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మెరుగుపడటంపట్ల కానీ పాశ్చాత్య దేశాలకు ఆసక్తి లేదు. దక్షిణాసియా పట్ల వ్యవహ రించే విషయంలో- అమెరికా, తదితర పాశ్చాత్య దేశాలు కేవలం తమ వ్యూహాత్మక ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో ఉంచుకుంటాయని విస్మరించరాదు. తమకు వంత పాడుతు న్నంత కాలం పాక్‌ను అదుపులో ఉంచడానికి అవి చిత్తశు ద్ధితో ప్రయత్నించవు. కాబట్టి- పాకిస్థాన్‌ను అమెరికా వంటి ఇతర దేశాలేవో అదుపులో పెట్టాలని ఆశించే బదులు స్వీయ ప్రయోజనాల దృష్ట్యా ఇండియాయే చర్యలు తీసుకోవాలి. ఉభయ దేశాల ప్రజలకు ఏ చర్యలు మేలు చేస్తాయన్నదే అన్నిటికంటే ముఖ్యం కనుక పాక్ పాలకులకు ఎప్పటికైనా జ్ఞానోదయమవుతుందని ఆశిస్తూనే- అంతటితో సరిపెట్టకుండా ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలను పటిష్ఠం చేయడానికి ఇండియా శాయశక్తులా తగిన కృషి కొనసాగించాలి. తాను చేసిన తాజా ప్రతిపాదనల్లోని సందేశం పాకిస్థాన్‌లోని సామాన్య పౌరులందరికీ స్పష్టంగా అందేలా ఇండియా అన్ని విధాలా చర్యలు తీసుకోవాలి. ఈ చర్యల వల్ల ఒనగూడే మేలుపై సగటు పాకిస్థానీల్లో చైతన్యాన్ని ప్రోది చేయగలగాలి. పాక్‌కు స్నేహహస్తం అందిస్తూ వాజ్‌పేయి ప్రకటించిన డజను చర్యలు విజయవంతం కావడం- పాకిస్థానీల్లో అటు వంటి చైతన్యాన్ని రగుల్కొల్పడంలో భారత్ కనబరిచే శక్తిసా మర్థ్యాలపై ఆధారపడి ఉంటుంది.

- టి.అనంతాచారి

'సిమ్లా'కు కట్టుబడతాం

29.6.04

★ పంథా మార్చిన పాక్!
★ కాశ్మీర్‌పై ముమ్ముందు తీవ్రస్థాయిలో చర్చలు
★ దౌత్యసిబ్బంది సంఖ్య 110కి పెంపు
★ కాన్సులేట్‌ల పునఃప్రారంభం ★ జాలర్లు తక్షణం విడుదల
★ క్షిపణి పరీక్షలపై ముందస్తు సమాచారం
★ శ్రీనగర్-ముజఫరాబాద్ బస్సుపై సాంకేతిక చర్చలు
★ ఆగస్టు మూడో వారంలో మళ్లీ భేటీ
★ భారత్-పాక్ విదేశాంగ కార్యదర్శుల నిర్ణయం
★ మా సంతృప్తే కాశ్మీరీలకూ ఆమోదం
★ మా దేశంలో తీవ్రవాద శిబిరాల్లేవు: మసూద్‌ఖాన్

న్యూఢిల్లీ, జూన్ 28: దాయాది దేశాలు దగ్గరయ్యేందుకు మార్గం సుగమమవుతోంది. రెండురోజుల పాటు ఇక్కడ జరిగిన భారత్-పాకిస్థాన్ విదేశాంగ కార్యదర్శుల చర్చల్లో తీసుకున్న కీలక నిర్ణయాలే దీనికి నిదర్శనం. నిన్న మొన్నటిదాకా సిమ్లా ఒప్పందానికి అంతగా ప్రాధాన్యం ఇవ్వని పాకిస్థాన్ ఇప్పుడు ఈ ఒప్పందంపై విశ్వాసాన్ని ప్రకటించింది. ఈ ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలుచేయడానికి ఇరుదేశాలూ ముందుకువచ్చాయి. రెండుదేశాల మధ్య రాచపుండులా రగులుతున్న కాశ్మీర్ సమస్యకు తుది పరిష్కారాన్ని కనుగొనేందుకు ముమ్ముందు తీవ్రస్థాయిలో, ఓ స్థిర పద్ధతిలో చర్చలు కొనసాగించాలని భారత్-పాకిస్థాన్ నిర్ణయించాయి. చర్చల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లే కృషిలో భాగంగా పలు విశ్వాస పునరుద్ధరణ చర్యల(సీబీఎం)ను ప్రకటించాయి. భారత విదేశాంగ కార్యదర్శి శశాంక్, పాకిస్థాన్ విదేశాంగ కార్యదర్శి రియాజ్ ఖోకర్‌లు ఆది, సోమవారాల్లో జరిపిన చర్చలు సానుకూల వాతావరణంలో ముగిశాయి. ఆ తర్వాత ఉభయదేశాలూ వివిధ విశ్వాస చర్యలతో కూడిన రెండుపేజీల సంయుక్త ప్రకటనను వెలువరించాయి. క్షిపణి పరీక్షలపై ముందుగానే సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు ఒప్పందం కుదుర్చుకోవడం కూడా ఈ విశ్వాస చర్యల్లో ఒకటి. ఇరుదేశాలూ తమతమ దౌత్య కార్యాలయాల్లో సిబ్బంది సంఖ్యను ప్రస్తుతమున్న 75 నుంచి 110కి పెంచడం, తీవ్రవాదం, హింసలేని శాంతియుత వాతావరణాన్ని సృష్టించడానికి కృషిచేయడం, రెండుదేశాల జైళ్లలో మగ్గుతున్న జాలర్లను తక్షణం విడుదల చేయడం, పౌర ఖైదీల విడుదలకు సత్వర చర్యలు చేపట్టడం, భారత కాన్సులేట్‌ను కరాచీలో, పాకిస్థాన్ కాన్సులేట్‌ను ముంబాయిలో పునఃప్రారంభించడం... ఇత్యాది నిర్ణయాలు ఇందులో ఉన్నాయి. ఎవరూ ఊహించని విధంగా ఐక్యరాజ్యసమితి ఛార్టర్ ఈ సంయుక్త ప్రకటనలో దర్శనమిచ్చింది. ఈ ఛార్టర్‌లోని నిబంధనలు, ఉద్దేశాలకు కట్టుబడి ఉన్నట్టు ఇరుదేశాలూ ప్రకటించాయి. సిమ్లా ఒప్పందాన్ని మనస్ఫూర్తిగా అమలుచేస్తామన్న ఉద్ఘాటనను కూడా దీంతోపాటే జోడించారు. జమ్మూకాశ్మీర్ సహా అన్ని సమస్యల పరిష్కారానికి 1972 నాటి సిమ్లా ఒప్పందం ప్రాతిపదిక కావాలని భారతదేశం ఎప్పటినుంచో కోరుతోంది. అయితే ఐక్యరాజ్యసమితి తీర్మానాల ఆధారంగా సమస్యల పరిష్కారం జరగాలని పాకిస్థాన్ పట్టుబడుతోంది. ఈ తీర్మానాలకు కాలంచెల్లిపోయిందని భారత్ వాదిస్తోంది. ఐక్యరాజ్యసమితి తీర్మానాలను సంయుక్త ప్రకటనలో ప్రస్తావించనప్పటికీ... సభ్యదేశాలన్నీ ఆమోదించిన సమితి ఛార్టర్‌లోని నిబంధనలకు కట్టుబడినట్లు అందులో పేర్కొన్నారు. దీనర్థం... సమితి తీర్మానాల ప్రకారం కాశ్మీర్ సమస్యకు పరిష్కారం కనుగొనాలని పాకిస్థాన్ చేస్తున్న డిమాండును ఆమోదించినట్లేనా? అని పాకిస్థాన్ విదేశాంగ ప్రతినిధి మసూద్‌ఖాన్‌ను విలేకరులు ప్రశ్నించగా...



సోమవారం ఢిల్లీలో ప్రధాని మన్మోహన్‌సింగ్‌తో పాకిస్థాన్ విదేశాంగ కార్యదర్శి రియాజ్ ఖోకర్ సమావేశం

ఇరుదేశాలూ సమితి ఛార్టర్‌కు కట్టుబడ్డాయని, సిమ్లా ఒప్పందంలో కూడా దీనిని ప్రస్తావించారని ఆయన బదులిచ్చారు. జమ్మూకాశ్మీర్ సహా అన్ని ద్వైపాక్షిక సమస్యలను ఉభయులకూ ఆమోదయోగ్యమైన రీతిలోపరిష్కరించుకోవాలన్న నిర్ణయాన్ని విలేకరులు ప్రస్తావించగా... పాకిస్థాన్‌కు సంతృప్తి కలిగేది ఏదైనా కాశ్మీరీలకు కూడా సంతృప్తేనని ఖాన్ వ్యాఖ్యానించారు. చర్చలు నిర్మాణాత్మక, సానుకూల వాతావరణంలో కొనసాగాయని భారత విదేశాంగ ప్రతినిధి నవతేజ్ సర్నా తెలిపారు. ఇదో మంచి ప్రారంభమని ఆయన వివరించారు. శ్రీనగర్-ముజఫరాబాద్ మధ్య బస్సు సర్వీసును ప్రారంభించడంపై ఇంకా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ అంశంపై సాంకేతిక చర్చలు జరపాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. ఈ బస్సు సర్వీసు ప్రారంభానికి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని మసూద్‌ఖాన్ వ్యాఖ్యానించారు. విస్తృత చర్చల్లో పురోగతిని సమీక్షించేందుకు వచ్చే ఆగస్టు మూడోవారంలో మళ్లీ సమావేశం కావాలని విదేశాంగ కార్యదర్శులు నిర్ణయించారు. ఆ వెంటనే విదేశాంగ మంత్రులు భేటీ కావడానికి అవసరమైన ఏర్పాట్లను వారు చేస్తారు. జమ్మూకాశ్మీర్‌పై చర్చించామని, దీనికి శాంతియుత తుది పరిష్కారాన్ని కనుగొనేందుకు తీవ్రస్థాయిలో చర్చలు కొనసాగించాలని నిర్ణయించామని ప్రకటన తెలిపింది. తీవ్రవాదం, హింసారహిత వాతావరణాన్ని సృష్టించేందుకు కృషిచేయాలని ఇరుదేశాలు అంగీకరించాయి. సియాచిన్, వూలార్‌బ్యారేజీ/తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టు, సర్‌క్రీక్, తీవ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఆర్థిక, వాణిజ్య సహకారం, వివిధ రంగాల్లో స్నేహపూర్వక సహకారం సహా విస్తృత చర్చలకు గుర్తించిన 8 అంశాలపై జులై నెలాఖరు, ఆగస్టు మొదటివారంలో చర్చలు జరుగుతాయని సర్నా తెలిపారు. తమదేశంలో తీవ్రవాద శిక్షణ శిబిరాలున్నాయన్న వాదనను మసూద్‌ఖాన్ తీవ్రంగా ఖండించారు. తమ దేశంపై ఒక పద్ధతి ప్రకారం దుష్ప్రచారం జరుగుతోందని విమర్శించారు. పాకిస్థాన్ గడ్డపై ఎలాంటి తీవ్రవాద శిక్షణ శిబిరాలు లేవన్నారు.

తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టు లేదా వూలర్ బ్యారేజి.

నీటి ప్రవాహం తక్కువగా ఉండే సీజన్‌లో నీటి మట్టాన్ని పెంచి నౌకాయానానికి వీలుగా ఉండేటట్లు జీలమ్ నదిపై వూలర్ లేక్ కు సంబంధం కలిగిన ఇండియా బ్యారేజిని నిర్మించింది. ఈ బ్యారేజి వల్ల బారాముల్లా నుండి ~~వూలర్ లేక్ వరకు~~ సోపూర్ (Sopore) మీదుగా వూలర్ లేక్ వరకు 20 కి.మీ. పొడవున నీటి మట్టం ~~[illegible]~~ పెరిగి నౌకాయానానికి వీలు (ఇది ఒక వంతు ప్రజలకు రవాణా జీవనాధారం). [illegible] నెలల నుండి నీటిని వాడేది లేనందున ఇండస్ నీటి ఒప్పందం 1960 కు విరుద్ధం కాదని ఇండియా భావించింది.

~~డ్రై సీజన్‌లో~~ నీటి ప్రవాహానికి ప్రతిబంధకం వలన డ్రై సీజన్‌లో పాకిస్తాన్ రైతులకు సాగునీటికి ఇబ్బంది అవుతుంది కనుక 1960 ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అని పాకిస్తాన్ వాదన.

ఇండియా దీన్ని తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్ట్ అంటుంటే పాకిస్తాన్ మాత్రం వూలర్ బ్యారేజ్ గా పిలుస్తుంది.

సియాచిన్ గ్లేసియర్ ప్రాంతం : సియాచిన్ గ్లేసియర్ ప్రాంతం, 2/3 వంతు ఇండియా అధీనంలో ఉంది. సిమ్లా ఒప్పందం 1972 ను అనుసరించి, LOC 774 కి.మీ. పొడవు వరకే గుర్తించబడింది. దీని తర్వాత LOC ఉత్తరదిశగా సాగవలసిందని పేర్కొనబడింది. కాని పాక్ గ్లేసియర్ పై LOC ఈశాన్యదిశగా ఉండాలని వాదిస్తోంది. తద్వారా మొత్తం గ్లేసియర్ తన అధీనంలోకి తెచ్చుకోవాలని దాని ఉద్దేశం.

ఈ ప్రాంతం నుంచి సైన్యం ఉపసంహరణపై ఏకాభిప్రాయం ఉంది కాని సైన్యాల మోహరింపుపై విభేదాలున్నాయి ఏకాభిప్రాయం లేదు. సిమ్లా ఒప్పందానికి ముందు ఉన్న స్థితి ప్రకారం సైన్యాల మోహరింపు ఉండాలని పాకిస్తాన్ కోరుతుంది. యాక్చువల్ గ్రౌండ్ పొజిషన్ లైన్ (AGPL) ను గుర్తించి పాక్ అధికారికంగా ఒప్పుకోవాలని అధికారికంగా ఆమోదిస్తే ఇండియా అందుకు సంసిద్ధత వ్యక్తపరుస్తుంది కాని, పాక్ దీని తిరస్కరించింది.

United Nations Military Observers' Group in India and Pakistan (U.N.MOGIP)

మొదటిది 1949 కరాచీ ఒప్పందం ద్వారా అంగీకరించబడింది. కాల్పుల విరమణ రేఖ ను ఏదైనా పక్షం అతిక్రమిస్తే - ఫిర్యాదు అందితే దానిపై విచారణ జరపడం, ఇరుపక్షాలు వద్ద మీరట్లాడా చూడడం - ఈ అంశాలపై నివేదికను సమితి ప్రధాన కార్యదర్శికి, ఇరుదేశాల ప్రభుత్వాలకు పంపించడం మొదటి విధులు. ఈ మొదటి శ్రేణి భారత్ లో కార్యకలాపాలు నిర్వహిస్తుండడం విశేషం. కానీ సిమ్లా ఒప్పందం తర్వాత ఐరాస సమితి, మొదటి అను రాష్ట్రీయ సమస్యగా దీనితో ఉంచబడిన మొదటి ని భారత్ ఒక్క ఫిర్యాదు చేయలేదు. పైగా 1972 ఒప్పందం లో 2రు దేశాలు ద్విపాక్షికంగానే వాస్తవ పై చర్చించుకోవాలని అంగీకరించాయి.

1949 జనవరి 1 న యుద్ధం ముగిసిన దానికి సూచనగా కాల్పుల విరమణ రేఖ అమల్లోకి వచ్చింది. 1972 సిమ్లా ఒప్పందం లో భవిష్యత్తులో ద్వైపాక్షిక చర్చల జరిగి సంఘర్షణ పరిష్కారం జరిగే వరకు ఈ రేఖ ను కట్టుబడి ఉండాలని ఇరుదేశాలు అంగీకరించడం లో నా.ని.రే. ద్వారా "నియంత్రణ రేఖ" గా LOC అవతరించింది.

25-7-04

భారత్ - రష్యా సంబంధాలు

1) కూడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్ట్

జ: తమిళనాడులోని కూడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టు రష్యా సహకారంతో నిర్మితమవుతున్నది. ఈ ప్రాజెక్టుకు రష్యా రెండు అణు రియాక్టర్లను అందించటం ద్వారా తోడ్పాటునందిస్తుంది. ఈ ప్రాజెక్టు పనులు చురుకుగా సాగుతున్నాయి. రష్యా నుంచి మరిన్ని అణురియాక్టర్లను పొందాలన్నది *

2) సఖాలిన్-1 గురించి తెల్పండి.

జ: రష్యాలోని సఖాలిన్-1 చమురు, సహజవాయువు ప్రాజెక్టులో ఇండియాకు చెందిన ఓ.ఎన్.జి.సి-విదేశ్ (OVL) 170 కోట్ల డాలర్లు వ్యయం చేసింది. ఇంధన రంగంలో మరింత సహకారాన్ని పెంపొందించుకోవాలన్న నిర్ణయం ఈ ఒప్పంద కార్యాచరణ రూపానికి ఇరుదేశాల ఆమోదం.

3) గ్లోనాస్ (Glonass) గురించి వ్రాయండి.

జ: గ్లోనాస్ అనగా రష్యన్ గ్లోబల్ స్పేస్ నావిగేషన్ సిస్టమ్. దీనిని అభివృద్ధి పరచే కార్యక్రమంలో ఇండియా కూడా పాలుపంచుకుంటుంది.

* [illegible]

MOU ను అనుసరించి నావిగేషన్ నెట్వర్క్‌ను

~~భారత గ్రౌండ్, రాకెట్లు ఉమ్మడిగా~~ అంతరిక్ష నౌకల రూపకల్పన చేయడం,

ప్రయోగించటం ఇండియా, రష్యాలు ఉమ్మడిగా

చేస్తాయి.

Q: అంతరిక్ష పరిశోధనలో ఇండియా, రష్యాల మధ్య సహకారాన్ని గురించి తెల్పండి లేదా ఇండియా చేపట్టిన మానవరహిత చంద్రయానం కు రష్యా సహకారం ఎలా అందిస్తుంది?

జ: శాస్త్ర, సాంకేతిక రంగంలో ఇండియా, రష్యాల మధ్య సహకారంలో ఉమ్మడి అంతరిక్ష పరిశోధన ఒక ముఖ్య అంశంగా రూపుదిద్దుకుంటున్నది. ఇండియా చేపట్టిన చంద్రుని వద్దకు మానవరహిత అంతరిక్ష యానానికి, అంతరిక్ష నావిగేషన్ వ్యవస్థను విస్తృతపరిచేందుకు ఇండియా, రష్యాలు సంయుక్తంగా ప్రతిపాదనలను అంగీకరించాయి. ఇస్రో చేపట్టిన ~~[illegible]~~ ఈ చంద్రయాన ప్రోగ్రామ్‌లో రష్యా పరికరాలను భారీగా ఉపయోగించుకుంటారు.

క్రొత్త శాటిలైట్ యూపర్లను, అంతరిక్ష ~~అన్వేషిణిల~~ (probes) ను అభివృద్ధి పరచేందుకు

ఇండియా, రష్యాలు సంయుక్తంగా కృషి చేస్తాయి. చంద్రయానాలు చేయడంలో తనకు గల అనుభవాన్నంతటినీ రష్యా ఇండియాకు అందుబాటులో ఉంచుతుంది.

చంద్రయానానికి అవసరమైన అంతరిక్ష యానపాత్రలను, ఎలక్ట్రికల్ రాకెట్ ఇంజన్లను నిర్మించడానికి ఇండియాకు సహాయపడేందుకు రష్యా అంగీకరించింది. రోసవియా కాస్మోస్ (Rosavia kosmos)(Russian Aviation and Space Agency) కూడా రష్యన్ శాస్త్ర పరికరాలను, చంద్రునిపైకి పయనించే ఇండియన రాకెట్లలో ఉంచి అంతరిక్షంలోకి పంపవచ్చునని భావిస్తున్నారు. భారత్ ఉద్దేశించిన చంద్రయానంలో సహకారానికి సంబంధించిన నిర్దుష్టమైన అంశాలను, సహకరించుకునే పద్ధతిని నిర్ణయించేందుకు అధ్యయనం జరుగుతున్నది. అంతరిక్షంలో సహకారానికి ఇంతకు ముందున్న ఒప్పందాన్ని పొడిగింపు చేస్తుంటారు.

ఇండియాలో రెండు ఉమ్మడి పరిశోధనా కేంద్రాలు ఏర్పాటు చేయటానికి అంగీకరించడం ~~శాస్త్ర సాంకేతిక~~ ఇండియా, రష్యా శాస్త్ర సాంకేతిక సహకారంలో ఒక మైలు రాయి వంటిది. వాయు హైడ్రేట్ అధ్యయనానికి (gas hydrate studies) ఒక పరిశోధనా కేంద్రాన్ని చెన్నయ్‌లో నెలకొల్పుతారు. భూకంప పరిశోధనా కేంద్రాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పుతారు.

అంతరిక్ష హార్డ్‌వేర్‌ను ఉమ్మడిగా అభివృద్ధి పరచడం, నిర్మించడంలో రెండు దేశాలు ప్రత్యక్ష భాగస్వాములుగా వ్యవహరిస్తాయి.

ఇరుదేశాల సహకారంలో సాంప్రదాయక రంగాలైన అంతరిక్ష, అణుశక్తి, రక్షణ సాంకేతిక విజ్ఞానాలతోపాటు, వాణిజ్యాన్ని దానికి అనుసంధానిస్తూ ఇరుపక్షాల సహకారం ఇతర బయో టెక్నాలజీ, ఇన్ఫర్మాటిక్స్, నానో టెక్నాలజీ, పర్యావరణ పరిరక్షణ, మందులు, ~~[illegible]~~ వంటి

రంగాలలోనూ శాస్త్ర పరిశోధనా సహకారం విస్తరిస్తున్నది.

—·—

Q: ఇండియా, రష్యా సహకారం వల్ల సాధించిన కొన్ని విజయాలు:

జ: 1. ఇరు దేశాలమధ్య శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఉన్న (Integrated Long Term Programme) సమగ్ర దీర్ఘకాలిక పథకం ప్రపంచంలో గల అన్ని పథకాలలోకి అతి విస్తృతమైన పథకం. దీని క్రింద గత 15 సంవత్సరాలలో దాదాపు 2500 శాస్త్రీయ మార్పిడులు పరస్పరం జరిగాయి.

2. నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన భారతదేశ మందుల పరిశ్రమ, పెద్ద డ్యామ్ల క్రింద రష్యా సహకారం వలన స్థాపించబడినవి.

3. ఇండియా తయారుచేసిన PARAM అనే సూపర్ కంప్యూటర్ను రష్యాలో అకాడమీ ఆఫ్ Institute for Computer-Aided Design లో ఉపయోగిస్తున్నారు.

4. రష్యాలో 1400 కి పైగా స్కూళ్ళలో హిందీని అభ్యసిస్తున్నారు.

5. భారత ప్రాచీన, ఆధునిక సాహిత్యం రష్యన్ భాషలోనికి అనువదింపబడినంతగా మరే విదేశీ భాషలోనికి అనువదింపబడలేదు.

6. గాంధీ మహాత్మునిపై, దక్షిణాఫ్రికాలో ఉన్న రోజుల్లోని సంవత్సరాలలో టాల్‌స్టాయ్ ప్రభావం బాగా ఉండేది.

7. రవీంద్రనాథ్ టాగోర్‌ను రష్యాలో చాలా మంది ఆరాధించేవారు

8. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప పెయింటర్లలో ఒకడైన నికొలాయ్ రోరిక్, ఇండియాలో పర్యటించటమే కాక, హిమాలయాలలో తన నివాసం ఏర్పరుచుకున్నారు.

9. అతని పెద్ద కుమారుడు సహా ఆవిష్కర్త అయిన జార్జి రోరిక్ టిబెటన్ బుద్ధిజంపై అధికారిక గ్రంథాన్ని వ్రాశారు.

10. అతని చిన్న కుమారుడైన స్వెటొస్లావ్ రోరిక్

గొప్ప కళాకారుడు. ఇతడు బెంగుళూరులో
నివసించాడు. ఇతని శతజయంతి
ఉత్సవాలను 2004 లో జరుపుకొనున్నారు.
ఇతని అందమైన చిత్రాలను సాంప్రదాయిక
పాయగా మార్పులను చర్చలు చేసుకుంటున్నారు
ఇండియాలో "అంతర్జాతీయ ఆర్ట్ కళా
స్కూల్" ను ఏర్పాటు చేయనున్నారు.

Q: 2000 లో ఇండియా, రష్యా దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు

జ: ఇండియా - రష్యాల మధ్య ఉన్న చిరకాల చెలిమి కొత్త చిగుళ్లు వేసి వ్యూహాత్మక భాగస్వామ్యంగా పరిణమించటానికి 2000 అక్టోబరులో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత యాత్ర గట్టి పునాది వేసింది. ప్రతి ఏటా క్రమం తప్పక అధినాయక సమావేశం జరగాలని అప్పుడే అవగాహన కుదిరింది. రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, రక్షణ, శాస్త్ర-సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో భారత్ రష్యాల పటిష్ఠ భాగస్వామ్య నిర్మాణానికి పుతిన్ యాత్ర గట్టి పునాది వేసింది. కస్టమ్స్, ఇతర నిబంధనలను సరళీకరించి, క్రమంగా సుంకాలు తగ్గించి, సుంకేతర అవరోధాలు తొలగించి, వాణిజ్యానికి కొత్త ఊపునివ్వాలని నాయకద్వయం నాటి ఢిల్లీ డిక్లరేషన్ ఘనంగా చాటింది.

Q: భారత్-రష్యాల 2003 శిఖరాగ్ర సదస్సు

మాస్కో, నవంబరు 12: అంతర్జాతీయ ఉగ్రవాదంపై ద్వైపాక్షిక, బహుళపాక్షిక వేదికల ద్వారా పోరాడాలని భారత్-రష్యాలు నిర్ణయించాయి. సర్వశక్తులొడ్డి తీవ్రవాదానికి ముకుతాడు వేయాలని కృతనిశ్చయానికి వచ్చాయి. ఉభయదేశాలకు పక్కలో బల్లెంలా తయారయిన తీవ్రవాదం ఆటకట్టించేందుకు పరస్పరం సహకరించుకోవాలని అంగీకారానికి వచ్చాయి. 21వ శతాబ్దంలో ఎదురయ్యే సవాళ్లు, ముప్పును తిప్పికొట్టేందుకు ఒక

సార్వజనీన వ్యవస్థను ఏర్పాటుచేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు భారత్-రష్యాలు బుధవారం ఒక సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశాయి. జమ్మూకాశ్మీర్లో తీవ్రవాదులపై భారతదేశం చేస్తున్న పోరాటానికి రష్యా మద్దతు తెలిపింది. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదానికి అంతం పలకాలన్న భారత వాదనతో అది ఏకీభవించింది. భారత ప్రధానమంత్రి వాజ్‌పేయి, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు క్రెమ్లిన్‌లో బుధవారం దాదాపు 40 నిముషాలసేపు చర్చలు జరిపారు. అనంతరం ప్రపంచ భద్రత, సుస్థిరతలకు విశ్వవ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లు, ముప్పు పేరుతో ఏడు పేజీల సంయుక్త డిక్ల

మైత్రీబం...

రేషన్‌పై సంతకాలు చేశారు. ... సంయుక్త భాగస్వామ్యాన్ని సుస్థి... ఈ డిక్లరేషన్‌తో పాటు శాస్త్ర... రంగం, ద్వైపాక్షిక వాణిజ్యం ... రంగాల్లో సహకారానికి సంబంధి... ఒప్పందాలపై కూడా రెండు దే... కాలు చేశాయి. ఇందులో హై... భూకంపాల పరిశోధన కేంద్రాన్ని... చేసే అవగాహన ఒప్పందం, ... ప్రభుత్వం, టటారిస్థాన్ రిపబ్లిక్...

తీవ్రవాదంపై ఐక్యపోరు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చామన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై పోరులో ద్వంద్వ ప్రమాణాలు విడనాడాలని సంయుక్త డిక్లరేషన్ పిలుపునిచ్చింది. తీవ్రవాదాన్ని పూర్తిగా తిరస్కరించాలని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని కట్టడి చేసేందుకు ఉద్దేశించి భద్రతామండలి తీర్మానాన్ని అమలుచేయాలని, తీవ్రవాదులు భారీ విధ్వంసానికి కారణమయ్యే ఆయుధాల్ని సమకూర్చుకోకుండా అడ్డుకోవాలని... ఇలా వివిధ అంశాల్ని డిక్లరేషన్ ప్రస్తావించింది. పలు అంతర్జాతీయ అంశాల్లో భారత్-రష్యాల వైఖరి ఒకేలా ఉందని పుతిన్ తెలిపారు. పాకిస్థాన్‌తో సంబంధాల మెరుగుకు వాజ్‌పేయి చేపట్టిన చర్యలకు పుతిన్ మద్దతు పలికారు. "మా ప్రాంతంలో తీవ్రవాద ముప్పునకు సంబంధించిన సమాచారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడానికి, విశ్లేషించడానికి రెండుదేశాల సంయుక్త వర్కింగ్ గ్రూపు పనిచేస్తోంది. ఈ

నేపథ్యంలోనే ఉభయదేశాలకు ఆందోళన కలిగించే అంశాలపై చర్చించాం" అని పుతిన్ వివరించారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై పోరులో ఐక్యరాజ్యసమితి పాత్ర కీలకం కావాలని వాజ్‌పేయి, పుతిన్‌లు నొక్కిచెప్పారు. వాజ్‌పేయితో చర్చలు రెండుదేశాల ద్వైపాక్షిక సంబంధాల పురోగతి దిశగా అత్యంత కీలకమైనవని పుతిన్ అభిప్రాయపడ్డారు. వచ్చే ఏడాది తమ దేశానికి రావాలని పుతిన్‌ను వాజ్‌పేయి ఆహ్వానించారు. దీనికి పుతిన్ అంగీకరించారు. పర్యటన తేదీలను రెండుదేశాల విదేశాంగశాఖలు ఖరారుచేస్తాయి. భారత్-రష్యాల మధ్య విమాన సర్వీసుల సంఖ్యను పెంచడం ద్వారా ఉభయదేశాల ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని వాజ్‌పేయి అభిప్రాయపడ్డారు. దీంతో విమాన సర్వీసుల సంఖ్యను పెంచడానికి ఉభయదేశాలు అంగీకరించాయి. ప్రస్తుతం ఢిల్లీ నుంచి వెళుతున్న ఐదు విమానాలకు తోడు మరో ఐదు విమానాలను ముంబాయి నుంచి నడపడానికి నిర్ణయానికి వచ్చారు. భారత్-రష్యాల మధ్య రక్షణ సహకారం కొత్త పుంతలు తొక్కుతోందని వాజ్‌పేయి తెలిపారు. రష్యా సహకారంతో నిర్మితమవుతున్న కుడంకుళం అణువిద్యుత్ కేంద్రం పనులు చురుగ్గా సాగుతున్నాయని వాజ్‌పేయి తెలిపారు. ఇంధనరంగంలో మరింత సహకారాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇరాక్, సిరియా, అఫ్గనిస్థాన్, దక్షిణాసియాల్లో పరిస్థితిపై వాజ్‌పేయి, పుతిన్‌లు చర్చించారు. ఇరాక్ సార్వభౌమాధికారాన్ని సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించాలని ఇరువురు నేతలు గట్టిగా కోరారు. వీరి మధ్య శిఖరాగ్ర చర్చల తర్వాత రెండుదేశాల ప్రతినిధి బృందాల మధ్య చర్చలు జరిగాయి. భారత జాతీయ భద్రతా సలహాదారు బ్రజేశ్ మిశ్రా కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు.

ఒప్పందాలివే...

సంయుక్త డిక్లరేషన్‌తో పాటు భారత్-రష్యాలు కుదుర్చుకున్న ఒప్పందాలు ఇలా ఉన్నాయి.

- ★ భూకంపాలపై పరిశోధనకు హైదరాబాద్‌లో భారత్-రష్యా కేంద్రం ఏర్పాటు
- ★ వాణిజ్య, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో సహకారానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రష్యా సమాఖ్యలోని టటారిస్థాన్ రిపబ్లిక్ ప్రభుత్వాల మధ్య ఒప్పందం
- ★ శాంతియుత ప్రయోజనాల కోసం అంతరిక్ష వినియోగం, పరిశోధనకు ఉద్దేశించి ఇస్రో, రష్యా అంతరిక్ష సంస్థల మధ్య అవగాహన
- ★ భారత శాస్త్ర సాంకేతిక శాఖ, రష్యా సైన్సెస్ అకాడమీల మధ్య శాస్త్ర సహకారం, శాస్త్ర విషయాల పరస్పర మార్పిడి
- ★ గ్యాస్ హైడ్రేట్ అధ్యయనాల కోసం శాస్త్ర సాంకేతిక కేంద్రం ఏర్పాటు
- ★ భారత జాతీయ శాస్త్ర అకాడమీ, రష్యా సైన్సెస్ అకాడమీల మధ్య పరస్పర సహకారం
- ★ పుతిన్ గతంలో భారతదేశాన్ని సందర్శించిన సందర్భంగా సంతకాలు చేసిన సంయుక్త ఆర్థిక ప్రకటన అమలుకు ప్రతిపాదించిన చర్యలపై సంయుక్త నివేదిక తయారు
- ★ ద్వైపాక్షిక దౌత్యపత్రాల సంయుక్త ముద్రణకు ప్రొటోకాల్ అమలుచేయడం
- ★ రెండుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల్ని ప్రోత్సహించేందుకు రష్యా విదేశీ వాణిజ్య బ్యాంకు, భారత ఎగ్జిమ్‌బ్యాంకుల మధ్య అవగాహన

మతోన్మాదం కలగలిసిన తీవ్రవాదం భారత్, రష్యాల ఐక్యత, ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాలకు చేటుతెస్తోందని వాజ్‌పేయి అభిప్రాయపడ్డారు. తీవ్రవాదం, భారీ విధ్వంసానికి కారణమయ్యే ఆయుధాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా... ఈ మూడింటి మధ్య లింకును విడగొట్టాలని పిలుపునిచ్చారు. తన గౌరవార్థం పుతిన్ బుధవారం రాత్రి ఇచ్చిన విందులోనూ, బుధవారం ఉదయం రష్యా సైన్స్ అకాడమీని ఉద్దేశించి చేసిన ప్రసంగంలోనూ వాజ్‌పేయి ఈ వ్యాఖ్యలు చేశారు. తీవ్రవాదంపై పోరులో భారత వైఖరికి మద్దతిస్తున్న రష్యాను ఆయన అభినందించారు.

Q: "గోర్ష్కోవ్ డీల్" ను గురించి తెల్పుము.

జ: అడ్మిరల్ గోర్ష్కోవ్ అని పిలువబడే విమాన వాహక నౌక (aircraft carrier) కొనుగోలుకు సంబంధించి ~~ఒప్పందం~~ 2004 జనవరిలో $1.5 బిలియన్ల ఇండియా, రష్యాలతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇది ఇంతవరకు జరిగిన వాటన్నింటికంటే పెద్ద రక్షణ కొనుగోలు. ఈ నౌకతో పాటు మిగ్-29కె యుద్ధ విమానం, ఇంకా ఇతర వ్యవస్థలు (టార్పెడో ట్యూబులు, క్షిపణి వ్యవస్థలు, ఫిరంగి వాహనాలతో సహా) ఈ కొనుగోలు ఒప్పందంలో భాగమే. దీనితో భారతీయ రక్షణ పరికరాల సరఫరాలో రష్యా తన అగ్రస్థానంలో కొనసాగనున్నట్లయింది. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఈ విమాన వాహకనౌకను విస్తృతంగా ఆధునీకరణ చేస్తారు. భారతదేశానికి చెందిన ఏకైక విమాన వాహక నౌక ~~స్థానంలో~~ అయిన INS విరాట్ స్థానాన్ని గోర్ష్కోవ్ 2008లో ఆక్రమిస్తుంది. ~~2008~~ ఈ ఒప్పందం ఇండో-రష్యా రక్షణ రంగం సహకారంలో మరొక మైలురాయి. 2004 మార్చిలో లాంఛనంగా రష్యా దీనిని భారత్‌కు అందజేసింది.

25-7-04

ఇండో-బంగ్లాదేశ్ సంబంధాలు

1971 లో ఇండియా-పాకిస్తాన్ యుద్ధ ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పడిన తర్వాత ఇండియా-బంగ్లాదేశ్‌ల మధ్య ~~సంబంధాలు~~ అభద్రతాభావం, అపనమ్మకం కారణాల వల్ల సత్సంబంధాలు నెలకొనక పోయినను, ఇటీవల కాలంలో ఈ ద్వైపాక్షిక సంబంధాలలో మెరుగుదల కనబడుతోంది.

1971 డిసెంబర్‌లో మొదటి ఇండో-బంగ్లాదేశ్ ఒప్పందం భారత ప్రధాని ఇందిరా గాంధీ, ~~ఆ~~ బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడు నజ్రుల్ ఇస్లాం మధ్య కుదిరింది. బంగ్లాదేశ్ యొక్క ప్రాదేశిక సమగ్రతను పరిరక్షిస్తానని ఇండియా ప్రకటన చేసింది. ఆ దేశానికి నిలదొక్కుకొనేందుకు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని, దాని అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోనని భారత్ హామీ ఇచ్చింది. అంతర్జాతీయంగా ఇండియా చేసిన కృషి కారణంగా అవామీ లీగ్ నాయకుడైన షేక్ ముజిబుర్ రెహ్మాన్‌ను పాకిస్తాన్ చెర నుండి విడుదల చేసింది.

1972 మార్చినాటికి భారత్ సేనలను బంగ్లాదేశ్ నుండి ఉపసంహరించటం జరుగవలుందని భారత్ పేర్కొంది.

1972 మార్చిలో శ్రీమతి ఇందిరా గాంధీ బంగ్లాదేశలో (ఢాకా) పర్యటన జరిపినప్పుడు 25 సం॥ పాటు అమలయ్యే మైత్రి, శాంతి ఒప్పందం కుదిరింది. హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని పోటీకి, వివాదాలకు అతీతంగా ఉంచాలని, అణ్వస్త్ర రహిత ప్రాంతంగా ఉంచాలని ప్రకటించారు. శాశ్వత ఉభయ నదులపై సంయుక్త నదుల కమీషన్ ను ఏర్పాటు చేశారు. ఇరు దేశాలు పంచుకుంటున్న నదులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటం దీని ఉద్దేశ్యం. 1972 మార్చిలోనే స్వల్పకాలిక సమగ్ర వర్తక ఒప్పందం ఇరుదేశాల మధ్య కుదిరింది. దీని ప్రకారం ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దు కిరువైపుల 16 కి.మీ. దూరం వరకు సుంకములేని ప్రాంతంగా ప్రకటించబడింది. ఈ విధంగా బంగ్లాదేశ్ ఏర్పడిన తొలి సంవత్సరాలలో ద్వైపాక్షిక సంబంధాలు స్నేహపూర్వకంగా

సమకాలీన ధోరణులలోనే ఉన్నాయి. కాని ఈ ధోరణి (49)
స్వల్పకాలమే కొనసాగి, ముజిబుర్ రహమాన్
హత్య అనంతరం ఈ వైఖరి మారిపోయి ఇరు
దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

ఫరక్కా బ్యారేజి(1), గంగా జలాల పంపిణీ(2),
సరిహద్దు వివాదాల(3) ఉద్రిక్తతలు ద్వైపాక్షిక సంబంధాలకు
అవరోధాలుగా నిలిచాయి. 1975 లో ఇండియా
ఫరక్కా బ్యారేజిని ప్రారంభించిన తరువాత లీన్ సీజన్లో
బంగ్లాదేశ్‌లోకి గంగా ప్రవాహం తగ్గిపోయింది.
అయితే మొరార్జీదేశాయి హయాంలో గంగా జలాల
పంపిణీ ఒప్పందం 1977లో కుదిరింది. ఇది
1982 లో అంతం కాగా 1996 వరకు పొడిగింపు
చేస్తూ పోవటం జరిగింది. 1996 లో గంగా జలాల
పంపిణీ ఒప్పందం (భావి 30 సంవత్సరాలకు) కుదుర్చుకో
బడింది.

న్యూమూర్ ద్వీపం (2) సరిహద్దు వివాదం
ఇంకా పరిష్కరింపబడక ఉంది. తీన్ బీఘా
కారిడార్ సమస్యపై ఇందిరా గాంధీ - H.M. ఎర్షాద్‌ల
మధ్య ఒక ఒప్పందం 1982 కుదిరినా అది
అమలుకు నోచుకోక పోవడంలో ఆ సమస్య
అపరిష్కృతంగానే ఉంది.

ఇండియా యొక్క ఈశాన్య ప్రాంతంలోని అక్రమ వలసదారులకు బంగ్లాదేశ్ ప్రోత్సాహం కల్పించడం కూడా సమస్యను సృష్టించింది. అలాగే, ఈశాన్య సెవెన్‌సిస్టర్స్ సరిహద్దుల-వెంట అక్రమ వలసలను ఇండియా ప్రభుత్వం చర్చల్లో బంగ్లా కినుక వహించింది.

త్రిపురలో తలదాచుకున్న చక్మాలు

శరణార్థుల సమస్య పరిష్కారం పై కూడ ఇరుదేశాలు ఒక అంగీకారానికి రాలేకపోయాయి. ఈ సమస్యపై చర్చలు జరిగి 1994 ఫిబ్రవరి-నాటికి 5200 మంది శరణార్థులు బంగ్లాదేశ్-లోని చిట్టగాంగ్ కొండ ప్రాంతాలకు తిప్పి పంపివేయబడినారు. ఇంకా దాదాపు 50,000 చక్మా శరణార్థులను తిప్పి పంపవలసి ఉంది. అయితే [illegible] హిందూ శరణార్థులు, ఇంకా ఇతర పౌరులు బంగ్లాదేశ్‌లోని మతఛాందసులు, ఉగ్రవాదుల చేతిలో అవమానాలు, హింసకు గురికావడం భారతదేశ ఆగ్రహం తెప్పించింది. 2001లో సరిహద్దు భద్రతా దళాల నడుమ

అధికారంలోను బంగ్లాదేశ్ చేరపడం వలన ద్వైపాక్షిక సంబంధాలు కొంత బెడిసినాయి.

NDA ప్రభుత్వ హయాంలో విదేశాంగ మంత్రి జస్వంత్ సింగ్ ఢాకాను సందర్శించి సరిహద్దు సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నించారు. 1974 ఒప్పందాన్ని ఆర్థిక రంగంలో ప్రాముఖ్యం చేసేందుకు అంగీకరించారు. ఇండో-బంగ్లాదేశ్ సంబంధ, వాణిజ్యకోసం వాణిజ్య, ఆర్థిక సహకారం విస్తృతి చేసేందుకు కృషి చేస్తోంది. ఎగుమతి చేసిన వస్తువులపై ఇండియా, బంగ్లాదేశ్‌లు ప్రాముఖ్యలుగా జరిగేందుకు సుంకం తగ్గించింది, ఇంకా సహకరించేందుకు సుముఖత వ్యక్తపరచింది. ఇండియా-బంగ్లాదేశ్‌లు రెండూ BIMSTEC లో సభ్యులనే విషయం గుర్తు గమనార్హం.

ఇండియాలో ఇటీవల మన్మోహన్ సింగ్ నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇరు పక్షాల మధ్య సంబంధాలు మెరుగుపడేందుకు చర్యలు తీసుకుంటున్నది.

ఆ సమస్యల ను పరిష్కరించేందుకు నేరుగా
(ప్రయత్నాలు చేస్తానని వాగ్దానించింది.
బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి మొహమ్మద్ ఖాన్
ఢిల్లీ సందర్శించి, మన విదేశాంగ మంత్రి)
నట్వర్ సింగ్ తో చర్చలు జరిపి, గత 32
సంవత్సరాలుగా వీడని అనుమానాలను నివృత్తి చేసు-
కోవాలంటే విశ్వాసాన్ని పెంచడం అవసరం.
ముందున్న సమస్యలు అక్రమ వలసలు, మాదక
ద్రవ్యాలు ఉగ్రవాదం లాంటి పరిష్కరించాలని కలసి పనిచేయటం
సంకల్పించారు. ఈ సందర్శన వల్ల మంచి
ఫలితం వచ్చింది బంగ్లాదేశ్ నుంచి ఢిల్లీకి
సమాచారాన్ని అందించి పైఠ్రైన్
బంగ్లాదేశ్ సరిహద్దుల గుండా
వీసా లేకుండా ప్రవేశం ఆపటం. ఇరు
దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో కొత్త
శకం మొదలైంది. దీని ద్వారా అనేక
సరిహద్దు సమస్యలు[1], నదీ జల సంధానం[2],
వాణిజ్య లోటు సమస్య[3], చొరబాటు[4]
ఉగ్రవాద వ్యాప్తి మొదలైన సమస్యలను
త్వరిత పరిష్కరించేందుకు ఇరుదేశాలు విశాల
దృక్పథంతో చొరవ చూపాల్సిన అవసరం ఉన్న
ఉంది.

పిరదివా, బొరైబారి

ఇండో- బంగ్లాదేశ్ సరిహద్దు నిర్దిష్టంగా గీయబడిలేదు. ఇరువైపులా ఎన్నో ప్రాంతాలు సరైన ఆధీనంలో లేవు. పిరదివా, బొరైబారి లలో జరిగిన ఘర్షణలు సరిహద్దు సమస్య తక్షణమే పరిష్కరించబడవలసిన ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి.

26.7.04

ఇండో-నేపాల్ సంబంధాలు

ఇండియా, నేపాల్ దేశాలకు ఉమ్మడి చారిత్రక, సాంస్కృతిక బంధాలు ఉన్నప్పటికీని, ఇరు పక్షాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఎంతో సజావుగా లేవు.

1 నేపాల్‌తో ఇండియా సంబంధాలు చాలావరకు నేపాల్‌లో ఉన్న దేశీయ ప్రభుత్వం యొక్క స్వభావంపై ఆధారపడి ఉంటాయి. ఇండియా చాలా కాలంగా, నేపాల్‌లో ప్రజాస్వామ్యం తిరిగి నెలకొల్ప-బడేందుకు అక్కడి రాజకీయ పక్షాలకు మద్దతు ఇస్తూ వస్తోంది. నేపాల్‌లోని రాచరిక ప్రభుత్వానికి ఇది సహజంగానే ఆగ్రహం కలిగి, అది ఇండియాకు వ్యతిరేకంగా ఉన్న పాకిస్తాన్-చైనా కూటమికి మద్దతు ఇచ్చింది. 1962 లో ఇండో-చైనా యుద్ధం సంభవించినప్పుడు ఇండో-నేపాల్‌ల మధ్య అక్రమ వ్యాపారం బాగా జరిగింది. నేపాల్ భౌగోళికంగా చుట్టూ భూమిచే ఆవరించబడి ఉండటం వల్ల, బయటి ప్రపంచంతో కమ్యూనికేషన్లకు గాని, వర్తకానికి గాని ఇరుగు పొరుగు దేశాలపై పూర్తిగా ఆధారపడి ఉంది. ఇండియా నేపాల్‌కు

ఆర్థిక పరంగాను, ఇతర రంగాలలో అభివృద్ధికి చెప్పుకోదగినంత సహాయ సహకారాలను అందించింది. నేపాల్ ప్రైమరీ ఉత్పత్తులు వంటివి ఆర్థికాలు, సుంకాలు లేకుండానే ఇండియాకు మార్కెట్ ప్రవేశించే అవకాశాన్ని ఇండియా కల్పించింది.

4 [1990లో నేపాల్లో ప్రజాస్వామ్యం నెలకొల్పబడటంతో ఇరు పక్షాల మధ్య రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సహకారానికి బాటలు ~~వేసింది~~ సుగమం అయింది. ⊗ ఇరు పక్షాల మధ్య ఆర్థిక సంబంధాలు మెరుగుపడిందుకు 1990లో వర్తకపు, రవాణాకు సంబంధించిన (transit) సంబంధించిన ఒప్పందాలు చేసుకోబడ్డాయి. 1995, 1996 లలో నేపాల్ ప్రధాని భారత్ లో పర్యటించారు. × మహాకాళి నది సమగ్రాభివృద్ధికి, దాని నుండి నీరు, విద్యుత్ పంపకానికి (ఇరు దేశాల మధ్య) తెలుగా 1996 ఫిబ్రవరిలో చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేయబడినాయి.] 4

2 [నేపాల్ చైనా, పాకిస్తాన్ ల వైపు మొగ్గు చూపడం ఇండో-నేపాల్ మధ్య సామరస్య సంబంధాలకు గండి కొట్టే విధంగా ఉంది. ఉదాహరణకు 1980 దశకం ప్రారంభంలో నేపాల్

⊕ 1970లో నేపాల్ ప్రధాన మంత్రి భారత్ పర్యటన సందర్భంగా.

తన అధికారులను ఎలక్ట్రీ శిక్షణ కోసం చైనా, పాకిస్తాన్ దేశాలకు పంపింది. కేవలం ఇండియా నుంచి లేదా ఇండియా ద్వారా మాత్రమే నేపాల్ ఆయుధాలు దిగుమతి చేసుకోవాలనే నిబంధన గల 1950 ఒప్పందాన్ని అతిక్రమించి, నేపాల్ 1988లో విమాన వ్యతిరేక తుపాకులను (anti-aircraft guns) చైనా నుంచి దిగుమతి చేసుకున్నది. పి.ఎస్.పి. ఏజెంట్లను

ఆచితూచి అడుగేయాలి

జూన్ 14, 2004

అది 2000వ సంవత్సరం... డిసెంబరు నెల. నేపాల్ అన్నా, నేపాలీలన్నా తనకు అసహ్యమని బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ అన్నట్లు ఓ నేపాలీ పత్రికలో వచ్చిన వార్త కార్చిచ్చు రేపింది. నేపాల్లో దాదాపు 20 రోజులపాటు భారత వ్యతిరేక ప్రదర్శనలు వెల్లువెత్తాయి. హృతిక్ రోషన్ సినిమాలు ప్రదర్శితమవుతున్న సినిమాహాళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. అలాంటి వ్యాఖ్యేదీ చేయలేదని హృతిక్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పినా.. విధ్వంసకాండ యథేచ్ఛగా కొనసాగింది. ఆందోళనకారుల హింస, పోలీసు కాల్పుల్లో దాదాపు పది మంది బలయ్యారు. వామపక్ష పార్టీలు జరిపిన బంద్ కారణంగా రెండు రోజులు జనజీవనం స్తంభించిపోయింది. ఒక పత్రికలో వచ్చిన చిన్న వార్త ఇంతటి విధ్వంసానికి కారణం కావడాన్నిబట్టి– భారత్ పెద్దన్న పాత్ర పోషిస్తోందన్న భావన నేపాలీ పార్టీల్లోను, కొందరు నేపాలీల్లోను గూడు కట్టుకుని ఉందని, అది వారిలో ఆగ్రహానికి కారణమవుతోందని స్పష్టమవుతోంది. నేపాల్ విషయంలో భారత్ ఎంతో ఆచితూచి అడుగులేయాల్సి ఉంటుందన్నది నాటి ఉదంతం నేర్పుతున్న పాఠం.

భారత్- నేపాల్ సంబంధాలు

భారత కొత్త విదేశాంగ మంత్రి నట్వర్ సింగ్ ఇటీవలే నేపాల్‌లో పర్యటించారు. ద్వైపాక్షిక సంబంధాల పటిష్ఠతతోపాటు.. నేపాలీ రాజకీయాలపైనా ఆయన తన పర్యటన సందర్భంగా దృష్టిపెట్టారు. నేపాల్ విజ్ఞప్తిని పురస్కరించుకొని ఆ దేశానికి ఉదారంగా ఆర్థిక సాయం చేసేందుకూ హామీ ఇచ్చారు. మరి ఎలాంటి విమర్శలకూ తావులేని రీతిలో నేపాల్‌కు సాయం చేయడమెలా? ఈ విషయంలో మనకున్న పరిమితులేమిటి? గుర్తెరగాల్సిన అంశాలేమిటి?

నట్వర్ సింగ్ తన పర్యటన సందర్భంగా నేపాల్‌కు మరింత దగ్గరయ్యేందుకు ప్రయత్నించారు. వ్యాపార, ద్వైపాక్షిక అంశాలతోపాటు నేపాల్‌లోని ప్రస్తుత రాజకీయ, భద్రతా పరిస్థితిపైనా ఆయన అక్కడి నేతలతో విస్తృతంగా చర్చించారు. సానుకూల ప్రకటనలు, ఉదారంగా హామీలు ఇవ్వడం ద్వారా నేపాలీల మనస్సు గెలుచుకునే ప్రయత్నం చేశారు. నేపాల్ అడిగిందే తడవుగా.. ఉదారంగా ఆర్థిక సాయం చేసి, ఆర్థికాభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో మావోయిస్టుల హింసను అరికట్టడంలో నేపాల్‌కు సహకరిస్తామని, ఆ దేశ సైన్యం బలోపేతానికి తోడ్పడతామని చెప్పారు.

నేపాల్‌కు ఆర్థికంగాను, సైనికపరంగాను సాయంచేసే శక్తి మనకు ఉందనడంలో సందేహం లేదు. ఆ సాయాన్ని ఎలాంటి విమర్శలకూ తావులేని రీతిలో చేయడమే అత్యంత కీలకం. ఎందుకంటే నేపాల్ ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా రెండు.. ఒకటి రాజకీయ అస్థిరత, రెండోది మావోయిస్టు తిరుగుబాటుదారుల హింసాకాండ. అక్కడి రాజకీయ అస్థిరత మనపై పరోక్ష ప్రభావం చూపిస్తుండగా.. మావోయిస్టుల బెడద మాత్రం ప్రత్యక్షంగా ఇబ్బంది పెడుతోంది. భారత్-నేపాల్ మధ్య రాకపోకలపై ఎలాంటి ఆంక్షలు లేని నేపథ్యంలో.. నేపాల్ రాజకీయ పరిణామాల ప్రభావం భారత్‌పైనా, భారత్‌లో పరిణామాల ప్రభావం నేపాల్‌పైనా పడటం సహజమే. ఇక మావోయిస్టుల విషయానికొస్తే.. ముఖ్యంగా బీహార్, జార్ఖండ్, ఒరిస్సాలలో వారి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. స్థానిక వామపక్ష తీవ్రవాద సంస్థలతో కలిసి వారు పెద్దయెత్తున హింసాకాండకు దిగుతున్నారు. నేపాల్‌లోనైతే మావోయిస్టుల దురాగతాలకు అంతే లేకుండా పోతోంది. 1996 నుంచి అక్కడ జరుగుతున్న పోరులో 9500 మందికిపైగా మరణించారు. దాదాపు 100 కోట్ల డాలర్ల మేర ఆస్తి నష్టం సంభవించింది. ప్రస్తుతం నేపాల్‌లోని దాదాపు 40% భూభాగం తిరుగుబాటుదారుల అధీనంలోనే ఉందంటే అతిశయోక్తి కాదు. మావోయిస్టులు భారత్‌పై తమ ఆగ్రహాన్ని నేరుగానే వ్యక్తంచేస్తున్నారు. సైనిక పరిజ్ఞానం, ఆర్థిక సాయం అందించే పేరిట నేపాల్ విషయాల్లో భారత్ అనవసర జోక్యానికి దిగుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నేపాల్ రాజకీయాల్లో వేలుపెడుతూ భారత్ పెద్దన్న పాత్ర పోషిస్తోందన్న అభిప్రాయం కొందరు సాధారణ నేపాలీలోను ప్రబలుతోంది. ఇప్పటికే ప్రజాస్వామ్య పునరుద్ధరణ డిమాండ్‌తో రాజరికానికి వ్యతిరేకంగా ఆ దేశంలో తీవ్రస్థాయి నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ నిరసనల నేపథ్యంలో.. గతంలో తానే సాగనంపిన షేర్‌బహదూర్ దేవ్‌బాను రాజు జ్ఞానేంద్ర తిరిగి ప్రధానిగా నియమించారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లోగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామనీ హామీ ఇచ్చారు. అయినా నిరసన జ్వాలలు చల్లారలేదు. శాంతి చర్చలకు రావాల్సిందిగా దేవ్‌బా చేసిన తాజా విజ్ఞప్తిని ఏ మాత్రం పట్టించుకోకుండా మావోయిస్టులు తమ నరమేధాన్ని కొనసాగిస్తున్నారు. భద్రతాపరంగా, రాజకీయంగా ఇంతటి అస్థిర పరిస్థితులున్న సమయంలో నట్వర్ నేపాల్ పర్యటనకు వెళ్లడాన్నే పలువురు దౌత్యపరిశీలకులు తప్పుబడుతున్నారు. నట్వర్ నేపాల్‌లో అడుగుపెట్టడానికి కొద్ది రోజుల ముందు మాత్రమే దేవ్‌బా ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన వెళ్లేసరికి అక్కడ ఇంకా మంత్రివర్గాన్ని కూడా ఏర్పాటు చేయలేదు. గత ఏడాది సూర్య బహదూర్ థాపాను నేపాల్ ప్రధానిగా రాజు ప్రకటించిన సమయంలో భారత మాజీ ప్రధాని చంద్రశేఖర్, భారత మాజీ రాయబారి కె.వి.రాజన్‌లు ఆ దేశంలోనే ఉన్నారు. థాపా నియామకం వెనుక భారత ప్రమేయముందనడానికి ఆ సమయంలో వీరక్కడ ఉండటమే నిదర్శనమంటూ అప్పట్లో నేపాల్ మీడియాలో వార్తలు వెల్లువెత్తాయి. ఇప్పుడు దేవ్‌బాను మళ్లీ తెరపైకి తేవడం వెనుక కూడా భారత పరోక్షప్రభావముందన్న వాదనలున్నాయి.

తాజాగా నేపాలీ భారతీయులపై హింస పెచ్చరిల్లడం మరో ఆందోళనకరమైన అంశం. సాయంపై నట్వర్ ఇచ్చిన హామీల మూలంగానే వారు భారతీయుల్ని లక్ష్యంగా ఎంచుకుంటున్నారని చెప్పలేకపోయినా.. భారత్ అనవసరంగా జోక్యం చేసుకుంటోందని మావోయిస్టులు, నేపాలీలు భావించే రీతిలో మనం వ్యవహరించడం మాత్రం సరికాదు. పెద్దన్న పాత్ర పోషిస్తున్నామన్న విమర్శలకు తావులేని రీతిలో మనం వ్యవహరించాలి. మన సాయం.. అటు ఆర్థికాంశాలకు, సైనిక ఆధునికీకరణకు, ఎన్నికల నిర్వహణలో సహకారానికి పరిమితం కావాలి. అక్కడి రాజకీయ ప్రక్రియలో మన ప్రత్యక్ష ప్రమేయానికి ఏ మాత్రం తావుండకూడదు. అదే సమయంలో భారత్‌లోనూ సమస్యలు సృష్టిస్తున్న మావోయిస్టులకు ముకుతాడు వేసే దిశగా ఇప్పటికే అందిస్తున్న సాయాన్ని మరింతగా పెంచాలి.

– కోరే నాగసుధాకర్

~~కొంత - కాల~~

నేపాల్‌లో రాజకీయ పార్టీలు, రాజరికాలు ఒక అవగాహనకు వచ్చి ఐకమత్యంతో పనిచేస్తే పరిస్థితి త్వరగా చక్కబడే అవకాశం ఉంది. ~~నేపాల్~~

2004 జూన్‌లో భారత విదేశాంగ మంత్రి నట్వర్ సింగ్ నేపాల్ సందర్శించారు 5

ఈ వార్తకు విశ్లేషణ: ముందు పేజీలో ఉన్న ఈ వార్త పేపర్ కటింగ్‌లో ఉంది.

27.7.04

ఇండో - టర్కీ సంబంధాలు

1947లో స్వతంత్ర భారతం అవతరించిన తరువాత

ప్రచ్ఛన్న యుద్ధం నీలి నీడలలో ఇండియాకు, టర్కీకి ద్వైపాక్షిక సంబంధాలు అంతగా లేవు. 1950లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1950లో అంకారా సందర్శించి విద్య, సాంస్కృతిక, శాస్త్ర రంగాలలో సహకారానికి ఒప్పందాలపై సంతకాలు చేశారు. 1960లో నెహ్రూ టర్కీని సందర్శించారు. 1962లో చైనాతో ఇండియాకు యుద్ధం సంభవించినప్పుడు టర్కీ తనకు "మౌంటెన్ గన్స్" (mountain guns)ను పాకిస్తాన్ అభ్యంతరం పెట్టినా లెక్కచేయకుండా సరఫరా చేసింది. 1968 టర్కీ విదేశాంగ మంత్రి భారత్ సందర్శించారు.

1988లో రాజీవ్ గాంధీ టర్కీని సందర్శించగా

టర్కీ ఇండియాకు ఒక రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టు పనిని అప్పగించింది. 1989లో ఆ దేశ అధ్యక్షుడు మన దేశాన్ని సందర్శించారు. అప్పటి నుంచి ఇరు దేశాల అత్యున్నత స్థాయిలో సందర్శనలు జరుగుతున్నాయి. 1993లో భారత ప్రెసిడెంట్

శంకర్ దయాళ్ శర్మ టర్కీ సందర్శించి, 1995లో టర్కీ ప్రెసిడెంట్ భారత్ సందర్శించారు. 1998లో భారత అధ్యక్షుడు K.R. నారాయణన్ టర్కీని సందర్శించి, 2000లో టర్కీ ప్రధాని బులెంట్ ఎసెవిట్, ఇండియాను సందర్శించారు. 2001లో ఇండియా హోం శాఖ మంత్రి ఎల్.కె. అద్వానీ టర్కీ సందర్శించారు.

ఆర్థిక రంగంలో ఇండియా టర్కీల మధ్య

పెక్కు ఒప్పందాలు కుదుర్చుకోబడ్డాయి. 1973లో మొదటి ద్వైపాక్షిక వర్తక ఒప్పందం కుదుర్చుకోబడింది. 1983 సంయుక్త ఆర్థిక కమీషన్ ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. 1986లో పౌర విమాన యాన ఒప్పందం, 1995లో రెండుసార్లు పన్ను పడకుండా నివారించేందుకు, శాస్త్ర సాంకేతిక రంగంలోను ఒప్పందాలు కుదిరాయి. 1998లో ద్వైపాక్షిక పెట్టుబడుల ప్రోత్సాహానికి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధానికి, శాస్త్ర-సాంకేతిక రంగంలో సహకారానికి, వాణిజ్య సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికి ఒప్పందాలు

చేసుకోబడ్డాయి. 2000లో టర్కీ ప్రధాని భారత్ సందర్శించినప్పుడు వ్యవసాయం, అనుబంధ రంగాలలో సహకారానికి ఎమ్.ఓ.యు సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందం పై

1996లో, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమల రంగంలోను, అనుకున్నని గొంతు ఆటల ప్రయోజనాలను పొందేటందుకు, రక్షణ రంగంలో సహకారానికి వర్కింగ్ గ్రూప్‌లు ఏర్పాటు చేయబడ్డాయి.

(ప్రైవేట్ కార్పొరేట్ సెక్టార్‌లో ఇండియా-టర్కీల సహకారం అవసరము, అభివృద్ధి కార్యకలాపాలకే కాక, ఆసక్తి ఉన్న మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచేందుకు, ఆధునీకరణ (రైల్వేలు, హైవేస్, నిర్మాణం, శక్తి మొ॥) విస్తరించాలని నిర్ణయించారు.)

(2003 లో ద్వైపాక్షిక సంబంధాలలో ఎంతో పురోగతి కన్పించింది. 2003 సెప్టెంబర్‌లో ప్రధాని వాజపేయి టర్కీ సందర్శన సఫలమైంది. 2003 సెప్టెంబర్ నుండి టెర్రరిజం వ్యతిరేక వాదం పై సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేయడానికి అంగీకారం కుదుర్చుకున్నాయి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధానికి, సైన్స్ & టెక్నాలజీ రంగంలో సహకారానికి కూడా

ఇతర దేశాలు సహాయాలు అందుకుంటున్నాయి.

ఇలా దేశాలన్నీ సాఫ్ట్‌వేర్ రంగంలో సహకారానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ప్రస్తుతం ద్వైపాక్షిక వర్తకం విలువ $ 650 మిలియన్లు కాగా 2006 నాటికి దీనిని ఒక బిలియన్ డాలర్ల స్థాయికి పెంచాలని నిర్ణయించారు. [భారత్ కి మరింత ఉన్నతస్థాయి మానవ వనరుల అభివృద్ధి చేసే సామర్థ్యం ఉంది. భారత్ I.T. రంగంలో ప్రఖ్యాతి పొందింది.] సెంట్రల్ ఆసియాలో చమురుపై ప్రైవేట్ సంస్థలను, పశ్చిమ ఆసియాలో చమురు అన్వేషణలను ఇతర దేశాల చమురు కంపెనీలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయి.

28.7.04

ఇండియా - ఇ.యు సంబంధాలు

ప్రచ్ఛన్న యుద్ధానంతరం ఐరోపా రాజ్యాలలోని ఇ.యు. భావనను ఇండియా మద్దతు తెల్పింది. దానికి ఇ.ఇ.సి. (European Economic Community) ఏర్పడిన నాటినుంచి దానితో సంబంధాలనేర్పరుచుకొను ఇండియా ప్రయత్నించింది.

1962 లోనే ఇండియా EEC తో దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకుంది. జూట్, కొబ్బరిపీచు (coir) లపై ఇండియా ద్వైపాక్షిక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 1973 లో EEC తో ఇండియా వాణిజ్య సహకార ఒప్పందాన్ని (CCA) కుదుర్చుకుంది. [Commercial cooperation agreement (CCA)] ఇరుపక్షాలమధ్య వాణిజ్య సహకారాన్ని అభివృద్ధి పరుచుకొనేందుకు ఇండో-ఇఇసి సంయుక్త కమీషన్ ఏర్పాటు చేయబడింది. ఇండియాకు ఇఇసి వాణిజ్యపరంగా కొన్ని రాయితీలు ప్రకటించింది. ఫలితంగా EEC తో ఇండియా వాణిజ్యం పెరిగింది. ఇండియా నుండి EEC కి ఎగుమతులు నాలుగు నుంచి ఏడు రెట్లు పెరిగాయి (ముఖ్యంగా విలువైన రాళ్ళు, వస్త్రాలు).

1976 లో శాస్త్ర-సాంకేతిక రంగంలో

~~సహకారంతో~~ సహకారానికి అనువైన అంశాలను ఎంపిక చేసి సమన్వయ పరచుటకు ఇండియన్-EEC-ల ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ శక్తికి కొత్త వనరులు, శాస్త్ర సమాచార వ్యవస్థను, పర్యావరణ పరిశోధన, సహజ వనరుల నిర్వహణలు మొదలైన నూతన అంశాలను సహకారానికి సిఫార్సు చేసింది.

1993 నుండి ఇండియా - EU సంబంధాలు

1990 దశకం లోని అర్థభాగంలోనే ఇండియా - ఇ.యు. నూతన సహకార ఒప్పందం పై సంతకాలు చేశాయి. దీని ప్రకారం శక్తి, పెట్టు- తయారీకి కన్సల్టెన్సీ, వాణిజ్య అభివృద్ధిన, సమాచార సాంకేతిక రంగం, పర్యావరణం, రవాణా, సహజ వనరులు, పర్యాటక రంగం, వర్తకం పెంపొందించే అంశాలపై సహకారానికి అంగీకారం కుదిరింది. 1993 లో EU లో ఇండియా వర్తకం బాగా పెరిగింది.

1993 లో ఇండియా, ఇ.యు.లు ప్రతినిధులు, వాణిజ్య పెంపొందించుటకు కార్యక్రమం చేపట్టాయి. దీని ఫలితమైన సాంకేతిక సహకారాన్ని ఇండియాకు అందించుటకు EC అంగీకరించింది. నూతన GSP (Generalised System of Preferences GSP) విధానాన్ని EU అవలంబించడం వల్ల 1994-95 లో ఇండియా-EU ల మధ్య వర్తకం దెబ్బతింది కాని ~~1996-97లో~~ తిరిగి పుంజుకుంది. ~~1996-97 లో~~ 1988-89 లో EU లోని 15 సభ్య దేశాల విదేశాంగ మంత్రులు ఢిల్లీలో సమావేశమై ఇండియాలో ఆ అంశాల్లో సహకారాన్ని పెంపొందించేందుకు ఇండియా నిర్ణయాలు గ్రహించి విశ్వాసం చేశారు. 2001-2002 లో ఇండియా-EU ల మధ్య సంబంధాలను మెరుగు పరచేందుకు రౌండ్ టేబుల్

సమావేశం ఏర్పాటు చేయబడింది. దీని ఫలితంగా ఈ ఉగ్రవాదంపై జాయింట్ వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయి.

గతేడాది (2003 లో) EU-ఇండియా వాణిజ్య శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఇటువంటి సమావేశాలలో ఇది నాలుగవది. వాణిజ్య సహకారము, పెట్టుబడులు అనే అంశాలకు సమావేశంలో ప్రాధాన్యత నివ్వబడింది. ఇండియా-ఇ.యు. లు పెట్టు వాణిజ్య సహకార ఒప్పందాలను కుదుర్చుకున్నాయి (business collaboration agreements). సంతకాలు చేపట్టిన అనంతర కాలంలో ఇండియాలో EU పెట్టుబడులు అధికంగా పెరిగాయి.

ఇండియా-ఇ.యు. నాల్గవ శిఖరాగ్ర సమావేశంలో 2005 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం విలువ 35 బిలియన్ల డాలర్లకు చేరాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. టెక్నాలజీ రంగంలో భాగస్వామ్యంలో "గెలీలియో శాటిలైట్ నావిగేషన్ సిస్టమ్" ను సంయుక్తంగా అభివృద్ధి పరచు, అమలు పరచటానికి అంగీకరించారు.

ప్రస్తుతం E.U. ఇండియాలో వర్తకం చేస్తున్న వాటిలో అతిపెద్దది. ఇండియా యొక్క వ్యాపారాలలో ఎగుమతికి 21.73%, దిగుమతులలో 20.42% భాగస్వామ్యం ఉంది. 2002-03 లో ఇండియా-EU -ల మధ్య వర్తకం విలువ $ 23.86 బిలియన్లు.

ఇటీవల జరిగిన ఇండో-ఇయు వాణిజ్య శిఖరాగ్ర సమావేశం ముఖ్యాంశాలు

Joint ventures, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, BPO, రక్షణ సంబంధాలు. ఈ సమావేశంలో EEC ఇండియాకు సహాయాన్ని ప్రకటించింది. ఈ ఇండియాను చమురు పాక్ నుండి [illegible] ఉపయోగపడింది. ~~[illegible]~~ గడచిన సంవత్సరం (2003)లో EEC ఇండియాకు 3100MT ల పాలపొడిని 12700MT ల బట్టర్ ఆయిల్ను తక్కువ ధరకు సహాయ పథకం క్రింద అందజేసింది. EU, ఇండియాలో నీటి పారుదల, ~~[illegible]~~ ఆసుపత్రులు, పర్యావరణ పునరావాసము, పశుసంపద అభివృద్ధి, పాడిపరిశ్రమ అభివృద్ధి, వాటర్ షెడ్ నిర్వహణ, మాధ్యమిక విద్య, ఆరోగ్య (awareness), ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సంసిద్ధత పథకం మొదలైన వాటికి నిధుల సహాయాన్ని అందజేసింది. అంతేకాక ఇండియా ఈ నిధులను వినియోగించుకోలేకపోయింది.

సమావేశం చివరన సంయుక్త ప్రకటన చేయబడింది. అణ్వస్త్రాల [illegible] ఉగ్రవాద ప్రమాదాన్ని ~~[illegible]~~ ఎదుర్కొనడానికి [illegible] శాస్త్రీయ అంతర్జాతీయ [illegible] ఏర్పాటు చేయటం, సమాచార సాంకేతిక రంగంలో వర్కింగ్ గ్రూప్ ను ఏర్పాటు ~~చేయటం~~ చేయటం,

P.T.O.

విలీనం కాలేకపోయినప్పటికీ, ఆయా దేశాలలో
ముడిపడిన ఆర్థికపరమైన అంశాలు వున్నాయి.

ఈ 2003 నాటి వ్యూహాత్మక భాగస్వామ్యం
ఇండియా EU ద్వైపాక్షిక సంబంధాలలో
ఒక నూతన శకానికి శ్రీకారం చుట్టింది.

Q: యూరోపియన్ (ట్రొయికా) అంటే ఏమిటి?
జ: ఫ్రాన్స్, జర్మనీ, యు.కె. లను కలిపి ఈ మూడింటిని
కలిపి యూరోపియన్ (ట్రొయికా) (European
Troika) అంటారు.

29.7.04

ఇండో - దక్షిణ ఆఫ్రికా సంబంధాలు

Q: ఇండియాతో సంబంధాలు మెరుగుపడటం వల్ల దక్షిణాఫ్రికాకు ఏ విధంగా ప్రయోజనకరం?

జ: అత్యధిక జనాభా కలిగిన ఇండియా మార్కెటింగ్‌కు ఎంతో ఎక్కువ అవకాశం కలిగిస్తుంది. పరిగణలోనికి తీసుకొనదగినంత కాల పరిమితి నుంచి ఇండియా ఆర్థిక వ్యవస్థ 6% అభివృద్ధి రేటులో నిలకడగా ఉంది. అట్టి ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంతో ఆర్థిక సహకారం దక్షిణాఫ్రికాకు ప్రయోజనకరం. సరళీకృత ఆర్థిక విధానం ~~ఇండియాలో ఉన్నాయి~~ సంస్థలను కూడ ఆ దేశానికి (ద.ఆ) అనుమతించే.

Q: దక్షిణాఫ్రికాలో సహకారంవల్ల ఇండియాకు ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయి?

జ: 1. ఇండియన్ బట్టలకు, రెడీమేడ్ దుస్తులకు, మందులు, పిండిపదార్థాలకు దక్షిణాఫ్రికాలో మంచి మార్కెట్ ఉంది. అధిక కోటా (quota) పరిమితులని తొలగించడం (ఇండియా నుంచి చేసే ఎగుమతులకు) చాలా మంచి అవకాశం

2. బియ్యం, టీ, సుగంధ ద్రవ్యాలు, పొగాకు, ప్రాసెస్డ్ ఫుడ్ మొదలైన వాటికి దక్షిణాఫ్రికాలో మంచి మార్కెట్ ఉంది.

3. ఇంజనీరింగ్ ఉపకరణాలు, ~~[illegible]~~ విలువ వస్తువులు,

(తోలు సంచులు, పర్సులు, బెల్టులు మొ॥), హస్త-
-కళా వస్తువులు (handicrafts) మొ॥ వాటికి మన
చక్కని మార్కెటింగ్ అవకాశాలున్నాయి.

4. తేలికపాటి నుంచి భారీ ఇంజనీరింగ్ వస్తువులు, మెషీన్ పరికరములు, కాస్టింగ్స్, ఫోర్జింగ్‌లు, ఆటోమొబైల్ విడిభాగాలు, భవన నిర్మాణ హార్డ్‌వేర్, వ్యవసాయ పనిముట్లు మొ॥ వాటికి మన అక్కడ మంచి గిరాకీ ఉంది.

5. పెట్టుబడులకు, సంయుక్తంగా వ్యాపార, పరిశ్రమల (joint ventures) కు ఎన్నో అవకాశాలున్నాయి

6. ఆఫ్రికా ఖండంలోని మిగిలిన దేశాలకు, లాటిన్ అమెరికన్ దేశాలకు ఎగుమతులు చేయడానికి, దక్షిణాఫ్రికా మంచి ఉత్పాదన స్థావరంగా ఉపకరిస్తుంది. దక్షిణాఫ్రికా తన పొరుగు దేశాలతో కుదుర్చుకున్న కస్టమ్స్ యూనియన్ అగ్రిమెంట్ కూడా మనకు ఉపకరిస్తుంది.

7. కొత్త మైనింగ్ పద్ధతులకు, స్టీల్ ఇండస్ట్రీ; శక్తి ఉత్పాదకత, విద్యుత్ ఉత్పత్తి పరికరాలు ఉత్పాదన మొదలైన రంగాలలో దక్షిణాఫ్రికా

పరిజ్ఞానాన్ని (6) మనం గ్రహించవచ్చు.

8. బంగారం, వెండి, విలువగల రాళ్ళు, ఇనార్గానిక్ (అసేంద్రియ రసాయనాలు) కెమికల్స్, కోక్, కోక్, పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువులు మొదలైనవి దక్షిణాఫ్రికా నుండి (7) దిగుమతులు చేసుకోవచ్చు

ద్వైపాక్షిక సంబంధాలు

ద్వైపాక్షిక సంబంధాలు బహుముఖ బంధంగా పటిష్టపరచుకొనేందుకు రెండు దేశాల ప్రభుత్వాలు 2003 అక్టోబర్‌లో దక్షిణాఫ్రికా ప్రెసిడెంట్ ఇండియాను సందర్శించినప్పుడు ఇండియా సౌత్ ఆఫ్రికా జాయింట్ మినిస్టీరియల్ కమిషన్ (ISACA)కు ప్రాముఖ్యత పై సంతకాలు చేశారు. దీనివల్ల స్థాయిలో చర్చలు వాణిజ్యాన్ని పెంపొందించటం, ఆర్థిక సహకారం ప్రోత్సాహం (ప్రణాళిక) పొందటం మొదలైన అంశాలపై చర్చలు జరిగాయి. ఈ చర్చల అనంతరం ISACA క్రింద సహకారానికి సంయుక్తంగా అంగీకరించబడిన రంగాలు

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాలు (మైనింగ్, గృహనిర్మాణం లాంటివి), రవాణా (రైల్వే మెట్రో, వాహనములు కొనడానికి) Food processing,

ఇంజనీరింగ్, ఔషధాలు, బయో టెక్నాలజీ,
వ్యవసాయ ప్రాసెసింగ్, జౌళి, ఎరువులు,
ఆభరణాల రంగాలలో చిన్నతరహా, మధ్యతరహా
పరిశ్రమలు నెలకొల్పటం మేలు.

విద్యుత్ అధికంగా కావలసిన పెట్రో కెమ్,
అల్యూమినియమ్, ఉక్కు పరిశ్రమలలో
దక్షిణాఫ్రికాలో పెట్టుబడులు పెట్టేందుకు
ఇండియన్ కంపెనీలు ఉత్సాహం చూపుతున్నాయి.
అక్కడ ఆ పరిశ్రమలకు కావలసిన ముడిసరుకుల
లభ్యత, చౌకగా లభించే విద్యుత్ ఉండటం
కారణం. పెద్ద సౌతాఫ్రికా కంపెనీలు
ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాయి. ఇంకా
కొన్ని ప్రారంభించబోతున్నాయి. క్రమంగా
ఇరుదేశాల మధ్య వర్ధిల్లుతున్న సంబంధాలు
దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగిస్తాయనటంలో
సందేహం లేదు.

→ ఇంద్రధనుస్సు సంకీర్ణం
→ భారత దేశం వికసిస్తున్న నిర్ణయాలు ప్రపంచీకరణ ప్రాముఖ్యం భాగంగా జరిగి దర్శనమిచ్చాయి.

30.7.04

ఇండో-చైనా సంబంధాలు

ప్ర: చైనా వల్ల భారత్‌కు ఆందోళన కలిగించే అంశాలు?

జ: ① బ్రహ్మపుత్ర నదికి చైనా [illegible] కాకుండా ఇతరులకు పెట్టుబడి పెట్టేటు ఉండటం, ② సరిహద్దు సమస్యపై కొత్త కొత్త వాదనలు, ③ పాకిస్తాన్‌కు అణు, క్షిపణి సాంకేతిక పరిజ్ఞానం అందజేస్తుండటం భారత్‌కు ఆందోళన కలిగించే అంశాలు. చైనా మయన్మార్‌లో ④ హైగ్యీ (Haigyi) వద్ద నావల్ బేస్ (naval base) నిర్మించుచున్నది*

ప్ర: ~~ఇండో-చైనా సరిహద్దు వివాదాలను గూర్చి తెల్పుము.~~ ఉద్రిక్తతలను తగ్గించుటకు సూచనలు తెల్పుము?

జ: ① అక్సాయ్ చిన్ సమస్యను పరిష్కరించుకొనటం ద్వారా. భవిష్యత్తులో ② కారకోరం కనుమల గుండా కష్గర్‌కు భారతదేశం వాణిజ్య మార్గాన్ని తిరిగి ప్రారంభించటం, పాత వాణిజ్యమార్గమైన ③ నాథూ-లా పాస్‌ను మళ్లీ తెరవడం, కైలాస్-④ మానస సరోవర్ యాత్రను ప్రారంభించటం లాంటి చర్యల ద్వారా సరిహద్దు ఉద్రిక్తతలను కొంతైనా తగ్గించుకోవచ్చు.

ప్ర: ఇండో-చైనా సంబంధాలను మెరుగుపరచుకొనుటకు వ్యూహం?

జ: ఉభయులకు ఆమోదయోగ్యమైన రీతిలో సరిహద్దు సమస్యను ① సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు ద్వైపాక్షిక ② వాణిజ్యాన్ని,

* తెలుసుకుందాం: ఈ స్థావరం అండమాన్ నికోబార్ దీవులకు దగ్గరగా ఉండి మన కదలికలను [illegible] అవకాశం ఉన్నందున ఆందోళన కలిగించే అంశం.

ప్రజల మధ్య (3) సంబంధాలను విస్తృతం చేసుకోవాలి. పరస్పర విశ్వసనీయ (4) చర్యలు ముఖ్యం. ఇట్టి పరిస్థితులలోను సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతలను దెబ్బతీసుకోవడానికి (5) ప్రయత్నించకుండా ఉండటం మొదలైన చర్యల వల్ల ఇండో-చైనా సంబంధాలు మెరుగుపడే అవకాశం ఉంది.

ప్ర: "పంచశీల" ను గూర్చి వ్రాయండి?

జ: భారత దేశ ప్రధాని నెహ్రూ 1954 ఏప్రిల్ 29న చైనాతో (నాటి ప్రధాని చౌ-ఎన్‌లై) 'పంచశీల' ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. 2004, ఏప్రిల్ 29కి ఆ ఒప్పందం కుదిరి 50 ఏళ్లు. దీనికి సంకేతంగా భారత్‌లో పంచశీల 50వ వార్షికోత్సవాన్ని నిర్వహించడానికి రెండు దేశాలు సన్నాహాలు చేస్తున్నాయి.

ఐదు కీలకాంశాలతో కూడిన పంచశీల ఓ ఆదర్శపత్రం. అది ఏం చెబుతోందంటే

(1) ఒక దేశం ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని మరో దేశం గౌరవించాలి

(2) ఒక దేశంపై మరొకదేశం దాడిచేయకూడదు

(3) ఒకరి అంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదు.

(4.) సమానత్వం ప్రాతిపదికన ఉభయులూ లాభం పొందాలి.

(5.) శాంతియుత సహజీవనం సాగించాలి.

ప్ర: ~~చైనా~~ ఇండో-చైనాల మధ్య టిబెట్ అంశం ఎలా ఉంది?

జ: చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ 1949లో జిన్‌జియాంగ్ (Xinjiang) పైకి, 1950లో టిబెట్ పైకి మార్చ్ చేసింది. టిబెట్ అటానమస్ ..., చైనా 21 సూత్రాల ఒప్పందాన్ని బలవంతంగా కుదుర్చుకొంది. 1954లో టిబెట్ పై ఇండియా, చైనాలు ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీని ప్రకారం బ్రిటిష్ ఇండియా కాలంలో టిబెట్ పైగల అన్ని హక్కులను ఇండియా వదులుకొంది. ఈ విధంగా చైనా టిబెట్ పై లాంఛనాల ఆధిపత్యాన్ని (suzerainty), సార్వభౌమాధిపత్యం (కింద మార్చుకోవడానికి ఇండియా అంగీకారం పొందినట్లయినది. అయితే, ప్రతిఫలంగా ఇండియా పొందినదేమీ లేక పోయింది. కనీసం ఇండో-టిబెట్ సరిహద్దు రేఖను నిర్ధారించే చైనా అంగీకారాన్ని పొందలేక పోయింది.

1959లో టిబెట్‌లో తిరుగుబాటు సంభవించినప్పుడు, దాని వెనుక ఇండియా హస్తం ఉన్నదని

చైనా ఆరోపించటంలో ఇండో-చైనా ద్వైపాక్షిక సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. దలైలామా, అతని అనుచరులకు ~~ఇండియా ఆశ్రయం కల్పించింది~~ టిబెట్ ను వదలి పెట్టి పోయిన వారికి ఇండియా వారికి ఆశ్రయం కల్పించింది. కానీ ఇండియా భూభాగంపై ప్రవాసంలో ఉన్న టిబెటన ప్రభుత్వాన్ని మాత్రం ఇండియా గుర్తించలేదు. టిబెట్ పై చైనాకు గల అభద్రతాభావాన్ని ఇండియా సరిగా అర్థం చేసుకోలేక పోయినది.

టిబెట్ చైనాలో అంతర్భాగమని భారత్ 1954 లోనే అంగీకరించినప్పటికీ, ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించటం మాత్రం వాజ్‌పేయి 2003 జూన్‌లో చైనా పర్యటనలోనే జరిగింది.

Q: 1.8.04 భారత్ - చైనాల ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడవలసిన ఆవశ్యకత ఏమి? ఇరు పక్షాల ద్వైపాక్షిక సంబంధాల ప్రాధాన్యత ఏమి? లేదా ఆర్థిక పరంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు ఎందుకు కీలకమైనవి?

జ: జనాభా పరంగా చైనా, భారత్‌లు ప్రపంచంలో అతి పెద్ద దేశాలు. ప్రపంచ జనాభా ~~ఈ రెండు దేశాల~~ లో మూడవ వంతు ఈ రెండు దేశాలలోనే నివసిస్తుంది. వైశాల్యం పరంగా కూడా ఈ రెండు దేశాలు మేటి. భారత్, చైనాలు రెండూ నేటి ప్రపంచంలో కీలక శక్తులు. ప్రాచీనకాలంలో సంపన్న రాజ్యాలు, మిక్కిలి సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉన్నాయి. ఉభయ దేశాల సహకారం ఆసియా రూపురేఖల్ని మార్చడమే కాక, ప్రపంచాన్ని సామ్యవాద స్వర్గంగా మార్చగలదని 1950 లలో నాటి భారత్ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భావన సమంజసము. ఈ రెండు దేశాల మధ్య స్నేహ భావం ప్రపంచ శాంతికి ఎంతో దోహదం చేస్తుంది.

Q: చైనాతో సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవడం వల్ల భారత్‌కు ఒనగూరే ప్రయోజనం ఏమిటి?

జ: ఇండియా 1950 ల నుంచి అంతర్గత భద్రతా వనరులను సైతం పణంగా పెట్టి రెండు సరిహద్దులను (పాక్, చైనా) కాపలా-కాయడానికి యావత్ శక్తి-యుక్తులను ధారపోయాల్సి వస్తోంది. చైనాతో ఒప్పందం ~~కుదిరితే~~ వివాదం పరిష్కారమైతే ఒక తలనొప్పి చాలావరకు తగ్గినట్లే. చైనాతో ఒప్పందం కుదిరితే పాకిస్తాన్‌తో కాశ్మీర్ సమస్య పరిష్కారానికి కూడా మార్గం ఏర్పడుతుంది. చైనా తరహాలోనే కాశ్మీర్ విషయంలో భారత్‌తో అంగీకారానికి రావలసిందిగా పాకిస్తాన్‌పై లోపల నుంచి, బయట నుంచి రాజకీయ ఒత్తిళ్లు పెరగటం ఖాయం. సరిహద్దు సమస్య పరిష్కారమైతే భారత్, చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడి, వాణిజ్య, ఆర్థిక రంగాలలోను, ఇతర రంగాలలోను సంబంధ బాంధవ్యాలు పెరిగి మన దేశానికి చైనాకు ఎంతో మేలు జరుగుతుంది.

Q: భారత్ సరిహద్దు భూ భాగాలను చైనా ఆక్రమించిన విధానాన్ని తెల్పుము.

జ: చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ 1949లో క్సింజియాంగ్ పైకి, 1950లో టిబెట్ పైకి [illegible] వాటిని ఆక్రమించింది. 1951 సెప్టెంబర్‌లో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ టిబెట్‌లోని లాసాలో ప్రవేశపెట్టింది. అప్పటినుంచి అక్సాయ్‌చిన్‌కు రోడ్డు (టిబెట్ - ఝింఝియాంగ్ హైవే) నిర్మించి దానిని తన ఆధీనంలోకి తీసుకుంది. ఆ తర్వాత సిక్కిం - టిబెట్‌ల నడుమ నథూలా సరిహద్దు ప్రాంతానికి ఫీడర్ రోడ్డు నిర్మించి దానిని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ప్రపంచంలోని అత్యంత ఎత్తైన సింకియాంగ్ - టిబెట్ హైవే నిర్మాణాన్ని పూర్తి చేసింది. దీని ద్వారా సింకియాంగ్ - టిబెట్‌ను తనలో కలిపేసుకుంది. లడఖ్‌లోని మారుమూల ప్రాంతమైన అక్సాయ్‌చిన్ గత 50 ఏళ్లుగా పైగా చైనా ఆక్రమణలోనే ఉంది. 1962 యుద్ధం సందర్భంగా చైనా అరుణాచల్ ప్రదేశ్, ఇంకా కొన్ని సరిహద్దు భూ భాగాలను ఆక్రమించింది. కాల్పుల విరమణ తర్వాత వెనక్కు వెళ్లింది.

~~[illegible]~~ మెక్ మోహన్ రేఖ సమీపంలోని వాస్తవాధీన రేఖ (LAC) కి పరిమితమైంది.

Q: 1962 యుద్ధం తర్వాత ఇండియా-చైనాల మధ్య ఘర్షణలు ఎక్కడ జరిగాయి?

జ: 1962 యుద్ధం తర్వాత 1967లో నాథులా వద్ద, 1986లో అరుణాచల్ ప్రదేశ్‌లోని సుందోరాంగ్ చు లోయలో చైనా దళాలతో భారత దళాలకు ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణల్లో భారత్ జవాన్లు చాలా సత్తా చాటారు.

Q: భారత్-చైనా సంబంధాలలో అరుణాచల్‌ప్రదేశ్ ప్రాధాన్యత గూర్చి తెల్పుము.

జ: 1906-11 మధ్య మంచూ సామ్రాజ్యంలో, ~~చైనా~~ టిబెట్‌పై నియంత్రణ కోసం ~~[illegible]~~ చైనా ప్రయత్నాల ఫలితంగా బ్రిటిష్ North Eastern Frontier Agency (NEFA) సరిహద్దును మెక్ మోహన్ రేఖను 1914లో గీచింది. 1914లో కమెంగ్, సియాంగ్, లోహిత్, తిరప్, సుబనసిరి డివిజన్లను కలిపి ఈ ప్రాంతాన్ని సరిహద్దు ప్రాంతం (NEFA) గా ఏర్పాటుచేశారు.

నెఫా. 1972 లో అరుణాచల్ ప్రదేశ్ పేరుతో కేంద్ర పాలిత ప్రాంతంగాను, 1987 లో భారత దేశంలో రాష్ట్రంగాను అవతరించింది. చైనా భారత భూ భాగాలు తనవిగించిన తర్వాత, భారత భాగానికి ప్రత్యేకంగా చాలా ఆ దేశానికి అరుణాచల్ ప్రదేశ్ ను దక్షిణ టిబెట్ గా చైనా గొప్పగా చెప్పుకుంటుంది అరుణాచల్ ప్రదేశ్ పై ఎలాంటి హక్కు లేని చైనా దానిని భారత్ కు ఏ అధికారంతో ఇచ్చిందంటే సమాధానం లేదు.

Q: ఇండో-చైనా సరిహద్దు వివాదాన్ని చర్చించుము.

జ: భారత్-చైనాల మధ్య సరిహద్దు వివాదం బ్రిటిష్ ఇండియా నాటి నుంచే ఉంది. అయితే దీనికి పరిష్కారంగా 1914 లో బ్రిటిష్ పాలకులు టిబెట్ దేశాల మధ్య మెక్ మోహన్ రేఖను గీసారు. ఈ రేఖ కేవలం జాతుల పరమైన సరిహద్దు రేఖ తప్ప కాని. ఖచ్చితంగా సరిహద్దును నిర్ణయించి గీయబడిన రేఖ కాదు. ఈ రేఖను చైనా ఇప్పటికీ గుర్తించలేదు.

[భారత్-చైనాల మధ్య సరిహద్దు మూడు సెక్టార్లలో విస్తరించి ఉంది.] అవి పశ్చిమ, మధ్య, తూర్పు సెక్టార్లు. [హిమాచల్ ప్రదేశ్ నుంచి ఉత్తర ప్రదేశ్ వరకు 400 మైళ్ళ పొడవున ఉన్న మధ్య సెక్టారు చాలా వరకు

వివాదరహితమైనది. పశ్చిమ, తూర్పు సెక్టార్లే సమస్యాత్మకమైనవి. 15000 చ. కి.మీ. ఆక్సాయ్ చిన్ లో ఉన్న 1100 మైళ్ళ పొడవు పశ్చిమ సెక్టార్ లడక్ తో, చైనాలోని జింజియాంగ్ తో మధ్య సరిహద్దుగా ఉంది. 1963 మార్చినాటి ఒప్పందానికి అనుగుణంగా పాకిస్తాన్ చైనా ఆక్రమణలోని కాశ్మీరు సంబంధించి చైనాకు ధారాదత్తం చేసిన 2,700 చ. మైళ్ళ భూభాగం కూడా ఈ సెక్టారులో ఉంది. తూర్పు సెక్టారు సిక్కింతో కలిపి 140 మైళ్ళ పొడవు, అరుణాచల్ ప్రదేశ్ తో కలిపి 710 మైళ్ళ పొడవు సరిహద్దులో కూడి ఉంది.

[1962 అక్టోబర్ లో యుద్ధంలో చైనా పశ్చిమ సెక్టార్లో ఆక్సాయ్ చిన్ (లడఖ్), తూర్పు సెక్టార్లో NEFA (నేటి అరుణాచల్ ప్రదేశ్) ను ఆక్రమించింది. 1962 నవంబర్లో కాల్పుల విరమణ అనంతరం NEFA నుండి చైనా సేనలు వెనక్కి వెళ్లాయి గాని, ఆక్సాయ్ చిన్ ను మొత్తం నేటికీ చైనా ఆధీనంలోనే ఉంది. చైనా మెక్ మెహన్ రేఖ సమీపంలోని వాస్తవాధీన రేఖకే పరిమితమైంది.]

[LAC అంటే ఇరుదేశాల సేనలు వాస్తవంగా నియంత్రణ చెలాయిస్తున్న రేఖ. LAC 1962 నుండి మొత్తం మీద స్థిరంగా ఉంది కాని

నిర్ధారింపబడలేదు. ఇండో-చైనా లలో ఇప్పటివరకా గీయబడిన సరిహద్దులు లేవని, కాని వాస్తవంగా నిర్ణయింపబడిన LAC తెలుసనేది బీజింగ్ వాదన. తన భద్రతకు అనువైన నూతన సరిహద్దులను పొందటానికి చైనా దీర్ఘకాలిక నాటకం ఆడుతోంది. మొత్తం ఇరువురు స్థూలంగా చూసినట్లు చైనా 43,180 చ.కి.మీ. జమ్ము కాశ్మీర భూభాగాన్ని (పాకిస్తాన్ ద్వారా దత్తం చేసిన 5,180 చ.కి.మీ. తో సహా) చట్టవిరుద్ధంగా ఆక్రమించినదని భారత్ వాదన. ఇదే కాక మొత్తం అరుణాచల్ ప్రదేశ్ కలుపుకొని భారత్ 90,000 చ.కి.మీ. భూభాగాన్ని ఇండియా ఆక్రమించిందని చైనా ఆరోపణ.

2003 జూన్ లో వాజ్‌పేయి చైనా సందర్శించినప్పుడు టిబెట్ చైనాలో అంతర్భాగమని అధికారికంగా ప్రకటించారు. 1954 నాటి భారత్ ఈ విషయాన్ని అంగీకరించినప్పటికీ అధికారికంగా ప్రకటించటం ఇదే. అయితే ఇటీవల చైనా, సిక్కిం ఇండియాలో అంతర్భాగమని, అంగీకరించింది. ఇది శుభసూచకం. సరిహద్దు వివాదంలో ఒక అంశం పరిష్కరించబడినట్లే. సరిహద్దు సమస్యపై చర్చలు ఏర్పాటు చేసిన కార్యవర్గ బృందం రెండు మార్లు భేటీ అయింది.

2.8

తాజాగా భారత జాతీయ భద్రతా సలహాదారు జె.ఎన్. దీక్షిత్ ను చైనాతో చర్చలకు మన్ మోహన్ సింగ్ ప్రభుత్వం నియమించింది.

ఇండో - మయన్మార్ సంబంధాలు

Background:

ఇండియా, మయన్మార్ దేశాలకు సాంస్కృతిక పరంగాను, మత పరంగాను గల సారూప్యతల వల్ల ఇరు పక్షాల సంబంధాలు వెల్లువిరుస్తూ ఉన్నాయి. ఇరు దేశాలు పెద్ద భూభాగాలు, సముద్ర/నది ని సరిహద్దుగా కలిగి ఉన్నాయి. భారత సంతతి ప్రజలు పెద్ద సంఖ్యలో మయన్మార్‌లో నివసిస్తున్నారు. భౌగోళికంగా వ్యూహాత్మక స్థానంలో ఉన్న రెండు దేశాల మధ్య సత్సంబంధాలు ఉండటం ఉభయులకూ లాభకరం.

ద్వైపాక్షిక సంబంధాల ప్రస్తుత స్థితి: 1980 దశకం రెండో అర్ధభాగంలో అధికారం మిలటరీ నాయకుల హస్తగతం అయిన తర్వాత, నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ నాయకురాలైన ఆంగ్ సాన్ సూకీ ని అరెస్ట్ చేసిన దరిమిలా ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే కొంత కాలం తర్వాత అవి మళ్ళీ మెరుగుపడ్డాయి. ఇటీవల ఉన్నత స్థాయిలో ద్వైపాక్షిక పర్యటనలు జరిగి, ద్వైపాక్షిక, ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించుకోవటానికి పెక్కు ఒప్పందాలు కుదుర్చుకోబడ్డాయి.

మయన్మార్ పట్ల భారత వైఖరి: ప్రజాస్వామ్యం పట్ల ఆంగ్ సాన్ సూకీ కి గల నిబద్ధతను ఇండియా గుర్తించింది. మయన్మార్ ప్రజాస్వామ్యం వైపుకే వె

ఇలా ప్రజాస్వామిక ఇండియా తన మద్దతు ఇస్తుంది.

National coalition Government of the Union of Burma in-exile (NCGUB).

~~15,000 మంది~~ ను ఇండియా నిర్బంధించింది. వాళ్ళు 15,000 మంది బర్మా శరణార్థి జనాభాలను (NCGUB సభ్యులతో సహా) ఇండియాలో ఉంటున్న మానవతా దృష్ట్యా అనుమతించారు.

ఉమ్మడి సహకారం: రెండు దేశాలు పరస్పరం ప్రయోజనకరమైన చెప్పుకునే సంబంధాలు ప్రాజెక్టు-లను అమలుచేస్తున్నారు. బర్మా సరిహద్దులోని టాము-కలేవా లను కలుపుతూ మణిపూర్ మీదుగా 160 కి.మీ. పొడవుగల రోడ్డును ఆధునీకరించే కార్యక్రమం 1997లో చేపట్టి రు 120 కోట్ల బడ్జెట్లో పూర్తి చేశారు. ఇది ఇండియా వారి Border Roads organisation ఆధ్వర్యంలో జరిగింది. ఈ మార్గం మీదుగా వెళ్లే [illegible] రోడ్డు విభాగాన్ని నిర్మించినందుకు ఇండియా [illegible] వ్యక్తం చేయబడింది.

నాగాలాండ్ ను ఆనుకుని టమంతి (Tamanthi) వద్ద చిన్డ్విన్ నది పై జలవిద్యుత్

ప్రాజెక్ట్ ను మయన్మార్ ప్రతిపాదించింది.

రాఖైన్ తీరంలో A-1 బ్లాక్ వద్ద ONGC-విదేశ్ లిమిటెడ్, GAIL వరుసగా 20%, 10% భాగస్వామ్య వాటాను [illegible] పొందాయి. (participating interest).

వర్తకం: ఇరు దేశాల మధ్య వాణిజ్యం క్రమంగా పెరుగుతూ వస్తుంది. 1997-98 లో 328 మిలియన్ల U.S. డాలర్లు ఉన్న వాణిజ్యం 2001-02 లో 427.9 మిలియన్ U.S. డాలర్లకు పెరిగింది. 2001-02 లో ఇండియాకు మయన్మార్ ఎగుమతులు 345.74 మిలియన్ల U.S. డాలర్లు.

సరిహద్దు వర్తకం: చాలా కాలంనుంచి సాంప్రదాయక వస్తువులను వ్యక్తులు సరిహద్దుల్లో వ్యాపారం చేసుకుంటూనే ఉంటున్నారు. 1994 లో బార్డర్ ట్రేడ్ అగ్రిమెంట్ కుదుర్చుకోవడం జరిగింది. ఇది 1995 ఏప్రిల్ నుండి అమలులోకి వచ్చింది. ప్రస్తుతం మోరె-తము (Moreh-Tamu) (మణిపూర్ సరిహద్దులో ఉన్న) ఒకే ఒక బార్డర్ ట్రేడ్ పాయింట్.

ప్రాంతీయ సహకారం: ASEAN, BIMSTEC, Mekong Ganga cooperation లలో మయన్మార్ కు సభ్యత్వం ఉండటం, భారత్-మయన్మార్ల ద్వైపాక్షిక

సంబంధాలకు ప్రాంతీయ సహకార భావనలను బలపరిచింది. ఇది ఇండియా యొక్క "Look East policy" వ్యూహ ప్రాధాన్యతను సంతరించుకొంది.

త్రైపాక్షిక మార్గాల ద్వారా

సమావేశంలో ఇండియా - మయన్మార్ - థాయిలాండ్లు, ఇండియాలోని మోరే (Moreh) నుండి, మయన్మార్ లోని బగాన (Bagan) నుండి థాయిలాండ్ లోని మే సోట్ (Mae Sot) వరకు హైవే నిర్మాణానికి సహకరించుకొనేందుకు ఒప్పందం కుదుర్చుకొన్నాయి. థాయిలాండ్ లోని కాంచనబూరి నుండి మయన్మార్ లోని దవీ (Dawei) పోర్టు వరకు రహదారి ఏర్పాటు చేసేందుకు, అక్కడి నుండి ఇండియన్ పోర్టులతో షిప్పింగ్ సంబంధాలు పెంపొందించేందుకు మూడు దేశాలు అంగీకారానికి వచ్చాయి.

3.8.04

భారత ఉపరాష్ట్రపతి మయన్మార్ సందర్శన

2003 నవంబర్‌లో భారత ఉపరాష్ట్రపతి భైరాన్ సింగ్ షెకావత్ మయన్మార్‌లో ఐదు రోజుల పర్యటన జరిపారు. విద్య, పరిశోధన రంగాలలో ఉన్నత సహకారాన్ని పెంపొందించుకోవటానికి, దౌత్యపరమైన, అధికారిక అవసరమైన పాస్‌పోర్టు దారులకు వీసా అవసరాన్ని మినహాయించటానికి రెండు ఒప్పందాలు ఈ పర్యటనలో కుదుర్చుకోవటం జరిగింది.

పరిశోధనా పరికరాలను, అప్లికేషన్, సమాచారాన్ని మార్పిడి చేసుకోవటం, సదస్సులను, సెమినార్లను ఉమ్మడిగా నిర్వహించటం, పరిశోధనా కార్యక్రమాలను, శిక్షణను సంయుక్తంగా చేపట్టడం విద్యకు సంబంధించిన ఒప్పందం లోని ముఖ్యాంశాలు.

3.8.04

ఇండో - శ్రీలంక సంబంధాలు

1980 దశకం ప్రారంభ సంవత్సరాల వరకు ఇండియా - శ్రీలంకల మధ్య సంబంధాలు మంచివిగానే కాక, స్నేహపూర్వకంగాను ఉండేవి. పాక్ జలసంధి మధ్యలోగల కచ్చతీవు ద్వీపంపై వచ్చిన వివాదం ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించబడింది. 1974-76 ల మధ్య పెద్ద మారిటైమ్ ఒప్పందాలు కుదుర్చుకోబడ్డాయి. భౌగోళిక స్థానం గల ప్రాంతం ఒక్కటి కూడా వివాదాంశం కాలేదు. అయితే 1980 వ దశకంలో శ్రీలంకలో గల భారత సంతతికి చెందిన తమిళుల స్థితిపై తలెత్తిన రాజకీయ అంతర్యుద్ధాల ప్రకంపనలు ఇండియాపై పడినవి. వీటివల్ల శ్రీలంకలో విపత్తులే చూడబడింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలమ్ (LTTE) ఉగ్రవాదులకు, శ్రీలంక సైన్యం కు మధ్య జరిగిన పోరాటాల కారణంగా వేలాది మంది శ్రీలంక తమిళులు ఇండియాకు (తమిళనాడుకు) వలస వచ్చారు. కారణంగా తమిళనాడులో శాంతిభద్రతల సమస్య, ఆర్థిక భారానికి పెను సవాలుగా పరిణమించింది. 1988 లో జరిగిన రాజీవ్ - జయవర్ధనే ఒప్పందం ప్రకారం తమిళ ఉగ్రవాదుల లొంగుబాటుకు పర్యవేక్షణకు

ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్ (IPKF) శ్రీలంకలో ఉంచబడింది. ఇది ఆ దేశం యొక్క అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటమే అయినా, ఈ సమస్యను ద్వైపాక్షికంగా పరిష్కరించేందుకు, అంతర రాజ్యకలహాలు జోక్యం నివారించటానికి ఈ ప్రయత్నం చేయబడింది. కాగా ఇండియా శ్రీలంక యొక్క పట్ల చూపుతున్న జాలిని, LTTE కి మద్దతుగా తమిళ గ్రూపులు భావించరాదని స్పష్టం చేసింది. ఆ ఒప్పందం ప్రకారమే 1990లో ఇండియన్ సేనలు ఉపసంహరించబడ్డాయి. అప్పటి నుండి ఇండియా శ్రీలంక వ్యవహారంలో జోక్యం చేసుకోరాదనే సిద్ధాంతానికి కట్టుబడివుంది.

1997లో శ్రీలంకను సందర్శించిన భారత్ ప్రధాని I K గుజ్రాల్ శ్రీలంక జాతుల సమస్యలో ఇండియా ఎంతమాత్రం జోక్యం చేసుకోబోదని ప్రకటించారు. పెట్టుబడులను పరస్పరం ప్రోత్సహించటానికి, శాస్త్ర-సాంకేతిక రంగంలో, సాంస్కృతిక రంగాల సహకారానికి ఒక ఒప్పందం జరిగింది. NDA ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, శ్రీలంక జాతుల సమస్యను గుర్తించకుండా ఉండటం అనే విధానానికి

కొంతకాలం తమిళులను భారత్ చూసింది. అయితే
నిర్లక్ష్య ధోరణి వల్ల, భారత్‌కు అనుకూల
తమిళ ప్రతినిధులు కూడా భారత ప్రభుత్వానికి
దూరం జరిగిపోయామన్న ఒక భావన ఉంది.
అయితే శ్రీలంక అంతర్గత వ్యవహారాలలో
జోక్యం చేసుకునే ఉద్దేశం NDA ప్రభుత్వానికి
కూడా లేదు. ఈ కాంగ్రేసేతర ప్రభుత్వం
భారత్ అధికారంలోకి వచ్చింది కనుక, శ్రీలంక
తమిళ సమస్యల్లో భారత్ జోక్యం మళ్ళీ
వస్తుందని LTTE ఆశించటం కూడా పొరపాటే
అవుతుంది.

ఇటీవల కాలంలో చంద్రికా కుమారతుంగ
ప్రభుత్వం పై వ్యతిరేకతతో అనేక తమిళ
పార్టీలు కూడా LTTE ని మద్దతు తెలుపుతున్నాయి.
శ్రీలంక రాజకీయాలలో ఇది ఒక విపరీతమైన
ప్రభావం చూపే అవకాశం ఉండకపోదు. దీని
ప్రభావం ఇండియాలో తమిళనాడు లో కూడా ఉండవచ్చు.

నార్వే దేశ మంత్రి అయిన ఎరిక్ సోల్హీమ్
(Eric Solheim) ద్వారా 'శాంతి ప్రక్రియ'
ప్రారంభించి LTTE కి, శ్రీలంక ప్రభుత్వానికి
మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నం చేస్తున్నారు.
LTTE నాయకుడైన బాలసింగం ను లండన్ నుంచి

చెన్నై వచ్చేందుకు అనుమతిస్తే, చెన్నైలో ఉండి శాంతి చర్చలలో పాల్గొంటామని, అలాగే చెన్నైలో ఉండేందుకు అనుమతించాలని భారత్‌ను కోరుతున్నారు.

శ్రీలంక జాతుల సమస్యను, ముఖ్యంగా తమిళులకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని అన్వేషణ-ప్రక్రియకి, LTTE విధానాలు రాజీధోరణిని మాత్రం అనుసరించవు. ఎందుకంటే రాజీవ్‌గాంధీ హత్యకేసులో ప్రధాన నిందితులుగా వారి నాయకుడైన ప్రభాకరన్ గాక LTTE ముఖ్యులను నిర్ధారించబడింది.

5-8-04

ఇండో-బ్రెజిల్ సంబంధాలు

- రక్షణ సహకార ఒప్పందం: బ్రెజిల్ రక్షణ మంత్రి జోస్ వీగెస్ ఫిల్హో (Jose Vieges Filho) డిసెంబర్ 2003 భారత దేశాన్ని సందర్శించారు. ఆ సందర్భంగా భారత రక్షణ మంత్రి జార్జ్ ఫెర్నాండెజ్, బ్రెజిల్ రక్షణ మంత్రి ఒక ఒప్పందంపై 1-12-2003న సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలోని అంశాలు

1) నౌకానిర్మాణము, ఏరోనాటిక్స్ (aeronautics) లో సహకారము
2) ఆయుధాలను అభివృద్ధి చేయడం, ఆయుధాలను మెరుగు పరిచడంపై రక్షణలో సహకారం
3) సముద్ర గగనతల రక్షణ నిఘాపై సహకారం. బ్రెజిల్ బాగా అభివృద్ధి చెందిన చక్కని గగన తల రక్షణ పర్యవేక్షణ వ్యవస్థ కలిగివున్నదని ఇక్కడ గమనార్హము
4) రక్షణ పరిశ్రమ, మిలిటరీ రంగాలలో సహకారానికి ప్రాతిపదికన అంశాలను గుర్తించేందుకు ఒక వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేయడానికి ప్రతిపాదన చేయబడింది.

R.C. Reddy book p-198

బ్రెజిల్ ప్రెసిడెంట్ ఇండియా సందర్శన:

26 జనవరి 2004 (55వ గణతంత్ర)

గణతంత్ర దినోత్సవానికి బ్రెజిల్ ప్రెసిడెంట్ లూయిజ్ ఇనాసియో లూల డ సిల్వా (Luiz Inacio Lula da Silva) ముఖ్య అతిథిగా వచ్చారు. ఆయన భారతదేశ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య సహకారానికి కొన్ని ఒప్పందాలు కుదుర్చుకోబడినాయి. అవి:

1) లాటిన్ అమెరికన్ వర్తక కూటమి (Mercosur) తో ప్రిఫరెన్షియల్ ట్రేడ్ అగ్రిమెంట్. దీని పై భారత వాణిజ్యమంత్రి అరుణ్ జైట్లీ, మెర్కోసర్ దేశాలైన బ్రెజిల్, పరాగ్వే, ఉరుగ్వే, అర్జెంటీనా దేశాల వాణిజ్య మంత్రులు సంతకాలు చేశారు.

2) అంతరిక్షంలో సహకారానికి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO), బ్రెజిలియన్ స్పేస్ ఏజన్సీ లమధ్య ఒప్పందం కుదిరింది. బ్రెజిలియన్ మైక్రో-శాటిలైట్లను ఇండియన్ లాంచ్ పాడ్ నుండి ప్రయోగించటానికి చర్యలు ప్రారంభించారు.

3) ఇరు పక్షాల మధ్య సహకారానికి మరో నాలుగు ఒప్పందాలు కుదుర్చుకోబడ్డాయి. సాంస్కృతిక రంగంలో సహకారానికి ఒకటి ఉన్నది.

4) ~~ఇన్ఫర్మేషన్~~ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్,

ఫార్మాస్యూటికల్స్, బయో టెక్నాలజీ రంగాలలో

సహకారానికి ఇరు పక్షాలు ఆసక్తి చూపాయి

5) ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రస్తుతం ఉన్న

$ 1 బిలియన్ స్థాయి నుంచి బాగా పెంచేందుకు

అవకాశం ఉందని ఇరు పక్షాలు గుర్తించాయి.

2004 నవంబర్ లో జరగబోతున్న భారత అంతర్జాతీయ వర్తక ప్రదర్శన.

India International Trade Fair లో

భాగస్వామ్య దేశంగా పాల్గొనాలని ఇండియా

క్రొయేషియాను ఆహ్వానించింది. ఇండియా రూపొందించిన సూపర్ కంప్యూటర్ PARAM ను

క్రొయేషియాకు అందుబాటులో ఉంచేందుకు

సంసిద్ధత వ్యక్తం చేసింది. ఐక్యరాజ్యసమితి

భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం

పొందేందుకు ఇరుదేశాలు పరస్పరం మద్దతు

~~ఇచ్చేం~~ ఇచ్చేందుకు అంగీకరించాయి.

సౌత్ ఆఫ్రికాకు కూడా శాశ్వత సభ్యత్వం

ఇవ్వాలని క్రొయేషియా అధ్యక్షుడు డిమాండ్ చేశారు

Background of Indo Brazilian Relations

కానకన్ లో జరిగిన 2003 ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) సదస్సులో బ్రెజిల్, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికాల నేతృత్వంలో అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమి సాధించిన విజయం నేపథ్యంలో బ్రెజిల్ అధ్యక్షుడి భారత పర్యటన ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. ఈ కూటమి యూరోపియన్ యూనియన్ (EU), అ.సం.రా. ల ఆహార సబ్సిడీల పై తరహాలను కున్న పాత్రను విజయవంతంగా అడ్డుకున్నది. అంతర్జాతీయ స్థాయిలో సహకారం కోసం ఇండియా-బ్రెజిల్-దక్షిణాఫ్రికా (IBSA) డైలాగ్ ఫోరమ్ ఏర్పాటుకు బ్రెజిల్ కృషి చేసింది. ఇది మూడు ఖండాలను మూడు దేశాల మధ్య సమన్వయానికి కృషి చేస్తుంది. అభివృద్ధి చెందిన దేశాలు రాజకీయంగా, ఆర్థికంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అడ్డుకునే ప్రయత్నంలో ఇండియా, బ్రెజిల్ సహకరించుకున్నాయి.

MERCOSUR: ~~లాటిన్ అమెరికాలోని మెర్కోసుర్ గ్రూప్ క్రింద~~ దక్షిణ అమెరికాకు చెందిన నాలుగు దేశాలు ప్రాంతీయ ఉమ్మడి మార్కెట్ ఏర్పాటు చేసే ఉద్దేశంగా మెర్కోసర్ గ్రూప్ క్రింద ఏర్పడినాయి. బ్రెజిల్, పరాగ్వే, ఉరుగ్వే, అర్జెంటైనా అనే నాలుగు దేశాలు.

అధికారిక నామాలు: X

Mercado comun del Cono Sur (MERCOSUR)

Mercado comum do Cone Sul (MERCOSUL)

Headquarters: Montevideo (Uruguay)

~~అసోసియేట్ సభ్యదేశాలు~~ అసోసియేట్ సభ్యులు: బొలీవియా & చిలీ

అధికారిక భాష: పోర్చుగీస్, స్పానిష్

No Need

Origin & development: సమ్మేళనాల చర్చలు జరిగిన పిమ్మట అర్జెంటైనా, బ్రెజిల్, పరాగ్వే, ఉరుగ్వేల మధ్య March 26, 1991 లో పరాగ్వే లోని అసన్సియాన్ (Asuncion) వద్ద కుదిరిన ఒప్పందం మేరకు సదరన్ కోన్ కామన్ మార్కెట్ (MERCOSUR) ఏర్పాటు చేయబడినది.

తరువాత సంవత్సరాల తర్వాత, 1-1-1995 నాటికి ఉమ్మడి మార్కెట్ ఏర్పాటు చేయటం.

ఆర్థిక విధానాల మధ్య సమన్వయం సాధించటం [చాలా]
ఈ నాలుగు దేశాల లక్ష్యంగా ఉన్నాయి.

ఈ అసెన్సియాన్ ఒప్పందం ప్రకారం సభ్యులను చేర్చుకోవటంతో పాటు సభ్యత్వాల వరకు మార్కెట్లోకి ఆహ్వానం విస్తరించింది. దీని వల్ల సభ్యదేశాలు ఇతర ప్రాంతీయ, లేదా అంతర్జాతీయ సమగ్రత కలిగిన స్థితులలో పాల్గొనటం కూడా నిషేధము.

1996లో చిలీ, 1997లో బొలీవియా అసోసియేట్ సభ్యులుగా చేర్చుకోబడ్డాయి.

<u>Objectives</u>: వ్యవసాయం, పరిశ్రమ, ఫైనాన్స్ రవాణా మరియు ఇతర రంగాల విధానాలలో సమన్వయం సాధించటం ద్వారా ప్రాంతీయ ఉమ్మడి మార్కెట్ ను ఏర్పాటు చేయటం MERCOSUR లక్ష్యము. విస్తృత పరిధిలో వాణిజ్యం, విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహంలో ఆర్థికాభివృద్ధికి దోహదం చేయటం దీని ఉద్దేశము.

13.10.04

1. పౌరసత్వం (సవరణ) చట్టం 2003.

ఈ చట్టం ఇండియా పౌరసత్వ చట్టం 1955 ను సవరించినది. ఈ 2003 చట్టం 16 దేశాలలో భారతీయ సంతతికి చెందిన ప్రజలకు భారతదేశ "ద్వంద్వ పౌరసత్వాన్ని" కల్పిస్తుంది. ఆ 16 దేశాలు :

1. యు.ఎస్.ఎ. 2) యు.కె. 3) కెనడా
4. ఫ్రాన్స్ 5. ఇటలీ 6. ఐర్లాండ్ 7. నెదర్లాండ్స్
8. పోర్చుగల్ 9. స్విట్జర్లాండ్ 10. గ్రీస్ 11. సైప్రస్
12. ఇజ్రాయెల్ 13. ఆస్ట్రేలియా 14. న్యూజి
15. స్వీడన్ 16. ఫిన్‌లాండ్.

ఏదైనా విదేశం యొక్క పౌరసత్వం పొందిన భారతీయులు, ద్వంద్వ భారత పౌరసత్వాన్ని అట్టిపెట్టుకొనే వీలు కల్పిస్తుంది. ఇంతకు ముందు ఈ అవకాశం లేదు. ఇది భారత సంతతి ప్రజల చిరకాల వాంఛ.

ఈ చట్టం భారత సంతతి ప్రజలు భారతదేశ పాస్‌పోర్టు (1) కలిగివుండి, ఇండియాలో ప్రవేశించుటకు వీసా (2) లేకుండా వీలుకల్పించింది. భారతదేశంలో పెట్టుబడి (3) పెట్టేందుకు, ఆస్తి (4) పొందుట

కలిగి ఉండడం వలన భారతీయులకు విస్తృతమైన అవకాశాలు కల్పిస్తుంది. భారత దేశంలో లాగ ఎటువంటి అనుమతులు అవసరం లేకుండానే (5) ఉద్యోగం చేయవచ్చు. సాంకేతిక విద్యాలయాల్లో (6) చేరటానికి ప్రత్యేక అవకాశాలు కూడా కల్పించబడ్డాయి.

అయితే వారికి ఓటు హక్కు (1) ఉండదు. కానీ రాష్ట్ర శాసన సభలకు, పార్లమెంట్ ఉభయసభలకు, ప్రెసిడెంట్ వంటి ఉన్నత పదవులకు పోటీ చేసే అవకాశం లేదు. రాజ్యాంగంలో పేర్కొనబడిన అధికార పదవులకు అర్హులు కారు.

(2) ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలను వారు కూడా పొందలేరు.

1999 PIO కార్డులు cards: ఈ కార్డులు భారత సంతతి ప్రజలు 20 సంవత్సరాల పాటు వీసా లేకుండా ఇండియాను సందర్శించే అవకాశం కల్పించాయి. పోలీసులకు రిపోర్టు చేయకుండా 180 రోజుల ఇండియాలో ఉండేందుకు వీలు కల్పించాయి. అయితే ఈ కార్డు రుసుము $ 1000 కావటంతో గత పది సంవత్సరాలలో 5000 కార్డులు మాత్రమే తీసుకోబడ్డాయి.

Q&A: 92వ రాజ్యాంగ సవరణ 2003 ప్రకారం రాజ్యాంగం యొక్క 8వ షెడ్యూలులో బోడో (అస్సాం) డోగ్రి (జమ్మూ & కాశ్మీర్), సంథాలి (జార్ఖండ్), మైథిలి (బీహార్, U.P.) భాషలను చేర్చారు.

Q&A: 89వ రాజ్యాంగ సవరణ 2003 ప్రకారం ~~జాతీయ కమీషన్ ఫర్~~ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జాతీయ కమీషన్ను విడదీసి రెండు వేరువేరు కమీషన్లుగా ఏర్పాటు చేసారు. అనగా షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ను, షెడ్యూల్డ్ తెగల జాతీయ కమీషన్ను ఏర్పాటు చేసారు.

Q&A: 87వ రాజ్యాంగ సవరణ 2003, రాజ్యాంగం యొక్క 84వ అధికరణమును సవరించింది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభ, నియోజక వర్గాలు 2001 జనాభా లెక్కల ప్రాతిపదికగా పునర్వ్యవస్థీకరించబడును (delimitation) ఈ సవరణ ప్రతిపాదించబడింది.

84వ సవరణలో 1991 జనాభా లెక్కల ప్రాతిపదికన పునర్వ్యవస్థీకరణను నిర్వహించారు.

నేషనల్ జ్యుడిషియల్ కమిషన్

78వ సవరణ బిల్లు 2003 నేషనల్ జుడిషియల్ కమీషన్ ఏర్పాటును ఉద్దేశించబడింది. పార్టు V లో IX వ భాగాన్ని ప్రవేశపెట్టటం, 124(2), 217(1), 222(1) ఆర్టికల్స్‌ను సవరించటం దీని ఉద్దేశం.

సంఘటనలు: భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చైర్‌పర్సన్‌గా ఉండే ఈ కమీషన్‌లో సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్లు అయిన ఇద్దరు న్యాయమూర్తులు, కేంద్ర చట్టశాఖ మంత్రి, ప్రధాని సంప్రదింపుల ద్వారా ప్రెసిడెంట్‌చే నియమించబడే ఒక ప్రముఖ భారతీయ పౌరుడు సభ్యులుగా ఉంటారు. ప్రెసిడెంట్‌చే నియమించబడే ఈ ప్రముఖ పౌరుని పదవీకాలం 3 సంవత్సరాలుగా ఉంటుంది.

విధులు: 1. సుప్రీంకోర్టు, హైకోర్టులలో న్యాయమూర్తుల నియామకాలు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల నియామకాలకు విధివిధానాలను సిఫారసు చేస్తుంది.

2. హైకోర్టు న్యాయమూర్తుల బదిలీకి విధివిధానాలను సిఫారసు చేస్తుంది.

3. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను న్యాయ పాలనా పరంగా జవాబుదారీతనం ఉండేటట్లు చేయగల (నైతిక పరమైన) నియమావళిని ("కోడ్ ఆఫ్ ఎథిక్స్") ను ప్రతిపాదిస్తుంది.

4. ఒక జడ్జి యొక్క తప్పుడు ప్రవర్తన పై తనంతట తానుగా గాని, ఫిర్యాదు పై గాని, లేదా పరిశీలించమని అడిగినప్పుడు గాని విచారణ నిర్వహిస్తుంది (సర్వీసు నుంచి తొలగించే వరకున్న అంశం మినహా). అట్టి విచారణ అనంతరం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి గాని, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు గాని తగిన సలహాను ఇస్తుంది.

హైకోర్టు న్యాయమూర్తి, లేదా ప్రధాన న్యాయమూర్తి నియామకం లేదా బదిలీ విషయంలో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కమీషన్‌ను సంప్రదించవచ్చు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించబడినప్పుడు గవర్నర్, కమీషన్‌ను రాష్ట్ర ప్రతినిధిగా సంప్రదిస్తారు. కమీషన్ చేసిన సిఫారసులను సంబంధిత అధికారులు విధిగా పాటించాలి. కమీషన్‌చే సిఫారసు చేయబడని వ్యక్తిని ప్రెసిడెంట్ న్యాయమూర్తిగా నియమించరాదు.

సట్లెజ్ - యమున లింక్ కెనాల్

జూన్ 2004 లో సుప్రీంకోర్టు ।

సట్లెజ్ - యమునా లింక్ కెనాల్ పంజాబ్‌లో పూర్తిచేయవలసిన భాగం నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిర్మాణం పూర్తికాకుండా మిగిలిన భాగాన్ని నిర్మించవలసినదని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరుతూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన పిటీషన్‌ను అనుసరించి పై విధంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ కాలువ నిర్మాణపు పనిని చేపట్టేందుకు ఒక ఏజెన్సీని నాలుగు వారాలలోగా నియమించవలసిందిగా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

రూ 850 కోట్ల బడ్జెట్‌తో 306 కి.మీ. పొడవు గల ఈ కాలువ పంజాబ్‌లో కొద్ది భాగం మినహా పూర్తయింది కాని పంజాబ్ గత దశాబ్ద కాలంగా ఈ కొద్ది భాగం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తోంది. సట్లెజ్, బియాస్, రావి నదీ జలాల పంపకానికి సంబంధించిన హర్యానా, పంజాబ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు సంతకం చేసిన 1981 ఒప్పందాన్ని అంతమొందిస్తూ పంజాబ్ అసెంబ్లీ " [illegible]

టెర్మినేషన్ ఆఫ్ అగ్రిమెంట్ బిల్ 2004 ను
ఏకగ్రీవంగా జూలై 2004లో ప్రవేశపెట్టింది.
ఈ కొత్త లెజిస్లేషన్, నదీజలాల ట్రాన్స్-బేసిన్
సంపకం, (1) బేసిన్ ప్రాంతాలలో నివసించే ప్రజలను
రెండు ఇక్కట్లకు గురి చేస్తుందని, (2) పంజాబ్ లోని
9 లక్షల ఎకరాల వ్యవసాయక భూమిని బీడుగా
మార్చుతుందని పేర్కొంది (3) రావి, బియాస్
నదులలో నీటి లభ్యత మొత్తం 17.17 మిలియన్
ఎకర్ ఫీట్ (MAF) అని 1981 నాటి ఒప్పందంలో
పేర్కొనబడినా, ఈ లభ్యత 14.37 MAF కు
తగ్గిపోయినదని వాదించింది. ఈ కారణంగా
1981 నాటి ఒప్పందంతో సహా అన్ని
రావి-బియాస్ నదీజలాలకు సంబంధించిన
అన్ని ఇతర ఒప్పందాలను అంతం చేస్తూ
చట్టం చేయవలసిన అగత్యం ఏర్పడిందని
పేర్కొంది.

ఈ పరిస్థితి దృష్ట్యా రాష్ట్రపతి
రాజ్యాంగంలోని 143వ అధికరణ క్రింద
క్రింది నాలుగు అంశాలపై సుప్రీంకోర్టు
అభిప్రాయాన్ని తెలుపమని
కోరుతూ రిఫర్ చేశారు.

1. పంజాబ్ టెర్మినేషన్ ఆఫ్ అగ్రిమెంట్ యాక్ట్ 2004, అంతర్ - రాష్ట్ర నదీ జలాల (వివాదాల) యాక్ట్ 1956 కు అనుగుణంగా ఉన్నట్లా? లేనట్లా?

2. పంజాబ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 1966 కు కూడా అది అనుగుణంగా లేదా?

3. రావి, బియాస్, సట్లెజ్ నదీ జలాల పంపకానికి హర్యానా, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంతకం చేసిన 1981 ఒప్పందాన్ని అంతం చేయటం రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతుందా?

4. సుప్రీంకోర్టు జూన్ 2004 లో ఇచ్చిన ఆదేశాలను నెరవేర్చవలసిన బాధ్యత నుంచి పంజాబ్ తప్పించుకో గలదా?

ఇలా ఉండగా కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా పంజాబ్‌లో మిగిలిన కాలువ నిర్మాణాన్ని చేపట్టేందుకు కేంద్ర సంస్థను నియమించాలని అనుకున్నట్లు సుప్రీంకోర్టుకు తెలియజేసింది. పంజాబ్ టెర్మినేషన్ యాక్ట్ * సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిందిగా కూడా ఉంది.

(*) ఈ విషయాన్ని హర్యానాకు కూడా సూచించింది.

జమ్ము & కాశ్మీర్ పర్మనెంట్ రెసిడెంట్ స్టేటస్ (డిస్‌క్వాలిఫికేషన్) బిల్, 2004

జమ్ము, కాశ్మీరు రాష్ట్రంలో శాశ్వత నివాసి హోదా కలిగిన మహిళలు, శాశ్వత నివాసి కాని వ్యక్తిని వివాహమాడినట్లైతే, అట్టి మహిళల శాశ్వత నివాస హోదాను రద్దు పరచటానికి ఉద్దేశిస్తున్న జె&కె పర్మనెంట్ రెసిడెంట్ స్టేటస్ (డిస్‌క్వాలిఫికేషన్) బిల్ 2004 ను జమ్ము కాశ్మీర్ రాష్ట్ర శాసన సభ మార్చి 2004 లో ఆమోదించింది. పైగా అట్టి మహిళలు తమ ఆస్తులను ఇతరులకు అమ్మటం, వారసత్వం ద్వారా అందే ఆస్తులపై నిషేధం ~~విధించబడింది~~ విధించ ప్రతిపాదించబడింది. వారి భూముల కొనుగోలు చేయటం, రాష్ట్రంలోని వృత్తి కళాశాలలో ప్రవేశం, ~~ఈ~~ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం పొందటానికి అనర్హులుగా ప్రతిపాదించబడింది.

తమ పూర్వీకులు 1954 మే 14 కు పూర్వం కనీసం 10 సంవత్సరములు జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో నివసించి నట్లయితే, వారికి శాశ్వత నివాసి హోదా ఇవ్వబడుతుంది. [illegible]

81

రాష్ట్రంలోని మహిళలపై విపరీతమైన ప్రభావం
చూపుతుంది. ఈ బిల్లు లింగ వివక్షలకు
దారితీస్తుందని, లింగ అసమానతలను
పుష్టిపరుస్తుందని, మహిళలను అన్యాయానికి
గురిచేస్తుందని విమర్శలు వెల్లువెత్తాయి. మహిళా
సంఘాలు, ప్రజలు ఈ బిల్లును వ్యతిరేకించారు.
శాశ్వత నివాసి కాని మహిళలను వివాహం
చేసుకున్న పురుషులకు జమ్మూ కాశ్మీర్‌లో
ఎటువంటి చట్టపరిధి లేదు.

అక్టోబర్, 2002 లో సుశీల సహాని కేసులో
జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హైకోర్టు, శాశ్వత నివాసి
మహిళలు, శాశ్వత నివాసి కాని
వ్యక్తిని వివాహమాడిన తర్వాత జమ్మూకాశ్మీర్‌లో
శాశ్వత నివాసి హోదాను కోల్పోదని తీర్పు
చెప్పింది. రాష్ట్ర రెవెన్యూ డిపార్ట్‌మెంట్
మహిళలకు ఇచ్చే శాశ్వత నివాసి సర్టిఫికెట్‌లో
"వివాహం అయ్యేవరకు మాత్రమే" అనే
పదాలను తొలగించడం సమంజసం కాదని,
అది వారి ప్రాథమిక హక్కును హరించడమేనని
పేర్కొంది. పైగా లింగ వివక్షతలో కూడా
ఉన్నదని కూడా వక్కాణించినది. జమ్మూ కాశ్మీర్

రష్యా రాజ్యాంగం 10 సెక్షన్, రాష్ట్రీయ నివాసికి
భారత రాజ్యాంగంలో పొందుపరచిన
ప్రాథమిక హక్కులన్నీ వర్తిస్తాయని పేర్కొం-
టున్నప్పటికీ, లింగ అసమానతలు
బాహ్యంగా కనబడని పెరుగుతున్నది.

బిల్లును సమర్థించే వారు రాజ్యాంగ
భవిష్యత్తులో సంభవించే దృష్టి ఉంచుకొని,
స్త్రీల హక్కులకంటే ఇది ముఖ్యమని
వాదిస్తున్నారు. ఏది ఏమైనా ఈ వివక్షకు
బిల్లు చట్టంగా మారిపోయింది అయినా కూడా
స్త్రీలకు, పురుషులకు ఒకే విధమైన హక్కులు
కల్పించవలసి వుంది.

ఈ బిల్లుకు దిగువ సభలో 3 నెలలలో
ఆమోదించబడని కారణంగా, తిరిగి దిగువసభకు
పంపబడింది. కానీ ఆగష్టు 2004 లో
దిగువ సభలో ఈ బిల్లు తిరస్కరించబడినది.

Criminalisation of Politics

నేరస్థులుగా ముద్రపడినవారు రాజకీయాల్లోకి ప్రవేశించి, ఎన్నికలలో పోటీచేసి చట్టసభలకు ఎన్నికైతే రాజకీయాలు నేరమయం-మవటంగా భావిస్తున్నారు.

ఇది ఏ విధంగా జరుగుతుంది?

i) క్రిమినల్ ఎలిమెంట్స్ (నేరవ్యవస్థలోని వారికి) కు రాజకీయనాయకులతో ఉన్న సంబంధాలు

ii) ఎన్నికలలో గెలవడానికి ధనబలం, కండబలం ఉపయోగించటం

iii) న్యాయవ్యవస్థలో జరిగే జాప్యం వల్ల, నేరం మోపబడిన వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్గుతుంది. కింది కోర్టులో నేరం ఋజువైనా శిక్ష పడిన వ్యక్తి పై కోర్టుకు అప్పీలు చేసుకొని, పై కోర్టులో కేసు తేలేలోపు ఎన్నికలలో పోటీ చేస్తుంటారు.

iv) ఎన్నికల నిబంధనలలో, క్రిమినల్ ఎలిమెంట్స్‌ను ఎన్నికలలో పాల్గొనకుండా చేసేందుకు సరైన నిబంధనలు లేకపోవటం, కొందరికి [?] అవసరమైన ఎన్నికల సంస్కరణలు చేపట్టకపోవటం

v) దేశ ప్రజలలో గల పేదరికాన్ని, నిరక్షరాస్యతను ఆసరా చేసుకొని క్రిమినల్ ఎలిమెంట్స్, డబ్బు ప్రలోభపెట్టి ఎన్నికలలో విజయం సాధిస్తున్నారు.

భారత polity పై ప్రభావం :

1. భారత దేశ సంస్థలు సమర్థతా బలాన్ని పెంపొందించుకునే అవకాశం ఉంది.
2. ఎన్నికలలో పారదర్శకతకు, జవాబుదారీతనానికి, నల్లధనం ప్రవాహాన్ని అరికట్టే అవకాశం మెరుగవుతుంది.
3. ప్రజా జీవితంలో అవినీతిని తగ్గించి, దేశ పాలనా వ్యవస్థ సామర్థ్యం పెరిగే అవకాశం ఉంది.
4. ఎన్నికల ప్రక్రియ పట్ల ప్రజల విశ్వాసం పెరిగి ఎన్నికలలో నేరస్థుల ప్రమేయం తగ్గే అవకాశం ఉంది. దేశంలో ప్రజాస్వామ్య మౌలిక సూత్రాల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగే అవకాశం ఉంది.

ప్రజాస్వామ్య సంస్కరణల అసోసియేషన్ భారత ప్రభుత్వానికి మధ్య జరిగిన కేసు (2002) లో, సుప్రీం కోర్టు ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థి తన క్రిమినల్ నేర చరిత్రను, కోర్టులలో పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను, తన, తన కుటుంబ సభ్యుల ఆస్తి పాస్తుల వివరాలను తనకు రావలసిన బకాయిలు, తనకున్న అప్పులను, తన విద్యార్హతలను వెల్లడి చేయాలని పేర్కొంది.

ప్రచురిస్తున్న సమాచార పత్రిక ఎన్నికలలో
అభ్యర్థుల గురించి తెలుసుకొనేటందుకు
సాధనాలని ఓటర్లు అవకాశమిస్తుంది.

ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల
కమీషన్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల
విధిగా పైన పేర్కొన్న సమాచారాన్ని అఫిడవిట్
రూపంలో ప్రకటించాలని ఆదేశించింది. ఈ సమాచారాన్ని
నామినేషన్ పత్రాలతో పాటుగా ఒక ప్రత్యేక పత్రంలో
సంబంధించిన దాఖలు చేయాలి. ఎన్నికల్లో
అప్పీలు చేసుకున్న కారణంగా శిక్షకు
నిలిపివేయబడిన అభ్యర్థిత్వం గల ఎన్నికల్లో
నామినేషన్ పత్రాలు దాఖలు చేసే సందర్భంలో
అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించవ
లసిందిగా రిటర్నింగ్ అధికారులను
ఎన్నికల కమీషన్ ఆదేశించింది. ఈ అన్ని
పై కోర్టులను, క్రింది కోర్టు
తీర్పుపై అప్పీలు చేసుకున్న కేసులలో
శిక్ష అమలుని సస్పెండ్ చేయలేదంటే,
శిక్షను సస్పెండ్ చేయవలసిందిగా
ఆదేశించింది

సూచనలు: 1. అవసరమైన ఎన్నికల సంస్కరణలు చేపట్టాలి

a) ప్రస్తుతమున్న ఎన్నికల విధానం స్థానంలో డి-హాండ్ట్ పద్ధతి లేకపోతే (ప్రతిపాదించిన పద్ధతి) ప్రవేశపెట్టాలి.

* చెల్లిన ఓట్లలో 50% కంటే ఎక్కువ వచ్చిన వారి ఎన్నిక కావాలి.

b) నెగటివ్ ఓటింగ్ పద్ధతిని ప్రవేశపెట్టాలి.

2. శాసనకర్తలు తమ ~~[illegible]~~ పదవిలో ఉండగా పదవీకాలం తప్పించుకొని వీలులేకుండా నిబంధనల్లో సంస్కరణలు చేపట్టి కట్టుదిట్టంగా ఉండేటట్లు చూడాలి

3. నీటి పారుదల విభాగాలను బలోపేతం చేసి ప్రాజెక్టుల వారు ఎలాంటి ప్రణాళికలు ఉపయోగించే ఉద్యోగులను స్థాపించాలి, తమ పనికోసం కాలం వెళ్ళే విధంగా చూడాలి

4. నిరుద్యోగ సమస్య, పేదరికం లాంటి నిర్మూలించేలా దీర్ఘకాలిక లక్ష్యాలతో కృషి చేయాలి.

వలయాన్ కమీషన్ సిఫారసులు : జూలై 2004లో

వ్యక్తుల కమీషన్ ఎన్నికల సంస్కరణల
ప్రతిపాదనలను ప్రధానమంత్రికి సమర్పించింది.
దీనిలో రెండు ముఖ్యమైన సిఫారసులు చేశారు

1. రాజకీయాలు నేరమయం
నేరమయం కాకుండా చూడటానికి ఎన్నికల
సంస్కరణలు.

2. నెగటివ్ ఓటింగ్ పద్ధతి ప్రవేశపెట్టడానికి
ఎన్నికల సంస్కరణలు.

వెలుగులోకి సిఫారసులు :- 1. ఏ వ్యక్తిపై
తీవ్రమైన క్రిమినల్ నేరం మోపబడి
విచారించబడినప్పుడు, కోర్టు ప్రాథమిక సాక్ష్యం
లో వెలుగులోకి వచ్చిన ప్రాథమిక ఆధారాలు
దృష్ట్యా నిర్ధారించినప్పుడు, ఆ వ్యక్తిని
ఎన్నికలలో పోటీచేయడానికి అనర్హుడిగా
ప్రకటించాలి. ఎన్నికలలో పోటీచేసి
గెలిచిన తర్వాత ఆరోపించిన నేరం రుజువైతే
సభ్యత్వం రద్దైనదిగా భావించాలి. అయితే
ఆరోపణలు తప్పుడువి అని నిరూపించబడిన వారిని
పోటీ నుండి తొలగించరాదు. ఎన్నికల తర్వాత
మిగిలిన కాలానికి ఎన్నికలు జరపకుండా
ఆయన పదవిలో కొనసాగాలి.

వెంట

ii) ఏదైనా ఒక ఉత్పత్తి కనీసం ఒక వ్యక్తి ని బానిస గా పరిగణించినప్పుడు, ఆ వ్యక్తి హక్కులు. మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణించాలి.

ప్రత్యేక ప్రయోజనాలు : 1. ఒక సమాజంలో ఒకరి తరువాత ఒకరి నిర్బంధ వర్గాలలోనికి ఒక వ్యక్తి మానవ హక్కులను నిర్ధారించు వెయిన చట్టం చేయవలెను. ఒక వ్యక్తి అయినా ఒక నిర్బంధ వర్గంలో హక్కులను అనుభవిస్తున్న సామాజిక మరియు [illegible] [illegible] అయిన మానవ హక్కులను నిర్ధారించు. ఒక వ్యక్తి అయినా [illegible] చట్టపరమైనప్పుడు, ఒక [illegible] [illegible], ఆ [illegible] [illegible] [illegible] చేయాలి.

2. హక్కుల నిర్బంధ [illegible] తలెత్తు ప్రత్యేక [illegible] ద్వారా నమ్మకం [illegible] [illegible] [illegible] [illegible] అభిప్రాయాల ప్రకటన [illegible] [illegible]. అంతవరకు వ్యక్తి స్వేచ్ఛ ను నిర్ణయించాలి.

3. హక్కుల పరిరక్షణ నగరంలో ఒకటిగా [illegible] [illegible] [illegible] [illegible].

Proliferation Security Initiative (PSI)

అణ్వస్త్రాలను వెంపొందించుకోవాలనే పాక్ ఆరాటానికి స్పందనగా అమెరికా అధ్యక్షుడు ఫిబ్రవరి 2004 లో వేరు అంశాలతో "ప్రొలిఫరేషన్ సెక్యూరిటీ ఇనిషియేటివ్" ను ప్రతిపాదించారు. వీటిలో క్రింది అంశాలున్నాయి

1. బంధిత చేసిన దేశాల ప్రాంత్య నౌకాశ్రయాలు, వైమానిక స్థావరాలను ఉపయోగించి సున్నితమైన అణుసాంకేతిక పరిజ్ఞాన పరికరాలు, పదార్థాల ప్రసరణను అడ్డుకోవడం ద్వారా సామూహిక నిర్మూలన ఆయుధాల వ్యాప్తిని నిరోధించాలని పిలుపు నివ్వడం

2. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, సభ్యదేశాలు అణ్వస్త్రాలు వెంపొందించుకోవడం నేరం క్రింద పరిగణించబడాలని చట్టం చేయాలని పిలుపు ఇవ్వడం. అన్ని సున్నిత పదార్థాలను సాధించడం, ఎగుమతుల నియంత్రణలను కఠినతరం చేయాలని

3. ఇరాన్, లిబియా, ఉత్తర కొరియా వంటి దేశాలలో అణ్వస్త్రాల కోసం పనికివచ్చే అణ్వాయుధాల తయారీలో ఉపయోగపడే శాస్త్రజ్ఞులను

పాలనాపరమైన ప్రయోజనాలు ప్రభుత్వ పరిజ్ఞానాన్ని పరిశోధనా ఎగుమతి చేయకూడదు
అని సాగించే కార్యక్రమాలు నిషేధించాలి.

4. శుద్ధి చేయబడిన యురేనియం, ప్లుటోనియం ప్రాసెసింగ్ సాంకేతిక పరిజ్ఞానం
ప్రస్తుతం అణ్వస్త్ర రంగంలో పూర్తి స్థాయిలో సామర్థ్యం లేని దేశాలకు అప్పగించ రాదు

5. NPT కి అంగీకారం తెలిపి సంతకం చేసిన దేశాలకు మాత్రమే శాంతియుత అణు కార్యక్రమాల
పరికరాలు, పదార్థాల ఎగుమతులకు అనుమతించాలి.

6. అణు సంస్థ (IAEA) అంతర్జాతీయ అణు శక్తి ఏజెన్సీ తనిఖీల సంప్రదాయాలను
సంబంధించినవి.

ఇండియా - ఎన్ ఎస్ జి : ఎన్.ఎస్.జి.

ఇండియాను విశ్వాసపాత్రమైన ఎన్.ఎస్.జీలో చేర్చుకుంటున్నది. అందువల్లనే
ఆయుధాల ప్రమాణీకృతమైన నౌకలను అనుమతించాలని అమెరికా నేవీ యుద్ధ నౌకలకు
భారత నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు

పై విధంగా సహకారాన్ని అందించవచ్చు
అధికారుల స్థాయిలో చర్చలు కూడా జరుగుతాయి.
మార్చి 2004 లో యు.ఎస్. సెక్రటరీ ఆఫ్
స్టేట్, కొలిన్ పావెల్ ఇండియాను సందర్శించినప్పుడు.
ఇండియాను పి.ఎస్.ఐ. లో చేర సంకల్పం
చేయాలంటూ సందేశాన్ని కోరారు. కాని ఇండియా
పి.ఎస్.ఐ. కి పూర్తిగా ప్రతిపాదన
స్వాగతించలేదు. జూన్ 2004 లో
పోలాండ్ లోని క్రాకో (Krakow) లోను,
ఆగస్టు 2004 లో ఓస్లో వద్దను యు.ఎస్.ఐ.
నిర్వహించిన సమావేశాలకు ఇండియా
హాజరు కాలేదు.

ఇండియాలోని ఆలోచన ప్రకారం
పి.ఎస్.ఐ. యొక్క పద్ధతులను ప్రశ్నించింది.
యు.ఎస్. నేతృత్వంలో 15 దేశాల సంకీర్ణం
అంతర్జాతీయ జలాలలో అణ్వస్త్ర ఆయుధాలను గాని,
అణు పదార్థాలను గాని రవాణా చేస్తున్నట్లు
అనుమానం ఉన్న నౌకలను / విమానాలను (వేరే దేశాలకు చెందినవి)
నిలువరించేందుకు భావించటం సమంజసం
కాదని ఇండియా తెలిపింది. ఈ
విషయం UNCLOS ను ఉల్లంఘించటమే నని,
అనుమానం ఉన్న ఓడ పైకి వేరే దేశానికి

చెందిన నౌకాదళం, వైమానిక దళాలను
దాడి చేయాలని ఇతర దేశానికి చెందిన
వారు ఏ అధికారంగా [illegible] దేశాలు ఖాళీ చేయగలరని
ప్రశ్న ఉదయిస్తుంది. ఈ విధంగా ఈ వ్యవహారంలో
మన దేశం యొక్క సార్వభౌమాధికారం పలుచబడే
అవకాశం ఉంది.

చైనా కూడా పి ఎస్ ఐ వద్ద పలు పద్ధతులను
తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. అది కూడా వ్యూహాత్మక సమాచారంతో
బహుళ పక్ష అంతర్జాతీయ సంస్థ
అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి తీసుకోవలసిన
చర్యలను రూపొందించే సమావేశం అని
అభిప్రాయపడింది.

NPT కి అదనపు ప్రోటోకాల్: సద్దాం
హుస్సేన్ ఇరాక్ ప్రభుత్వం కోసం
రహస్యంగా [illegible] అనుమానం తలెత్తినట్లు
(WMDs programme) 1991 లో IAEA
NPT కి అదనపు ప్రోటోకాల్‌ను రూపొందించింది.
ఈ అదనపు ప్రోటోకాల్ ప్రకారం తన
అణు కార్యక్రమాలను అంతర్జాతీయ తనిఖీ
నిర్వహించేందుకు అంగీకరించవలసిన బాధ్యత
కల్పిస్తుంది. IAEA కూడా [illegible]

సమాచారం తెలియకుండా ప్రజల్లో అపోహలను
~~చేయడం ద్వారా~~ చేపట్టడం వల్ల
వీలు కల్పిస్తుంది

ఈ ప్రకటన ప్రాజెక్ట్, ప్రాంత
పరిజ్ఞానాన్ని కాపాడుకునే ప్రయోజనాలకోసం
(ఉదాహరణ గ్రామ వాసుల్లో అవగాహన కై)
ఉపయోగించే నమూనా ప్రకటనలోను
సమాచారాన్ని కోరుకునే భారతదేశ
విధానం కల్పిస్తుంది. ~~[illegible]~~ ప్రస్తుత
ప్రధాన వార్తలు, భారత ప్రభుత్వం
కలిగిన విధంగా ప్రకటన ప్రాజెక్ట్ పై సంతకం
చేయడానికి సిద్ధమైనట్లు ప్రకటించారు.

Q: NPT ఒప్పందంపై సంతకం
ఎందుకు విఫలమైంది?

జ: ఈ ఒప్పందంలో మౌలికమైన లోపం
ఉన్నది. అది కొన్ని దేశాలకు మాత్రమే
అణ్వాయుధాలు కలిగి ఉండటానికి, వాటిని
మోహరించుకునేందుకు అంగీకరిస్తూ, ఇతర
దేశాలు అలా చేసేందుకు వీలులేకుండా
నిషేధిస్తున్నది. ఫలితంగా కొన్ని దేశాలు

అణ్వాయుధాలను తగ్గించుకోవడానికి
చర్చలకు అవకాశం కల్పిస్తుంది. ఈ చర్చల
కారణంగా ప్రమాదం తగ్గింది. ఈ చర్చల
కొన్ని దేశాలు అణ్వాయుధాలను చర్చలతో
తగ్గించుకున్నా కాలం, ఇతర దేశాలు కూడా
అణ్వాయుధాలు పొందేందుకు నిరంతరం
ప్రయత్నిస్తూనే వుంటాయి.
ఈగా NPT ఉల్లంఘించిన దేశాలే
పద్ధతులు అనగా IAEA తనిఖీలలో
బైటపడిన దేశాలు కొన్ని సందర్భాల్లో
అణ్వాయుధ పరీక్షలను కొనసాగించడంలో
విఫలమైనాయి. P-5 దేశాలతో కొన్ని
ఇతర దేశాలు అనుసరణ ప్రక్రియలో
ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అణ్వస్త్ర
వ్యాప్తికి తోడ్పడిన దేశాలు. ఉదా: ఉ.కొ.
చైనా నుండి సహాయం పొందిన పి.ఎన్.పి,
మరియు ఉత్తర కొరియా సహాయంతో, ఇరాన్
ఇరాన్ వంటి దేశాలకు అణ్వస్త్ర పరిజ్ఞానం
కలిగించింది. ఈ దేశాలు USA లాంటి
అగ్రరాజ్య దాడి చేసే ప్రమాదం ఉందనే ఆలోచనతో
అణ్వాయుధాలను కలిగివుండాలని భావిస్తున్నాయి.

~~ఇండియాపై విస్తృత యూరోపియన్ యూనియన్ ప్రభావం~~

~~Impact of Expanded EU on India~~

U.S. Indo-US relations [The next steps to Strategic Partnership (NSSP)]

ఇండో - యు.ఎస్. వ్యూహాత్మక సంబంధాలు

ప్రస్తుతం, గత 50 సం॥ లో వస్తూ వీటన్నింటి కంటే మెరుగ్గా ఉన్నాయి. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెరువబడ్డ ద్వారాలు తెరుచుకుంది. అయితే యు.ఎస్., ప్రపంచ అగ్రరాజ్యంగా ఉండి పాకిస్తాన్‌ను ప్రాముఖ్యమైన దేశంగా గుర్తించడం ఇండో - యు.ఎస్. సంబంధాలపై మరల కొన్ని ప్రశ్నలను లేవనెత్తింది.

రక్షణ రంగంలో సహకారం: రక్షణ రంగంలో వ్యూహాత్మక భాగస్వామ్య సహకారాన్ని విస్తరింపజేసిన ఇండియా, యు.ఎస్.లు నవంబర్ 2001 నుండి పెద్ద ఒప్పందాల సంతకాలు చేశాయి. వీటిలో ముఖ్యమైనది మిలటరీ సాధనాల ఉత్పత్తి రంగం, ప్రారంభించబడిన ఉమ్మడి ఇండో యు.ఎస్. సైన్య సహకారం. రెండు దేశాల

అగ్ని క్షిపణి ప్రయోగాలు రెండు దేశాల
~~మధ్య~~ "మిలిటరీ" అంశాలలో శాస్త్ర సాంకేతిక
సహకారాన్ని పెంపొందించటానికి ఉద్దేశించబడినవి.
ఈ సహకారం ద్వారా ~~ఈ~~ రెండు దేశాలు
~~[illegible]~~ ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదంపై
పోరును, ప్రజలను సామూహికంగా చంపివేసే
ఆయుధాల వినియోగాన్ని వ్యతిరేకంగా పోరు
సల్పి, ప్రపంచం అంతటా స్వేచ్ఛ, శాంతి,
భద్రత, ఆర్థిక ప్రగతి కి ఉద్దేశించబడినవి.

ఇండో - యు.ఎస్. వైమానిక దళాలు
(2004 ఫిబ్రవరిలో) గ్వాలియర్ వైమానిక స్థావరంలో
సంయుక్త విన్యాసాలను జరిపాయి.
ఈ విన్యాసాలలో మొదటిసారిగా యు.ఎస్.
ఎయిర్ ఫోర్స్ ఎఫ్-15 యుద్ధ విమానం,
ఇండియా కు చెందిన సుఖోయ్ ఎమ్.కె.ఐ. (MKI)
(రష్యా చే నిర్మించబడినవి), ఫ్రెంచ్ మిరేజ్‌లు,
(బ్రిటిష్ జాగ్వార్లు కూడా పాల్గొన్నాయి.
ఆ పిమ్మట జూన్ 2004 లో [illegible]
~~[illegible]~~ కోప్ థండర్ అలస్కాలో యుద్ధ విమాన
విన్యాసాలు జరిగాయి. ఇరు పక్షాలకు

ఇప్పటి సంయుక్త మిలిటరీ విన్యాసాలు (త్రివిధ) సైన్యాల లోను జరుగుతాయి.

క్షిపణి రక్షణ వ్యవస్థలో సహకారం:

అంతకంతకూ పెరుగుతున్న ద్వైపాక్షిక మిలిటరీ సహకారం వల్ల, యు.ఎస్.ఎ. ఇండియా క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రవేశపెట్టటాన్ని పరిశీలించడానికి సంయుక్త ప్రయత్నానికి అంగీకరించింది.

1. ~~ఈ~~ ఈ ~~దిశ~~ దిశలో మొదటి ప్రయత్నంగా ఇండియా జూన్ (2004 ?) లో ~~జరిగిన~~ ఢిల్లీ లో జరిగిన క్షిపణి రక్షణ సమావేశానికి హాజరైంది.
2. కొలరాడో స్ప్రింగ్స్ మిసైల్ డిఫెన్స్ వర్క్‌షాప్‌కు కూడ హాజరైంది.
3. 2004 లో న్యూఢిల్లీలో మిసైల్ డిఫెన్స్ వర్క్‌షాపును నిర్వహించడం జరిగింది.

~~4. జూన్ 2004 లో ఢిల్లీలో~~

4. 2005 లో జరుగనున్న కొలరాడో స్ప్రింగ్స్ మిసైల్ డిఫెన్స్ వర్క్‌షాప్‌కు ఇండియాను అబ్జర్వర్‌గా యు.ఎస్. ఆహ్వానించింది.

5. 2004 జనవరిలో యు.ఎస్. ప్రెసిడెంట్ NSSP ప్రకటనలో అణుశక్తి రక్షణ రంగంలో చర్చ ఇండియాతో చర్చలు జరిపేలా పరుచటం జరిగింది.

యు.ఎస్. చొరవ ఆయుధ వ్యవస్థ రక్షణ వ్యవస్థ పరిజ్ఞానాన్ని ఇండియా కోరుతోంది. యు.ఎస్. సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకొని పౌర అణుశక్తి రక్షణ వ్యవస్థ రూపొందించాలని ఇండియా భావిస్తోంది.

అయితే యు.ఎస్. పాకిస్తాన్‌కు కూడా అణుశక్తి రక్షణ వ్యవస్థ సహకారాన్ని అందిస్తున్నదని ఇండియా గమనార్హం.

NSSP with India: ఇండియా మధ్య త్రిమూర్తి అంశాలు (Trinity issues) గా పిలవబడిన (1) పౌర అణుశక్తి కార్యక్రమం, (2) పౌర అంతరిక్ష కార్యక్రమాలు, (3) హైటెక్ సాంకేతిక పరిజ్ఞానం వాణిజ్యం రంగాలలో ద్వైపాక్షిక సహకారానికి ఉద్దేశించిన ఇండియాతో NSSP ని యు.ఎస్. ప్రెసిడెంట్ 2004 జనవరిలో ప్రకటించారు. అయితే ఇండియా కు

ఉన్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ
మహిళా దేశాలకి అందరికి ఉపయోగంతో
(2) చేయటం ఉండా ఉపయోగపడే ప్రవేశపెట్టిన
చట్టాల చేయటం, ఐసి మహిళా సాంకేతిక
చర్యలను రూపొందించటం చేయవలసి
వంటి పనులు పూర్తి చేయవలసి వుంటుంది.
అంతేకాకుండా మహిళ రంగాలలో వైజ్ఞానిక
సహకారానికి ఐ.ఎస్. అంతర్జాతీయ
చట్టాలలో వ్యక్తి మార్పులు అవసరం
లేదని, అంతర్జాతీయంగా తనకు స్వ
బాధ్యతలలో కూడ మార్పులేవి అవసరం
లేదని స్పష్టపరిచింది.

దీని. ఉద్దేశ్యం గ్రామీణ మహిళల ఆర్థిక
పటిష్టానికి గాని, స్త్రీల రక్షణ వ్యవస్థకు గాని
(3) ఐ.ఎస్. [illegible] ముఖ్య ఉద్దేశ్యం కాదు.
NSSP (1) ఇండియాలో మహిళా దిశగా
విస్తృత స్థాయిలో చర్చలకు శ్రీకారం
చుట్టనుంది. NSSP లో సహకారం.
గ్రామీణ దేశాల మధ్య (2) సామాజిక పరమైన,
రాజకీయ పరమైన స్నేహ సంబంధాలను

వారితో స్నేహంగా ఉండాలని, అదే (3) అవకాశాలను
కూడా ఇతర ప్రాంతాల్లోని స్థలాలకు ప్రవాసం
కల్పిస్తుందని భావించబడుతోంది.

పౌర అవసరాలను ప్రభుత్వ రంగంలో
సహకారంలో భాగంగా ప్రభుత్వ రంగంపై
ఇండియన్ రెసిడెంట్ ఇజ్రాయెల్ విస్తృత
స్థాయిలో చర్చలకు అవకాశం కల్పించింది. ప్రస్తుతం
ఎన్.ఎస్.ఎస్.పి. క్రింద ఇండియన్ లేని ప్రభుత్వ
(5) పరిశోధనా రంగాలు విదేశీ పరిశోధకులకు తెరచి
పెంచవలసిన అవసరం కలగవచ్చు. ఇండియా
అంతర్గత ఆయుధాలకు ప్రవాసానికి లాభసాటిగా
భాగస్వామ్యం వల్ల కలిగే లబ్ధి పొందడానికి,
ఇండియన్ ప్రభుత్వ కార్యక్రమాలు లాభాలు వచ్చేటి
వెంట కావచ్చు.

పౌర అవసరాలకు అంతరిక్ష కార్యక్రమాల రంగంలో
అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని కొత్తగా
ప్రయోజనాలకు ~~[illegible]~~ అని భావించబడుతున్న
(6) ఇతర పద్ధతులు సహకరించాలి. ఇండియన్ అంతరిక్ష
పరిశోధనకు కావలసిన పరికరాలు సరఫరా చేయడంలో
యు.ఎస్. అంతరిక్ష ఏజెన్సీ, యూరోపియన్
అంతరిక్ష ఏజెన్సీలు ముందు వరుసలో ఉంది. ఈ విధంగా
అత్యవసర విషయాలలో ఇస్రో అంతరిక్ష పరికరాలు కొనుగోలు
చేసే అవకాశం కలుగుతుంది. ఇస్రోలో శిక్షణ

పాకిస్తాన్ సంబంధాలకు [illegible]

నొక్కి ప్రకటించింది.

పాకిస్తాన్ (ఉన్నత సాంకేతిక పరిజ్ఞాన) వాణిజ్య

(7) విభాగంలో అమెరికా, ఇండియాకు కొత్త అవకాశాలకై తలుపులు తెరిచినట్లుంది. ఈ విధంగా ఇండియాకు పాక్‌కి ఉన్నత సాంకేతిక పరిజ్ఞానానికి మంచి ఆధారం కలిగి ఉంది. అయితే దీనికి బదులుగా ఇండియా ప్రజాస్వామిక విలువల ఆధారాల పరిపోషణ నిరోధానికి తన వంతు కృషిని చేస్తున్నట్లు చూపవలసి ఉంటుంది.

ఇండో - అమెరికా సంబంధాలపై పాకిస్తాన్ అంశం ప్రభావం:

2001 లో భారత పార్లమెంట్ పై ఉగ్రవాదుల దాడి అనంతరం, ~~[illegible]~~ ఇండో-పాక్ సంబంధాలు మామూలు స్థితికి రావాలంటే సీమాంతర ఉగ్రవాదము అణచివేయాలనే పరిమితం చేయాలనే (ఇండియా) వాదనను U.S.A. మొదట్లో మొదటి సారిగా బహిరంగంగా అంగీకరించింది. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదంపై తను చేసే పోరులో ఇండియాను ప్రభావితం చేసే ఉగ్రవాదం అంటే జమ్మూ & కాశ్మీర్ లో ఉగ్రవాదం కూడా భాగమే అని అన్నది, కానీ తరువాత U.S. అధ్యక్షుడు,

అఫ్గానిస్థాన్‌పై యుద్ధం ప్రారంభమైన తర్వాత
ఈ దేశాల ఆసియా విధానంలో స్పష్టమైన
మార్పు వచ్చింది. U.S. ఉగ్రవాదంపై పోరా-
టంలో పాకిస్తాన్‌ను ఫ్రంట్‌లైన్ దేశంగా
ప్రకటించారు. [illegible]
[illegible] యొక్క సీమాంతర ఉగ్రవాదం
పై భారత్ USను అప్రమత్తం చేసింది.
USA పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయాన్ని కూడా
పెంచింది. 1 బిలియన్ల సహాయాన్ని మంజూరు
చేసింది.

పాక్‌కు USA మేజర్ నాన్-నాటో మిత్ర
(Major Non-NATO Ally Status)
MNNA
హోదాను మార్చి 2004లో ఇచ్చింది. దీంతో
జపాన్, సౌత్ కొరియా, జోర్డాన్, సింగపూర్
వంటి దేశాలతో (ఈ దేశాలకు
MNNA హోదా కల్పించింది) సమాన
హోదా ఇచ్చినట్లయింది.

Implications of US decision

1) పాకిస్తాన్‌తో యు.ఎస్.ఎ. తీవ్రవాద వ్యతిరేకంగా
పోరాడుతున్న రంగంలో ద్వైపాక్షిక
సంబంధాలకు నిజంగా ఉన్నత ప్రాముఖ్యతను
తెలియజేస్తుంది.

2. పాక్-అమెరికాల మధ్య సన్నిహిత
సంబంధాలను గురించి వ్యాసం

3. ఉగ్రవాదంపై అమెరికా చేస్తున్న
యుద్ధంలో కలుపుకున్న పాకిస్తాన్ చాలా
కీలక పాత్ర వహిస్తుందని చెబుతున్నది.

4. U.S. తెలిపినట్లు పాకిస్తాన్ కు, మిలిటరీ సహాయం
ఏడాదికి రెండు బిలియన్లకు U.S.
కాంగ్రెస్ ఆమోదం పొందినందున U.S.
ధృవీకరిస్తుంది.

5. U.S. మిలిటరీ సామగ్రి పరికరాలను
ప్రత్యేకంగా పొందినను, పాకిస్తాన్ కు ప్రయోజనం
లభించింది.

6. పాకిస్తాన్ MNNA హోదా పొందిన తరువాత
మిలిటరీ సహకారం అమెరికా నుండి
ప్రయోజనాలు పొందుతూ, పాక్ పై
విధించిన ఆంక్షలను ఎత్తివేసింది
బుష్ ప్రభుత్వం ప్రకటించడం
గమనార్హం.

USA policy in South Asia

1) South Asia లో శాంతి, స్థిరత్వాన్ని U.S. కోరుకుంటుంది. ఇండియా, పాకిస్తాన్ ల మధ్య సాధారణ సంబంధాలను కోరుకుంటుంది.

2) వాస్తవాధీన రేఖ (LOC) ~~కు~~ sanctity కి కట్టుబడి వుంది. కాశ్మీర్ లో జరిగిన స్వేచ్ఛాయుతమైన న్యాయబద్ధమైన ఎన్నికలను స్వాగతించింది. J&K లో ఉగ్రవాదాన్ని అప్పగించరాదని నిరసించింది. కాశ్మీర్ సమస్య ప్రత్యక్ష చర్చల ద్వారా పరిష్కరించబడాలని కోరుతుంది.

3) అంతర్జాతీయ సంబంధాలలో సహకారం కొరకు ఇండియా లేక పాకిస్తాన్ తో సంబంధాలను ఆశిస్తుంది.

4) ఇండియా ఆర్థిక, సాంకేతిక రంగాల వల్ల పాకిస్తాన్ తో ప్రత్యేకమైన సంబంధాలు కలిగివుండాలని US ఆశిస్తుంది.

5) ఇండియా అమెరికా తో మరింత సన్నిహిత ద్వైపాక్షిక సంబంధాలు కలిగి, పాకిస్తాన్ వల్ల ప్రభావితం కాకుండా సన్నిహిత సంబంధాలు కలగాలి.

— o —

Indo - E.U.

ఇ.యు. లో పూర్ణకాలిక భాగస్వామ్యం గల ఐదు దేశాల (అమెరికా, కెనడా, రష్యా, జపాన్, చైనా) సరసన 2004 నవంబరు లో భారత్ కూడా చేరింది.

ఈ ఇండో-ఇ.యు. సమావేశం లో భారత్ కు అనుకూలాంశాల్లో అతి ముఖ్యమైనది భారత్ బహుళ-సాంస్కృతిక ప్రజాస్వామ్యం కావడమే. అదేగాక భారత్ కున్న ముస్లిం ప్రపంచం లో వెయ్యేళ్ల అనుభవం. ప్రస్తుతం క్రైస్తవులు ప్రముఖంగా ఉన్న ఇ.యు. లో కనుక టర్కీ చేరితే దాని ముస్లిం జనాభా గణనీయంగా పెరుగుతుంది. బహుళసాంస్కృతిక సమాజం లో జీవించడం పై భారత్ తమకు కొంత మార్గదర్శకాలు బోధించగలదని ఇ.యు. భావిస్తోంది.

భారతదేశం ఎన్నికల నిర్వహణ లో గల నైపుణ్యం, ఇటీవల ఆఫ్ఘనిస్తాన్ ఎన్నికల నిర్వహణ లో సహాయం చేయడం, 2005 జనవరి లో జరుగనున్న ఇరాక్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల అధికారులకు శిక్షణ నిచ్చేందుకు సుముఖత వెల్లడించడం వంటి వాటి ద్వారా కూడా భారత్ ఇ.యు. ను మెప్పించ గలిగింది.